ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం
fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 17 పేజీలు: 8+16 వెల: 6.50

అసెంబ్లీలో కేజ్రివాల్ విశ్వాస పరీక్ష తీర్మానం 5లో
అయోధ్య రామాలయం రోజూ గంటసేపు మూసివేత


శుక్రవారం హర్యానాలోని రేవారి వద్ద కొత్త రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## బంధుప్రీతి విషవలయంలో కాంగ్రెస్

### అందుకే ఆ పార్టీని వీడి వెళ్లిపోతున్నారు: జైపూర్‌లో ప్రధాని మోడీ ధ్వజం

**జైపూర్, ఫిబ్రవరి 16:** బంధుప్రీతి అనే విషవలయంలో కాంగ్రెస్‌పార్టీ చిక్కుకునిపోవడంతో ఆపార్టీని అందరూ వీడి వెళ్లిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవాచేసారు. వికసిత్‌భారత్; వికసిత్ రాజస్థాన్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపార్టీలోని నేతలు వీడి వెళ్లిపోతున్నారని, వంశపారంపర్య రాజకీయాలతో పాటు బంధుప్రీతి రాజకీయాలు ఆపార్టీలో ఎక్కువయిపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోడీని వ్యతిరేకించాలన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, పార్టీ ఘోరంగా ఓటమి పాలయినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదని అన్నారు. వర్చువల్‌గా పాల్గొన్న ఈకార్యక్రమంలో మోడీ రాజస్థాన్‌లో 17 వేల కోట్లతో ఉన్న అభివృద్ధిప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసారు. ఈసందర్భంగానే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మోడీని వ్యతిరేకించాలిఅన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, మోడీపై అసత్యాలు ప్రచారంచేసి సమాజాన్ని విభజించాలని కుట్రలుచేస్తోందని, అయితే వంశపారంపర్యపాలనలోను, బంధుప్రీతి రాజకీయాలతో విసుగెత్తిన ఆపార్టీనేతలు ఒక్కొక్కరుగా పార్టీనుంచి వెళ్లిపోతున్నారని, అయినా పార్టీ ధోరణి మానుకోవడంలేదన్నారు. ఆపార్టీకి దూరదృష్టి లేకపోవడం, భవిష్యత్తును అంచనా వేయలేని స్థితిలో ఉందని, సానుకూల ప్రణాళికల నిర్మాణం చేయలేకపోతోందని, ఇందుకు నిర్దిష్టమైన రోడ్ మ్యాప్ లేదని, పార్టీకి ఉన్న రోడ్‌మ్యాప్ మొత్తం మోడీని వ్యతిరేకించడమేనని ఎద్దేవాచేసారు. ప్రధానిగా తానుఇచ్చిన హామీలు నెరవేర్చడంతో కొందరికి నిద్రపట్టడంలేదని, ప్రస్తుతం కాంగ్రెస్‌లో అదేపరిస్థితి ఉందని విమర్శించారు. ఇటీవలే ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారని అయితే పార్టీ మాత్రం అందుకు అంగీకరించడానికి సిద్ధంగాలేదన్నారు. ఎవరైనా తనను ఎక్కువ విమర్శిస్తునారని భావిస్తే అది కాంగ్రెస్ మాత్రమేనని ప్రధాని పేర్కొన్నారు.



## పాలితులే ఇక పాలకులు

### బిసిల అభివృద్ధే మా లక్ష్యం

### లెక్కలు బయటికొస్తే అరశాతం జనాభా ఉన్నవారికి భయం: అసెంబ్లీలో సిఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఇన్నాళ్లూ పాలితులుగా ఉన్నవారిని పాలకులుగా తయారు చేయడమే మా ఉద్దేశం అని సిఎం రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా బిసి కులగణన తీర్మానంపై తమ ప్రభుత్వ చిత్తశుద్దిని శాసనసభా వేదికగా వెల్లడించారు. "బిసి కులగణన విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానం అక్కర్లేదు, ఈ తీర్మానంపై రాష్ట్ర జనాభాలో అరశాతం ఉన్నవాళ్లకు బాధ ఉండొచ్చు. రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. లెక్కలు బైటికి వస్తే 50శాతం జనాభా ఉన్నవాళ్లకు రాజ్యాధికారంలో ఎక్కడ భాగం ఇవ్వాల్సి వస్తుందో నన్న బాధ ఉంటుందేమో. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రావాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్తశుద్ధిపై మాకు ఎలాంటి అనుమానం లేదు. కానీ సహవాసదోషం అన్నట్లుగా కొందరు పక్కన కూర్చొని ఆయనకు నఖలు చిట్టీలిచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారు. పక్కదోవ పట్టించేటోళ్ల సీట్లను మార్చడం కాదు...వారిని బైటకు పంపాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పదునైన విమర్శలు చేశారు. శుక్రవారం

>>2

# కులగణనకు ఓకే

**ప్రభుత్వ తీర్మానానికి అన్ని పార్టీల మద్దతు**

**చట్టబద్ధత కల్పించాలన్న బిఆర్ఎస్ సభ్యుడు కెటిఆర్**

**అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలన్న సిపిఐ**

**న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్న విపక్షాలు**

*రాష్ట్ర శాసనసభ శుక్రవారం ఒక చారిత్రక ఘటనకు నాంది పలికింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వెనుకబడిన వర్గాల సమగ్ర కులగణనకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ తీర్మానంపై మాట్లాడిన కాంగ్రెస్, సిపిఐ తప్ప మిగతా బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పక్షాలు కొన్ని సవరణలు ప్రతిపాదించినప్పటికీ మద్దతు ప్రకటించాయి.*

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** శాసనసభలో రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టిన కులగణనకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. అయితే న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు దీనికి చట్ట బద్ధత కల్పించాలని స్పష్టం చేశాయి. ఈమేరకు తెలంగాణలో కులగణన నిర్వహణపై శాసనసభలో ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన చర్చలో వివిధ పార్టీలకు చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

**బిల్లు లేదా జ్యుడీషియల్ కమిటీ వేయాలి: బిఆర్ఎస్ సభ్యుడు కెటిఆర్**

కులగణన సర్వే తీర్మానానికి తమ పార్టీ పూర్తి స్థాయిలో అహ్వానిస్తోందన్నారు. అయితే దీనిపై అసెంబ్లీలో బిల్లు రూపంలో తీసుకొచ్చి, దానిపై చర్చించి చట్టబద్ధత కలిగేలా చూడాలని స్పష్టం చేశారు. లేకుంటే కులగణన సర్వే చేసినా దాని వల్ల ఫలితం ఏమీ ఉండదని తేల్చిచెప్పారు. ఈ విధంగానే బీహార్‌లో కులగణ చేసే ప్రయత్నం అక్కడి ప్రభుత్వం చేసిందన్నారు. ఈ ప్రక్రియకు బడ్జెట్‌లో 500 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. అయితే న్యాయపరమైన చిక్కులతో అది నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ విధంగా కాకుండా కులగణన ఫలవంతం కావాలంటే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత ఉండాలన్నారు. లేదా జ్యుడీషియల్ కమిటీని వేయాలని డిమాండ్ చేశారు.
కాగా తమ పార్టీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బిసి సంక్షేమంపై కృషి చేశారని వివరించారు. కేంద్ర మంత్రిగా చంద్రశేఖర్‌రావు ఉన్న సమయంలో 2004 డిసెంబరు 17నబిసిసంఘాలు, ఇతరపక్షాల నేతలతోకలిసి అప్పటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో దాదాపు గంటన్నర పాటు చర్చించారన్నారు.

>>2


శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## సర్వరోగ నివారిణిలా సర్వే

### రాహుల్ ఆదేశం మేరకే రాష్ట్రంలో కులగణన: భట్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో బిసి కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని డిప్యూటీ సిఎం భట్టి అన్నారు. శుక్రవారం శాసనసభలో బిసి కులగణన తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని మా పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ

>>2



## ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** తెలంగాణ ఫైనాన్స్ కమిషన్‌ఛైర్మన్‌గా మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. రాష్ట్రఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఎం.రమేశ్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, నెహ్రూ నాయక్ మాలోతును నియమించారు. ఈ మేరకు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల రాజయ్య వరంగల్ నుంచి ఎంపిగా లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారు. జడ్పీ సిఇఓగా ఆదిలాబాద్ జిల్లాలో రాజయ్య గతంలో పనిచేశారు. కరీంనగర్ జిల్లాలోని లింగపూర్‌లో 1953లో ఆయన జన్మించారు. ఆచార్యరంగా విశ్వవిద్యాలయంలో వ్యవసాయ శాస్త్రంలో పట్టాపొందారు. మండల్ వ్యవస్థ ఏర్పాటుతో వ్యవసాయ అధికారి నుంచి ఆయన ఎంపిడిఓగా పంచాయతీరాజ్‌శాఖలోకి వెళ్లారు అక్కడనే రాజకీయ ఓనమాలు దిద్దడం మొదలైంది. 2009లో 15వలోక్‌సభకు ఎంపిగా వరంగల్ లోక్‌సభస్థానంనుంచి ప్రాతినిధ్యం వహించారు.



## కోమటిరెడ్డి x హరీష్

### కెసిఆర్ పాపాలభైరవుడన్న మంత్రి, క్షమాపణ చెప్పాలని హరీష్ డిమాండ్

### మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటన, సభ నేటికి వాయిదా



**హైదరాబాద్, ఫిబ్రవరి 16 , ప్రభాతవార్త :** ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కె చంద్రశేఖరరావుపై రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలతో శుక్రవారం శాసనసభ ఒక్కసారిగా వేడెక్కింది.ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మెరుపు వేగంతో స్పీకర్ వెల్‌లోకి దూసుకుపోయారు. అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యుల మధ్య కొద్దిసేపు వాగ్వాదానికి దారితీసింది. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభను శనివారానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం సభ ప్రారంభమైన వెంటనే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అనుమతించారు.
ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, ఇరిగేషన్ రంగంపై సుదీర్ఘ చర్చను జరపాల్సి ఉందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికే ఆలస్యం అయినందున సభను శనివారానికి వాయిదా వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం నుంచి సభను చర్చను ఈ రోజే ముగించాలని హరీష్‌రావుతో పాటు ఇతర సభ్యులు అరిచారు. ఆ తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, పాపాల భైరవుడు కెసిఆర్ చేసిన పాపాలపై సుదీర్ఘంగా చర్చ జరపాల్సిందేనని, అందుకే సభను శనివారానికి వాయిదా వేయాలని సూచించారు. నల్గొండలో సిఎం రేవంత్ రెడ్డి, తనపై కెసిఆర్ చేసిన విమర్శలపై మండిపడ్డారు. పాపాల భైరవుడుగా అభివర్ణించడంతో

>>2

## కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

### దీపాదాస్ సమక్షంలో బొంతు దంపతులు సహా పలువురు ప్రముఖుల చేరిక

**హైదరాబాద్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల ముందు భారీ వలసలు ప్రారంభమైనాయి. భారత రాష్ట్రసమితి, బిజెపి నుంచి వలసలు పెరుగుతున్నాయి. శుక్రవారం గాంధీభవన్‌లో ఎఐసిసి కార్యదర్శి టిపిసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరినారు. వికారాబాద్ జడ్పీఛైర్‌పర్సన్ సునీతా, మాజీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతురామ్మోహన్,ఆయన భార్య చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి, ప్రొఫెసర్ బాతనోతు రమణ నాయక్‌లు కూడా కాంగ్రెస్‌లో చేరినారు.
అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి కూడా బిఆర్ఎస్ నుంచి రాజీనామాచేసి కాంగ్రెస్‌లో చేరారు. చంద్రశేఖర్‌రెడ్డి నాగార్జునసాగర్ టికెట్టు ఆశిస్తూ బిఆర్ఎస్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు చేరారు. ఆయన గెలుపుకు అల్లు అర్జున్ కూడా ప్రచారం చేస్తారని ప్రకటించారు.

>>2

## దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం


పంజాబ్-హర్యానా శంభు సరిహద్దువద్ద వాహనాలతో మోహరించిన రైతులు

### సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసన

### రైతు మేలుకోసమే ప్రభుత్వ పథకాలు: మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** తాము పండించిన పంటలకు కనీసగిట్టుబాటుధర లభించేలా చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్షలకు దిగిన రైతులు మంత్రుల కమిటీ జరిపిన చర్చలుకూడా విఫలం కావడంతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మళ్లీ నిరసనలకే దిగారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్ ఈరోజు దేశంలో పాక్షికంగానే కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగాకూడా లేదన్న వార్తలందాయి. రైళ్లు, బస్సులు ఇతరరవాణా వ్యవస్థ యధాతథంగా పనిచేసింది. సంయుక్త కిసాన్ మోర్చా సహా ఈనెల16న రైతుసంఘాలు బంద్‌కు పిలుపు

>>2

## 'ఉచిత' కరెంటుకు ఆధార్ తప్పనిసరి

### 'గృహజ్యోతి' లబ్ధిదారులకు సర్కార్ సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి16:** తెలంగాణలో ఉచిత విద్యుత్ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం మరో ముందగుగు వేసింది. క్షేత్ర స్థాయిలో అర్హులను గుర్తించేందుకు వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. తాజాగా 'గృహ జ్యోతి' పథకంలో భాగంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందాలనుకునే వారికి సర్కార్ కీలక సూచనలు చేసింది. లబ్దిదారులకు ఆధార్ కార్డును తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత కోసమే ఆధార్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించింది. ఆధార్ అథెంటిపికేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో డిస్కంలు అమలు చేయనున్నట్లు పేర్కొంది. డిస్కంలకు చెందిన సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చినప్పుడు కచ్చితంగా ఆధార్ చూపించాలని సూచించింది. అలాగే బయోమెట్రిక్‌ను తీసుకుంటారని, అది సరిగ్గా పనిచేయకుంటే ఐరిస్‌ను స్కాన్ చేస్తారని తెలిపింది. అదీ సాధ్యం కాకుంటే ముఖాన్ని ఫోటో తీసుకుంటారని ఉత్తర్వుల్లో వివరించింది. ఇవన్నీ సాధ్యం కానీ పక్షంలో లబ్దిదారుడి ఆధార్ క్యూఆర్ కోడ్ సహాయంతో వివరాలు తెలుసుకోనున్నట్లు వెల్లడించింది.

## శివబాలకృష్ణ గోల్‌మాల్ మరో మలుపు

### రూ. 2.70 కోట్ల నగదు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ డైరక్టర్, రెరా మాజీ కార్యదర్శి శివబాలకృష్ణ వ్య వహారంలో మరో ట్విస్ట్ వెలుగుచూసింది. హెచ్ఎండిఎలో వున్న సమయంలో అ డ్డగోలుగా సంపాదించిన డబ్బుల నుంచి కొన్ని రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడంతో పాటు తనకు నచ్చిన చోట్ల ప్లాట్లు ఖరీదు చేసినట్లు గుర్తించిన ఎసిబి అధికారులు వాటి గురించి ఆరా తీయగా ఒక బండారం రట్టయ్యింది. శ్రీకృష్ణ కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీలో శివబాలకృష్ణ రెండు కోట్ల 70 లక్షల రూపాయలు చెల్లించి ఓ ఖరీదైన ప్లాట్ కొన్నాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు శివబాలకృష్ణ, శ్రీకృష్ణ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలో ప్లాట్ కోసం చెల్లించిన రెండు కోట్ల 70 లక్షల రూపాయలను ఆ సంస్థ నుంచి శుక్రవారం నాడు జప్తు చేశారు.

# మేడారానికి జనప్రవాహం


మేడారంలో కిక్కిరిసిన జనసందోహం

**• కిటకిటలాడుతున్న సమ్మక్క సారలమ్మ గద్దెలు • వాహనాలతో నిండిన జాతర రోడ్లు • 21న మహాఘట్టం.. సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు ఆగమనం • 22న చిలకలగుట్ట నుండి గద్దెలకు సమ్మక్క పయనం • 23న శుక్రవారం మొక్కులు చెల్లించనున్న భక్తులు**

**మేడారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మహాజాతరకు మండెమెలిగే పండుగతో అంకురార్పణ జరిగింది. మూడవ ఘట్టంగా మహాజాతర ప్రారంభం కానుంది. మళ్లీ 21న బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. సమ్మక్క పూజారులు, సారలమ్మ పూజారులు సిద్ధమవుతున్నారు. ఈ వారం మండెమెలిగే పండుగ ముగియడంతో మళ్లీ బుధవారం దేవతల ఆగమనానికి అన్ని విధాలుగా సిద్ధం చేశారు. ఇప్పటికి వారం రోజులుగా లక్షల్లో తరలివస్తున్న భక్తులతో జాతర ప్రాంగణాలన్ని నిండిపోతున్నాయి. మేడారం ఏరియాలో 10 కిలో మీటర్ల పరిధిలో భక్తులు ఉంటున్నారు. అడవిలో చెట్టుపుట్ట అనకుండా భక్తులు విడిది చేస్తున్నారు. ఉదయంవచ్చిన వాహనాలు రోడ్లపై నిలు

>>2

## బిఆర్ఎస్‌తో బిజెపికి పొత్తు ఉండదు

### - బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి16:** బిఆర్ఎస్‌కు చెందిన 8 మంది ఎమ్మెల్యేలు,5 మంది ఎంపీలు మాతో టచ్‌లో ఉన్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్‌తో పొత్తుఉండదని ఇదంతా మాజీ సిఎం కెసిఆర్ ఆడుతున్న నాటకమని విమర్శించారు. ప్రధాని మోడీ వారి అవినీతిపై మాట్లాడారని అధికారంలో ఉన్నప్పుడే కెసిఆర్ ఎన్డీయేలో చేరుతామని అడిడితేకూడా చేర్చుకోలేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి 17 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.




శుక్రవారం బీహార్‌లోని ససారాం జిల్లాలో భారత్ జోడో యాత్ర సందర్భంగా ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ కారులో వెళ్తున్న రాహుల్ గాంధీ

# కులగణనకు ఓకే

>> నికి నిధులు కేటాయిస్తున్నా వాటిని ఖర్చు చేయడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో బిసిలకు న్యాయం జరగ లేదన్నారు. బిసి సంక్షేమానికి వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించగా 10 శాతం కూడా ఖర్చు చేయలేకపోయిందని ఆరోపించారు. గుజరాత్ వెళ్లి మరీ రాష్ట్ర బిఆర్ఎస్ మంత్రులు బిసి వర్గాలపై అధ్యయనం చేసివచ్చినా తదుపరి రాష్ట్రంలో వాటిని అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలు అమలు చేసినా, తదుపరి 8 ఏళ్లలో దాన్ని మూసివేసిందని, నిధులు కేటాయింపులు లేవని, చివరకు సిబ్బంది కూడా లేరని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రం బిసిల సంక్షేమం గుర్తుకు వస్తుందని, అవి అయిపోయాక మళ్లీ మామూలేనని వ్యాఖ్యానించారు. బిసిలను ఎన్నికల నినాదాలుగా వాడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కులగణనలో బిసిల లెక్కలు తేలిన తర్వాత మిగిలిన వర్గాల సంఖ్య తేలకుండా ప్రభుత్వం ఏమీ చేయలేదని స్పష్టం చేశారు.

**చట్ట బద్దత లేకుండా ఉపయోగం లేదు: ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ**

ఏ సర్వే జరిపినా దానికి చట్ట బద్దత కల్పించాలని లేకుంటే దాని వల్ల ఉపయోగం ఉండదని ఎంఐఎం సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు. కులగణనకు తాము మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. అయితే దీనికి న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బిసి వర్గాలతో పాటు, ముస్లిం, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే చేసిందని, అయితే అది ఏమైందో తెలియదన్నారు. దాని వల్ల ఎవరికి ప్రయోజనం కలిగిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**కులగణ సర్వేపై అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయాలి: సిపిఐ సభ్యులు సాంబశివరావు**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను తాము పూర్తి మద్దతు పలుకుతున్నామని సిపిఐ సభ్యులు కె సాంబశివరావు తెలిపారు. దీనిపై సమగ్ర సర్వే చేయాలని స్పష్టం చేశారు. బిసిల్లో చైతన్యం రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. బిసిల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో వెనకబడి ఉండటంతో వారిలో అసంతృప్తి వ్యక్తమవుతోందని చెప్పారు. వారిలో ఉన్న అసంతృప్తి, అసహనాన్ని గుర్తించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అయితే ఈ కులగణన సర్వేకు చట్ట రూపంలో తీసుకురావాలన్నారు. అంతేకాకుండా అన్ని రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, మేధావులతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి దానిపై చర్చించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరతో ఒక్క రోజులోనే పూర్తి చేసిందన్నారు. అయితే దాని ఆధారంగా రాష్ట్రంలో వివిధ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఏం చర్యలు తీసుకున్నారనేది తెలియదని విమర్శించారు. ఇదే సమయంలో ఒసిల్లోని పేద వర్గాను కూడా పరిగణలోకి తీసుకుని వారిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

**కులగణన సర్వేతో బిసిల అభివృద్ధి: కాంగ్రెస్ సభ్యుడు శ్రీహరి**

రాష్ట్రంలో కులగణన చేపట్టడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజారంజక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బిసిల అభ్యున్నతి సాధ్యపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు ఉపయోకరమైన కార్యక్రమాలను చేపడుతోందని ప్రశంసించారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం సాహసోపేతమైన, చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. బిసిల చిరకాలం వాంఛ కులగణన అని చెప్పారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'లక్ష్య' సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు

# సర్వరోగ నివారిణిలా సర్వే

>> అనేక సందర్భాల్లో చెప్పారని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని తెలిపారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ స్పష్టంగా పేర్కొందని, అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పినట్లుగా చేశామన్నారు. ఈ అంశాన్ని క్యాబినెట్‌లో పెట్టి ఆమోదం తీసుకున్నామని, కూలంకషంగా చర్చించి తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణనతోపాటు సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి అంశాలపై సర్వే చేస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఎటువంటి ఆందోళన, గందరగోళానికి గురికావొద్దని సూచించారు. సామాజిక, ఆర్థిక రాజకీయ మార్పుకు పునాదిగా తెలంగాణ మారబోతున్నదన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల గణన చేయలేదని, ఇప్పుడు కుల గణన చేయాలని ఈ ప్రభుత్వం తీసుకున్న ఉత్తమ నిర్ణయానికి మద్దతివ్వకుండా రన్నింగ్ కామెంట్రీ చేయడం సరికాదన్నారు.

జనాభా దామాషా ప్రకారం సంపద పంచాలని తమ అభిమతమన్నారు. రాష్ట్రంలో సంపద, రాజకీయం, విద్య, అధికారం కొన్నిచోట్ల కొందరి వద్దే కేంద్రీకృతమై ఉంది. ఇది అందరికీ సమానంగా పంచబడాలి. ఇందుకు ఒక కార్యక్రమం తీసుకోవాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో జడ్చర్ల, షాద్‌నగర్‌లలో రాహుల్‌గాంధీ ప్రకటించారని చెప్పారు. ఈ కులగణన దేశవ్యాప్తంగా జరగాలని, ముందుగా తెలంగాణనుంచే ప్రారంభం కావాలని ఆయన చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. సంపద పంచాలని నిర్ణయించామన్నారు. సర్వే అయిపోయాక అందరి ఆలోచనలు పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ సర్వే సర్వరోగ నివారిణిలా ఉంటుందని తెలిపారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేయని పనిని మేం చేసి చూపిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు

# కోమటిరెడ్డి x హరీష్

>> బిఆర్ఎస్ సభ్యులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, సభ వాయిదాపై అన్ని పక్షాల అభిప్రాయాలను స్వీకరించాలని స్పీకర్‌కు సూచించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ తరపున ప్రశాంత్‌రెడ్డి మాట్లాడాలని స్పీకర్ కోరారు. తమ నేత కేసిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి తన వ్యాఖ్యలపై భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదా రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సభలో ఈ రకమైన భాష మాట్లాడితే ఎలా? మేం కూడా మాట్లాడగలమని, మంత్రి క్షమాపణ చెప్పిన తర్వాతనే తమ పార్టీ తరపున అభిప్రాయం వ్యక్తం చేస్తామని పట్టుబట్టారు. ఆ తర్వాత కోమటిరెడ్డి మరోమారు మాట్లాడారు. పాపాలభైరవుడు అంటూ మరోమారు విమర్శలు గుప్పించారు. నల్గొండను,రాష్ట్రాన్ని నాశనం చేశారని శాపనార్థాలు పెట్టారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వ్యాఖ్యలను పరిశీలించి తొలగిస్తామని స్పీకర్ ప్రకటించారు. ఆయన లేవనెత్తిన అంశంపై స్పీకర్ అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను కోరారు.మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు హరీష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు ఎజెండాలో సాగునీటిపై స్వల్ప కాలిక చర్చ ఉంటుందని తెలిపారని, ఈ రోజే ఎంత రాత్రయినా చర్చను ముగించాలని కోరారు. సభ సంప్రదాయాలను గౌరవించాలని, ప్రతిపక్ష సభ్యులకు కూడా సమాన గౌరవం ఇవ్వాలని, ఇష్టం వచ్చినట్లుగా నడుపుకుంటామంటే సభ సంప్రదాయానికి మంచిది కాదన్నారు. ఆ తర్వాత బిజెపి పక్ష నాయకుడు ఎ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఢిల్లీలో రెండు రోజుల పాటు ఉన్నాయని, ఇప్పటికే 6 మంది పార్టీ ఎమ్మెల్యేలు వెళ్లారని, ఈ రోజే చర్చను కొనసాగించాలని లేదా నాలుగు రోజుల తర్వాత నిర్వహించాలని కోరారు.

గురువారం రాత్రి సభను నిర్వహించుకున్నామని ఆదే విధంగా ఈ రోజే చర్చను ముగించాలని విజ్ఞప్తి చేశారు. జీరో అవర్ పేర ఉదయం నుంచి సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని, గురువారం నాటికే సమావేశాలు ఉంటాయని బిఎసిలో నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. కాలేశ్వ ప్రాజెక్టుపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలని ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారని, టిపిసిసి నేత జి నిరంజన్ ఏకంగా హైకోర్టులో పిటిషన్ వేశారని, సిబిఐ విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, జీరో అవర్‌ను చులకనగా మాట్లాడితే ఎలా అని బిజెపి పక్ష నాయకుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ్యులను చులకన చేసి మాట్లాడవద్దని హితవుచెప్పారు. ఆ తర్వాత ఎంఐఎం తరపున జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ సభను శనివారానికి వాయిదా వేస్తే తమ పార్టీకి అభ్యంతరం లేదన్నారు. సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, వ్యక్తిగతంగా తాను మూడ్ అఫ్‌లో ఉన్నానని, శనివారం లేదా సమ్మక్క సారలమ్మ జాతర తర్వాతైనా సభ నిర్వహించాలని కోరారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ, , శనివారం ఉదయం బిఎసి సమావేశం నిర్వహించి తగు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన బిఎసి సమావేశం మినిట్స్‌ను చదివి వినిపించారు. 13 వ తేది వరకు సభను నిర్వహించుకోవాలని , ఆ తర్వాత సభ పొడిగింపుపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించామని చెప్పారు. అనంతరం సభను శనివారం 10 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తన నిర్ణయాన్ని ప్రకటించారు.

# పాలకులు

>> శాసనసభలో బిసి కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తీర్మానంపై చర్చలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

విపక్ష సభ్యుల అనుమానాలపై అభ్యంతరం తెలిపారు. తాము వారిలా కాదని, ప్రజా పక్షమని స్పష్టం చేశారు. కులుగణన విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరంలేదని హితవు పలికారు. బడుగు, బలహీన వార్గలను బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతోనే తీర్మానాన్ని సభ ముందుకు తెచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బైటపెట్టారా అని నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చర్చను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. కులగణను అమలుచేసే క్రమంలో న్యాయ, చట్టపరమైన చిక్కులపై అనుమానముంటే సూచనలు, సలహాలు ఇవ్వండి. హేతుబద్దంగా ఉంటే స్వీకరిస్తాం. అంతేకానీ తీర్మానానికే చట్టబద్ధత లేదన్నట్లుగా మాట్లాడటం మనందరికీ మంచిది కాదు. మేం రహస్యంగా ఏమీ చేయడం లేదు" అని స్పష్టం చేశారు.

మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బిసి కులగణనపై మంత్రివర్గంలో తీర్మానం చేశామని చెప్పారు. మీరు అడగకుండానే సభలో పెట్టాం. స్వయంగా మేమే ముందుకు వచ్చి చేస్తున్నాం. జనాభాకు అను గుణంగా నిధులు కేటాయించి వాళ్ల ఆర్థిక ప్రయోజనాలను నిలబెట్టాలని భావిస్తున్నామ న్నారు. ఇంతమంచి తీర్మానం చేసినప్పుడైనా దాన్ని స్వాగతించి సూచనలు చేయాల్సిందిగా విపక్షాలను కోరుతున్నామన్నారు.

# వలసలు

>> అయితే కెసిఆర్ చంద్రశేఖర్‌రెడ్డికి టికెట్టు ఇవ్వడానికి నిరాకరించారు. నల్లగొండజిల్లా పెద్దాపూర్ మండలంలో చంద్రశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీనితో ఆయన పార్టీకార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. దీపాదాస్ మున్షీ పార్టీలోకి వచ్చిన వారికి పుష్పగుచ్చం ఇచ్చి పార్టీ కండువాను కప్పిసాదరంగా ఆహ్వానించారు. మునుగోడు బిజెపి ఇంచార్జీ చలమలకృష్ణారెడ్డి కూడా గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షీసమక్షంలో చేరినారు. నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఈయన చేరికలో సందర్భంగా హాజరైనారు. వీరంతా అనంతరం ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిని అసెంబ్లీలో కలిసినారు.

**సిఎం రేవంత్‌ను కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి**

గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు బిఆర్ఎస్ నేతలు సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైనారు. వీళ్ళలో కొందరు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరిగింది. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్‌లో టికెట్టు ఆశించి భంగపడటంతో ఆయనకు కాంగ్రెస్‌లో చేరడానికి ఆఫర్ వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికలలో మల్కాజ్‌గిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధం చేస్తున్నదని అందులోభాగంగానే ఈ చేరికలు జరిగాయని ప్రచారం జరుగుతోంది. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం ప్రస్తుతం ఖాళీగా వుంది. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇక్కడనుంచి ఎంపిగా గెలుపొందారు.అల్లు అర్జున్ మామకు ఇస్తే ఆయన క్రేజ్‌తో చంద్రశేఖర్‌రెడ్డి సునాయాసంగా గెలవడం ఖాయని అంచనాలు వేసుకుంటున్నారు. అల్లుఅర్జున్ పుష్ప-2 సినిమాలో షూటింగ్‌లో బిజిగా వున్నారు. ఆయన మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి విద్యాసంస్థలు,వ్యాపారాలు సేవాసంస్థలతో బిజిబిజిగా వుంటారు.

## వారం - వర్జ్యం

తేది : 17-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.8.16, కృత్తిక ఉ.8.45
వ.రా.1.10-2.48
దు.ఉ.6.42-8.16, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు.

**వృషభం :** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**మిథునం :** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కర్కాటకం :** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు.

**సింహం :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** దూరప్రాంతాలలోని మీ వారితో సంభాషణలు సాగిస్తారు. ఋణాలు మంజూరవుతాయి.

**తుల :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** శతృవర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూలపడతాయి.

**కుంభం :** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**మీనం :** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మేడారానికి జనప్రవాహం

>> పుకుని అడవిలోకి వెళ్లి వంటవార్పు చేసి విశ్రాంతితో సాయంత్రానికి తిరుగు ప్రయాణం అవుతున్నారు. వాహనాలతో నిండిన జాతర రోడ్లను చూస్తే ఊపిరి ఆడకపోతుంది. అంతేకాకుండా బుధ, గురు ఆదివారాలు మాత్రమే భక్తులు మందకోడిగా వచ్చేది. కానీ జాతర 15 రోజుల నుండి వేలు దాటి లక్షల్లోకి వెళ్ళారు. పొరుగు దేశాలు, పొరుగు రాష్ట్రాలు, భక్తుల రాక పెరిగింది. పొరుగు దేశాల నుండి వచ్చే పర్యాటకులు, ఎన్నారైలు, వ్యాపారస్తులు వాహనాలలో హైద్రాబాద్, వరంగల్, నగరాల నుండి తరలివస్తున్నారు. దీంతో రోడ్లన్ని మేడారం వైపుగా అన్నట్లుగా ఉంటున్నాయి. సమ్మక్క బిడ్డ సారలమ్మ, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గమ్యస్థానాల నుండి బుధవారం రోజున గద్దెలకు చేరుకుంటారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుండి సమ్మక్కదేవత గద్దెలకు చేరుకుంటుంది. పూజార్లతో ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధవారం మేడారం వచ్చిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్న, పూజార్లకు సమ్మక్క పూజార్లు ఎదుర్కోలు చేస్తారు. గుడిలోకి తీసుకు వెళ్ళి నూతన వస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం సమ్మక్క దేవతను డోలు వాయిద్యాలతో, మేళతాళాలతో గద్దెల వద్దకు తీసుకుని వెళ్లి ప్రతిష్ట చేస్తారు.

**అడవిలో మొక్కులు,పూజలు**

మండెమెలిగే పండుగ ముందు రోజుల్లో వేలాదిగా వచ్చే భక్తులు లక్షలాదిగా తరలి వస్తున్నారు. మేడారం ఏరియాలో ఏటు అడవి అంతా జనారణ్యంగా మారింది. అంతేకాకుండా తాడ్వాయి నుండి మేడారం వరకు అడవిలో వాహనాలు నిలుపుకుంటున్నారు. చెట్టు, పుట్ట అనకుండా అడవి అంతా జనమే కనిపిస్తున్నారు. దీంతో భక్తుల సందడి బాగా పెరిగింది. గద్దెలకు వెళ్లకుండా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వాహనదారులు అడవుల్లో నిలుపుకుంటున్నారు. వంట వార్పు చేసి యేటలను మొక్కుకుని పూజలు చేస్తున్నారు. పూర్వకాలంలో ఈ విధంగా ఉండకపోయేది. ఎడ్లబండ్లలో వస్తున్న భక్తులు ఖచ్చితంగా గద్దెల వరకు వచ్చేది. ఎడ్ల బండ్లు కనుమరుగు కావడంతో వాహనాలలో వస్తున్నారు.

**పస్ర నుండి చింతల క్రాస్ వరకు ఇబ్బందులే**

పట్టణాల నుండి మేడారం వెళ్లే భక్తులు సులువుగా వెళ్లాలని పస్ర నుండి చింతల క్రాస్ వద్దకు చేరుకుంటున్నారు. ప్రైవేటు వాహనాలు పెరగడంతో వాహనదారుల రద్దీ పెరిగి ఒత్తిడి బాగా ఏర్పడుతుంది. దీంతో రోడ్డుపై ఎక్కడ చూసినా వాహనాలు ఆగి ఉండడం కిలోమీటర్ వరకు ఉంటుంది. ఇక్కడ ఒక వాహనం రోడ్డుకు అడ్డంగా తిరిగిన గంటల తరబడి కిలోమీటర్ల దూరం వేచి చూడాల్సి వస్తుంది. ఎండలో ప్రయాణికులు, పిల్లలు పడే ఇబ్బందులు అన్ని, ఇన్ని కావంటున్నారు

# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం

>> నిచ్చిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లసాధనకు రైతులుచేపట్టిన ర్యాలీలో భాగంగా గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలోనే శంభు సరిహద్దు వద్ద నిరసన తెలుపుతున్న 70 ఏళ్ల రైతు శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురికావడంతో చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూనే ఆ రైతు మృతిచెందాడు. మరోవైపు రోహ్‌తక్ హిస్సార్ జాతీయ రహదారిపై మదీనా టోల్‌ప్లాజా, రోహ్‌తక్ పానిపట్ రహదారిపై మక్రాలీ టోల్‌ప్లాజావైపు రైతులు ర్యాలీగా వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ టోల్‌ప్లాజా కార్యకలాపాలను స్తంభింపచేసేందుకు సిద్ధం అయ్యారు. భారత్ బంద్‌కారణంగా పంజాబ్‌లో బస్సు సర్వీసులురద్దయ్యాయి. దీనితో ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించేంతవరకూ నిరసన ఆగదని రాకేష్ తికాయిత్ వంటి నేతలు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చారు. గిట్టుబాటుధర అనేది ఈరోజుకీరోజు తెచ్చేదికాదని, పరిశీలనలో ఉందని చెపుతున్నప్పటికీ రైతులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకూ ఆందోళన ఆగదని తెగేసి చెప్పారు. కేంద్రమంత్రుల ముగ్గురు కమిటీ రైతు ప్రతినిధులతో హర్యానాలోచర్చలుజరుపుతున్న సంగతి తెలిసిందే. అయితేచర్చల వివరాలు మాత్రం బయటకు వెల్లడికాలేదు.

**రైతులకు మేలుచేసే పథకాలే: పధానిమోడీ**

ఇదిలా ఉంటే శుక్రవారం హర్యాణాలోపర్యటించిన ప్రధానిమోడీ మాట్లాడుతూ రైతులకు మేలుచేసేపథకాలపైనే మా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలిచ్చేవికావని, కానీ ఇపుడు మేం వారికి గ్యారంటీ ఇచ్చామని మోడీ తెలిపారు. రైతులు ఆందోళన కొనసాగుతున్నవేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలా ఉంటే రైతులు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోనే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఢిల్లీలోనికి ప్రవేశిస్తామని రైతునేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/02/24

**DAY - SINGAM SERIES Dr No:226**
1st Prize Rs.100000/- 115798
2nd Prize Rs.7000/- 77141
3rd Prize Rs.3500/-
04900 05558 11369 12067 41619
43088 52175 75023 83521 94308
4th Prize Rs.200/-
0429 0442 0831 0854 3699 3953 8415
8436 8770 9377
5th Prize Rs.100/-
1872 4329 4512 5159 6664 7179 7566
8087 8203 8476
6th Prize Rs.50/-
0101 1723 3442 5207 6553 8082 9207
0122 1783 3500 5220 6620 8086 9216
0124 1990 3528 5241 6734 8259 9313
0211 2172 3684 5245 6872 8309 9400
0237 2275 3974 5334 6915 8407 9453
0408 2330 4115 5375 6926 8514 9469
0707 2460 4273 5384 7160 8569 9582
0771 2562 4814 5446 7211 8605 9596
0869 2634 4858 5539 7259 8679 9721
0991 2739 4888 5781 7297 8749 9957
1033 2750 4947 5846 7714 8751
1213 3079 4985 5989 7736 8794
1306 3163 5121 6153 7898 8802
1398 3177 5143 6251 7935 8906
1567 3256 5187 6321 8016 9041

**DAY - KUIL SERIES Dr No:226**
1st Prize Rs.100000/- 817331
2nd Prize Rs.7000/- 44470
3rd Prize Rs.3500/-
05622 15558 16810 30051 57737
63504 84958 86846 91039 99034
4th Prize Rs.200/-
0091 0750 1316 1801 4637 5634 7119
7674 8672 9338
5th Prize Rs.100/-
2475 2973 3218 4051 4720 5229 5374
6591 7085 7890
6th Prize Rs.50/-
0019 1331 2758 3984 5547 7333 8208
0068 1396 2786 4198 5592 7363 8260
0097 1465 2812 4243 5649 7482 8610
0340 1582 3018 4245 5829 7535 8914
0344 1606 3083 4463 5904 7672 8968
0396 1676 3312 4527 6043 7683 9152
0435 1902 3376 4582 6358 7757 9165
0638 1927 3418 4590 6694 7780 9260
0704 1933 3427 5106 6924 7901 9344
0855 1943 3453 5115 6986 7905 9688
0878 1995 3560 5156 6995 7981
0976 1997 3588 5189 7032 8001
0992 2161 3672 5192 7147 8003
1053 2238 3722 5459 7176 8034
1227 2357 3841 5497 7277 8204

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:16/02/24

**DAY - ROSA SERIES Dr No:226**
1st Prize Rs.100000/- 486202
2nd Prize Rs.7000/- 46098
3rd Prize Rs.3500/-
03007 15779 17700 23235 33283
56089 56090 58779 78505 85528
4th Prize Rs.200/-
1294 2343 2671 2839 3851 4578 5604
8227 8877 9168
5th Prize Rs.100/-
1214 2170 2287 3350 4029 6162 6252
7081 9698 9965
6th Prize Rs.50/-
0136 1599 3330 4336 6334 7727 9316
0176 1626 3349 4379 6397 7744 9332
0205 2042 3436 4438 6400 8044 9362
0501 2165 3508 4523 6568 8306 9455
0706 2253 3653 4538 6611 8383 9534
0750 2282 3794 4654 6743 8434 9782
0812 2352 3806 4739 6746 8609 9800
0834 2385 3854 4770 6751 8790 9820
0998 2466 3900 4834 6757 8832 9882
1015 2574 3995 5096 6786 8860 9969
1102 2635 4005 5208 7055 8902
1113 2741 4079 5243 7070 9079
1221 2948 4088 5511 7104 9151
1245 3159 4218 5513 7635 9213
1390 3292 4323 6082 7660 9239

**DAY - DEAR SERIES Dr No:226**
1st Prize Rs.100000/- 354100
2nd Prize Rs.7000/- 75337
3rd Prize Rs.3500/-
03029 13178 15291 23940 29172
38005 77836 78533 88410 94675
4th Prize Rs.200/-
2275 2786 3888 5224 5983 6050 6835
7822 8176 8555
5th Prize Rs.100/-
0412 0664 1752 2395 3182 3669 4164
5852 6106 6208
6th Prize Rs.50/-
0004 1380 2701 4771 6887 7935 9383
0037 1503 2779 4855 7133 7989 9399
0346 1673 2914 4886 7181 8393 9478
0367 1692 3195 4993 7189 8399 9501
0429 1809 3626 5172 7223 8427 9527
0552 1855 3707 5258 7241 8535 9632
0564 1914 3902 5552 7304 8880 9689
0897 2029 3931 5603 7333 8931 9856
0906 2137 4353 5832 7378 9067 9933
0932 2142 4390 5966 7397 9088 9995
1062 2230 4447 6068 7546 9124
1094 2375 4454 6395 7727 9158
1203 2413 4547 6419 7773 9285
1216 2534 4575 6671 7799 9331
1274 2603 4578 6693 7899 9357

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/02/24

**DAY - THANGAM SERIES Dr No:226**
1st Prize Rs.100000/- 263290
2nd Prize Rs.7000/- 88185
3rd Prize Rs.3500/-
06695 17334 18568 21915 42425
44177 78274 79235 86644 98955
4th Prize Rs.200/-
0013 1793 3059 3242 3450 3840 6517
6743 9687 9904
5th Prize Rs.100/-
1965 2729 3009 3120 4415 4643 4812
5209 7550 9196
6th Prize Rs.50/-
0116 1980 3392 4905 6782 7716 9354
0124 2012 3502 5028 6965 7792 9405
0155 2115 3667 5150 7041 8144 9614
0525 2161 3698 5471 7176 8472 9638
0843 2183 3776 5704 7197 8556 9838
0876 2184 3823 5911 7214 8727 9860
0976 2249 4063 6002 7237 8743 9915
1352 2326 4192 6274 7423 8781 9923
1370 2385 4226 6337 7428 8871 9978
1563 2462 4288 6357 7440 8898 9982
1705 2500 4353 6461 7457 8952
1808 2558 4644 6511 7475 9012
1819 2670 4686 6531 7539 9078
1933 2730 4732 6628 7564 9120
1944 3049 4772 6630 7642 9217

**DAY - VAIRAM SERIES Dr No:85**
1st Prize Rs.50000/- 638675
2nd Prize Rs.7000/- 54827
3rd Prize Rs.3500/-
07497 30570 31930 40421 57221
58361 60932 67129 84975 97424
4th Prize Rs.200/-
0472 1988 3732 4774 4835 4898 6715
7231 8604 9525
5th Prize Rs.100/-
1766 2226 3309 5295 7596 8340 8759
9176 9275 9297
6th Prize Rs.50/-
0041 1396 3561 4672 6494 8140 9431
0172 1415 3616 4701 6646 8267 9516
0213 1618 3668 4730 6734 8465 9536
0347 1621 3728 4760 6794 8469 9549
0359 1645 3748 4825 6808 8575 9723
0403 1646 3970 4910 6831 8739 9768
0448 1676 4044 4964 6937 8852 9790
0462 1873 4054 5309 7233 8917 9808
0576 2188 4099 5390 7390 8972 9946
0614 2321 4226 5452 7537 9023 9976
0649 2941 4245 5610 7592 9026
0825 3481 4249 5739 7770 9042
0933 3486 4367 5745 7774 9100
0964 3544 4397 5857 7787 9205
1267 3556 4591 6198 8094 9401

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/02/24

**DAY - NALLANERAM SERIES Dr No:226**
1st Prize Rs.50000/- 946868
2nd Prize Rs.7000/- 38134
3rd Prize Rs.3500/-
00301 09849 12441 30265 31101
31597 38522 71341 76815 88560
4th Prize Rs.200/-
0064 2105 2573 2877 4859 4897 5493
8846 9248 9865
5th Prize Rs.100/-
1605 2540 2681 3904 4663 5865 6157
7160 9965 9986
6th Prize Rs.50/-
0057 2124 3366 4700 6289 7381 8673
0500 2241 3548 4739 6305 7412 8825
0598 2337 3762 4801 6321 7736 9024
0634 2342 3795 4918 6438 7852 9288
0777 2410 3816 5059 6509 7907 9481
0858 2477 3829 5138 6534 7971 9703
1133 2484 3849 5529 6671 7993 9739
1310 2772 3925 5687 6864 8188 9940
1451 2825 3971 5763 6897 8201 9955
1494 2848 4072 5780 6904 8269 9969
1692 2888 4103 5926 7171 8296
1709 2955 4134 5954 7189 8319
1797 3272 4224 6035 7213 8416
1930 3276 4441 6127 7264 8579
2093 3297 4599 6139 7376 8672

**DAY - MANI SERIES Dr No:85**
1st Prize Rs.50000/- 795697
2nd Prize Rs.7000/- 97572
3rd Prize Rs.3500/-
11353 33830 38945 44774 46538
59287 80009 80157 90840 99072
4th Prize Rs.200/-
0220 1701 1927 3851 4125 5589 6115
7787 8288 9365
5th Prize Rs.100/-
0490 0881 1764 2072 2698 3764 4873
4875 6559 9790
6th Prize Rs.50/-
0045 1840 3628 4765 5939 7602 9081
0139 1861 3724 4834 5989 7606 9123
0159 1903 3736 4903 6140 7609 9184
0343 1930 3791 4983 6191 7611 9238
0457 2175 3835 5155 6300 7653 9474
0476 2343 4010 5167 6387 7781 9477
0543 2352 4065 5261 6400 8059 9655
0775 2680 4098 5384 6502 8428 9684
0878 2770 4223 5398 6689 8468 9771
0961 2796 4367 5444 6860 8555 9827
1010 2852 4373 5496 7185 8606
1447 2876 4544 5692 7227 8743
1462 3057 4637 5731 7403 8789
1524 3245 4675 5877 7406 9036
1526 3293 4720 5889 7411 9066

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/02/24

**DAY - KUMARAN SERIES Dr No:226**
1st Prize Rs.50000/- 528476
2nd Prize Rs.7000/- 63817
3rd Prize Rs.3500/-
11253 40471 43141 44187 46071
46248 56286 68009 75954 96717
4th Prize Rs.200/-
0906 1764 2056 3139 4920 5154 5463
5828 9356 9423
5th Prize Rs.100/-
0666 0988 2073 3261 5048 6115 6281
7711 7955 8185
6th Prize Rs.50/-
0155 1660 3354 4837 5709 7612 9106
0165 1724 3395 4909 5856 7693 9279
0225 1944 3433 4923 5872 7836 9283
0379 2034 3521 4945 6125 7886 9297
0582 2204 3704 4984 6695 7959 9382
0705 2363 3898 4998 6723 7979 9493
0805 2405 3924 5034 6814 8016 9652
0824 2414 4043 5062 6874 8199 9711
0943 2451 4055 5103 7137 8260 9776
0973 2593 4113 5116 7177 8386 9892
1264 2604 4216 5448 7348 8480
1357 2635 4221 5526 7467 8706
1406 2856 4260 5577 7488 8719
1415 3134 4268 5636 7550 8784
1491 3253 4794 5638 7562 8992

**DAY - VISHNU SERIES Dr No:226**
1st Prize Rs.50000/- 842526
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
10912 27654 35782 36944 55032
59582 76703 80037 81659 92315
4th Prize Rs.200/-
1148 1422 1450 3549 4026 4096 4775
5585 6338 8984
5th Prize Rs.100/-
1532 2205 3487 3498 4101 4593 5287
7370 8746 9872
6th Prize Rs.50/-
0158 2547 3867 5191 6840 7925 9263
0226 2549 3937 5240 6859 8009 9347
0303 2600 4012 5412 6988 8212 9585
0661 2671 4042 5647 7021 8298 9598
1001 2698 4189 5853 7139 8339 9692
1070 2950 4531 5961 7168 8379 9705
1222 2969 4538 6100 7232 8469 9712
1269 3081 4556 6291 7246 8472 9741
1348 3151 4597 6292 7385 8484 9840
1428 3247 4633 6381 7477 8602 9977
1688 3334 4662 6491 7527 8876
1901 3445 4671 6666 7533 9008
2181 3566 4793 6784 7570 9036
2380 3659 4887 6793 7787 9052
2383 3844 5056 6836 7922 9129

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/02/24

**SWARNALAXMI SERIES Dr No:226**
1st Prize Rs.50000/- 574300
2nd Prize Rs.7000/- 41463
3rd Prize Rs.3500/-
17354 17908 28589 39354 39736
52454 63207 74879 85442 96936
4th Prize Rs.200/-
0374 0613 2171 4335 5267 7112 8829
8914 9040 9703
5th Prize Rs.100/-
0657 3397 4282 5338 5582 7907 7986
8922 9061 9988
6th Prize Rs.50/-
0060 1604 2884 4859 6267 7484 9095
0075 1732 3217 4920 6282 7528 9171
0087 1745 3361 4947 6379 7686 9179
0142 1780 3398 4987 6533 7699 9202
0215 1948 3514 5030 6599 7709 9565
0512 2053 3543 5035 6633 7753 9596
0692 2180 3644 5140 6784 8247 9646
0859 2192 3783 5142 6945 8408 9860
0992 2333 3800 5193 7202 8531 9960
1118 2347 3850 5225 7242 8602 9981
1272 2358 4129 5251 7250 8696
1440 2484 4402 5793 7339 8885
1482 2661 4422 5854 7347 8953
1524 2692 4701 6119 7441 9046
1543 2798 4826 6249 7452 9063

**DAY - LION SERIES Dr No:85**
1st Prize Rs.50000/- 638914
2nd Prize Rs.7000/- 73139
3rd Prize Rs.3500/-
16344 27236 38554 49379 49887
51727 62187 73646 84736 95959
4th Prize Rs.200/-
2085 2410 2826 6019 7529 7634 8406
8884 9239 9604
5th Prize Rs.100/-
2212 2722 3181 5360 5642 6505 6828
7899 8895 9052
6th Prize Rs.50/-
0114 1203 2460 4116 5920 7092 8783
0309 1225 2584 4181 6004 7402 8858
0341 1273 2585 4365 6069 7468 9019
0343 1357 2651 4368 6190 7532 9138
0414 1492 2701 4371 6203 7667 9276
0544 1568 2781 4493 6285 7792 9427
0648 1597 2907 4596 6339 7913 9457
0831 1714 3002 4823 6398 7971 9555
0838 1765 3163 4824 6464 7993 9872
0850 1813 3201 5427 6508 8074 9906
0889 1978 3591 5462 6612 8220
1044 1983 3614 5492 6744 8361
1086 2097 3806 5688 6973 8382
1121 2336 3905 5762 6976 8476
1191 2421 3999 5810 6986 8647

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం కాంగ్రెస్ విధానం కాదు

## అసెంబ్లీ జీరో అవర్‌లో ప్రసంగించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** సమ సమాజ స్థాపనకు కాంగ్రెస్ ధ్యేయం అని ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకం మూసివేతకు కాంగ్రెస్‌పార్టీ విధానం కాదని ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జీరో అవర్‌లో సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు బిజెపి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై మాట్లాడగా మంత్రి జూపల్లి సమాధానం ఇస్తూ దేశంలో కార్మికవర్గాలు శ్రమదోపిడికి గురయ్య చట్టాలు చేస్తున్నారని ఆవేదన చెందారు.బెంగాల్‌క్షామం వంటి పరిస్థితులనుంచి బయటపడి నేడు మన రైతులు ప్రపంచానికి అన్నం పెడుతుంటే వారిని వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం నల్లచట్టాలు చేశారని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించే రైతులను అణిచివేస్తున్నారని దుయ్యబట్టారు. కూనంనేని ప్రతిపాదనలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు.

సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకు పిఆర్‌సి 2014 నుంచి 2021వరకు ఇవ్వాలని కోరారు. టిఎడిఎ బకాయిలు ఏడువందల కోట్లు కార్మికులకు విడుదల చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సమసమాజ నిర్మాణం కాంగ్రెస్ ధ్యేయం అని మేం కార్మిక కర్షక సంక్షేమం కోరుకుంటామని కూనంనేని సూచనలు తీర్మానంగా కూడా బలపరుస్తామని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్లసంజయ్ మాట్లాడుతూ పేదలకు పంచిన భూమిలో ఇళ్ళు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ దేవరకద్రలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించాలని అన్నారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను పునర్వ్యవస్థీకీకరణ చేసి ప్రజలకు అన్ని ప్రభుత్వశాఖల డివిజన్ అధికారుల సేవలు ఒకే దగ్గర లభించేలా చేయాలని కోరారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నాపరాతి రాయల్టీ టన్నుకు 180 రూపాయలు పెంచారని దీనితో ఇబ్బందులు మొదలైనాయని తెలి పారు. కోట్‌పల్లి జుట్‌పల్లి రిజర్వాయర్లు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మాట్లాడుతూ28 మంది మిర్చిరైతులు సరైన మద్దతు ధరలేక ఆత్మహత్య చేసుకున్నారని మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్ మాట్లాడుతూ రూ.43500 కట్టిన గొల్లకురుమలకు వెంటనే గొర్రెలు సరఫరా చేయాలని కోరారు. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ చిలకవాగు, కల్వకుర్తి వాగు సమస్యలు తీర్చాలని కోరారు. దొంతి మాధవరెడ్డి నర్సంపేటలోని పోడు భూములు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి మాట్లాడుతూ దావోస్‌లో 40వేల పెట్టుబడి సంపాదించవచిన మన పాలకులు కనీసం అందులో 20శాతం జిల్లాలలో పెట్టుబడి పెట్టించేలా చేయాలని కోరారు.

**జీవో 111పై ప్రతిష్టంభన తొలగించాలి**

కాలే యాదయ్య మాట్లాడుతూ జీవో 111 పై ప్రతిష్టంభన ఈ ప్రభుత్వం తొలగించాలని అవసరానికి భూములు అమ్ముకో లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రభుత్వకార్యక్రమాలలో ప్రాధాన్యత ఇవ్వడం సరికాదాని సూచించారు. ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ తుమ్మిడి హట్టి కట్టడం వల్ల ఈ ప్రాంతంలో ఇరిగేషన్ సమస్య తీరుతుందని అన్నారు. బెల్లంపల్లిలో తాగునీటి సమస్య తీర్చాలని కోరారు. ఎమ్మెల్యే మీర్‌జులిఫికర్ అలీ మాట్లాడుతూ పాతబస్తీకి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని అర్ధరాత్రి వరకు దుకాణాలు తీసి వుంచాలని కోరారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గందమల్ల బస్వాపూర్ రిజర్వాయర్లు స్థానిక ప్రజల అవసరాలు తీర్చాలని సూచించారు. యాదగిరి గుట్ట పై వెయ్యి కుటుంబాలకు అన్యాయం గత పాలకులు చేశారని ఇప్పుడు న్యాయం చేయాలని కోరారు. ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాకకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడతూ ఐటిడిఎ ప్రక్షాళన, వందపడకల ఆసుపత్రి కావాలని కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ మాట్లాడుతూ 22ప్యాకేజి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. కోరం కనుకయ్య పోడుభూము యజమానుల సమస్యను వివరించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ మాట్లాడుతూ మా నియోజకవర్గంకు నీరు అందించాకనే ఎల్లంపల్లి నీరు ఇతర ప్రాంతాకు తరలించాలన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. కవిత పిటిషన్‌పై విచారణ 28కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ తనను విచారించే నిమిత్తం జారీ చేసిన తాఖీదులను సవాల్ చే స్తూ బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. ఇలాంటి కేసులకు సంబంధించి నళినీ చిద ంబరం, అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో సంబంధం లేకుండా కేవలం కవిత పిటిషన్‌ను మాత్రమే విచారిస్తామని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం నాడు వెల్లడించింది.

తనకు ఈడీ అధికారులు పదే పదే నోటీసులు జారీ చేసి విచారణ కోసం ఢిల్లీకి రావాలని ఆదేశించ డాన్ని కవిత సుప్రీం కోర్టులో గతంలోనే సవాల్ చేయడం తెలిసిందే. ఒక మహిళను ఈడీ అధికారులు కావాలని టార్గెట్ చేయడం ఎంత మాత్రం సరైంది కాదని, అంత లా విచారించాలనుకుంటే తనను హైదరాబాద్‌లోని ఇంటివద్దే విచారించేలా ఈడీని ఆదేశించాలని కవిత తన పిటిషన్‌లో సుప్రీం కోర్టును అభ్యర్థించడం విదితమే. కవిత సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ఓవైపు విచారణలో వుండగానే ఈడీ అధికారులు ఆమెకు తాఖీదులు ఇస్తూ పోతున్నారు. అయితే తన పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణలో వున్నందున తాను విచారణకు రావడం కుదరదని కవిత ఈడీకి సమాధానం ఇవ్వడంతో పాటు మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించగా దీనిపై శుక్రవారం వి చారణ జరిగింది. కవిత సమాధానంపై ఈడీ ఇంతవరకు ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా దీనిపై సుప్రీం కోర్టు తన విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది.

# ఐఐటి ఢిల్లీలో మహారాష్ట్ర ఎంటెక్ విద్యార్థి ఆత్మహత్య




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశరాజధాని ఢిల్లీలోని ఐఐటి విద్యాసంస్థ హాస్టల్‌రూమ్‌లో ఎంటెక్ చదువుతున్న మహారాష్ట్రనాసిక్ కు చెందిన విద్యార్థి సంజయ్ నేర్కార్ ఆత్మహత్య చేసుకున్నాడు. సంజయ్ సహచర విద్యార్థులు, రూమ్‌మీట్‌లు సంజయ్ ఎంతకూ ఫోన్ లిఫ్ట్‌చేయకపోవడంతో అనుమానం వచ్చి గదికి వెళ్లి చూడగా విగత జీవిగా పడి ఉన్నట్లు పోలీసులకు తెలిపారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఐఐటిలోని ద్రోణాచార్య హాస్టల్‌లోని 757 గదిలో ఉంటున్నాడు. నెర్కార్‌కుటుంబసభ్యులను వెంటనే పిలిపించారు. కుటుంబసభ్యులు, ఇతర సహచర విద్యార్థులనుంచి ఆరా తీస్తున్నామని, అయితే నిర్దిష్టమైన కారణాలు తెలియాల్సి ఉందన్నారు. అంతకుముందు గత ఏడాది కూడా ఇదేవిధంగా 21 ఏళ్ల విద్యార్థి ఐఐటి ఢిల్లీలో మృతిచెందారు. అనిల్‌కుమార్ అనే విద్యార్థి ఉరివేసుకుని చనిపోయినట్లు తర్వాత నిర్ధారించారు. కాగా నెర్కార్ మహారాష్ట్రలోని నాసిక్‌నుంచి వచ్చాడని, ఒబీసి కేటగిరికి చెందిన విదానయర్థి అని తేలింది. ఢిల్లీలోని బేర్‌సరాయి, కట్వారియా సరాలయ్, జియా సరాయ్‌ప్రాంతాలన్నీ కూడా విద్యార్థులు, ఇంజనీరింగ్ అభ్యర్థులు,ప్రవేశపరీక్షకు హాజరయ్యేవారితోనే నిండి ఉంటాయి. ఈప్రాంతాలన్నీ కూడా ఐఐటి ఢిల్లీ పరిధిలోనే ఉంటాయి. అయితే ఎంటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం వంటి సంఘటనలు విద్యార్థుల్లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి.

# తాగి మహిళా క్రికెటర్లతో అసభ్యప్రవర్తన

## హెచ్‌సిఎ కోచ్‌పై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి ఏకంగా మహిళల జట్టు హెడ్ కోచ్ తెరమీదకు వచ్చాడు. మద్యం మత్తుతో మహిళా క్రికెటర్లతో అసభ్య ప్రవర్తించినందుకుగాను మహిళా క్రికెట్ జట్టు హెడ్ కోచ్ జైసింహను సస్పెండ్ చేస్తూ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ ఆదేశాలిచ్చారు. విచారణ పూర్తయ్యే వరకు క్రికెట్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయనను ఆదేశించారు. గత నెలలో హైదరాబాద్ మహళల జట్టు మ్యాచ్ ఆడేందుకు విజయవాడ వెళ్లింది. అనంతరం మ్యాచ్ ముగిశాక వారు తిరుగు ప్రయాణంలో విమానంలో రావాల్సి ఉండగా, బస్సులో హైదరాబాద్ చేరుకున్నారు.

కోచ్ జైసింహా ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని, అందువల్లే ఫ్లైట్ మిస్ అయినట్లు మహిళా క్రికెటర్లు ఆరోపించారు. అంతేకాకుండా బస్సుల్లో హైదరాబాద్‌కు వచ్చే క్రమంలో మహిళా క్రికెటర్ల ముందే జైసింహా మద్యం సేవించినట్లు వారు గత నెల 12న హెచ్‌సిఏ అధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో బస్సులోనే ఉన్న సెలక్షన్ కమిటీ మెంబర్ పూర్ణిమరావు ఆయనకే వత్తాసు పలికినట్లు వివరించారు. తాగొద్దని వారించినందుకు తిట్టినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇన్నాళ్లు ఈ విషయాలు బయటకు రాకుండా జాగ్రత్త పడిన హెచ్‌సీఏ..కోచ్ మద్యం సేవిస్తున్న వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో ప్రత్యక్షమవ్వగానే చర్యలు చేపట్టింది. తక్షణమే హెడ్ కోచ్ జైసింహాను తప్పిస్తూ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ఆదేశాలిచ్చారు. తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. విచారణ పూర్తై కోచ్ తప్పుచేసినట్లు రుజువైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. "హెడ్ కోచ్‌కు సంబంధించిన వీడియోలు వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ప్రసారం చేయబడ్డాయి. ఇది ఆందోళన కలిగించే అంశం. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపిస్తాం. దర్యాప్తు ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం" అని హెచ్‌సీఏ అధ్యక్షుడు శుక్రవారం రాసిన లేఖలో పేర్కొన్నారు.

# అఖిలభారత పోలీసు డ్యూటీమీట్‌లో ఛాంపియన్‌షిప్ సాధించిన టి.పోలీస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసు జట్టు ఛాంపియన్ షిప్ సాధించి ంది. మొత్తం మీద వివిధ అంశాలలో ఐదు బంగారు, ఏడు వెండి పతకాలతో తెలంగాణ పోలీసు జట్టు ఛాంపియన్ షిప్‌ను అందుకుంది. టి.పోలీసు జట్టు ఫోటోగ్రఫిలో బంగారు. వెండి పతకాలతో పాటు రన్నరప్ ట్రోఫీ, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫిలో బంగారు. వెండి పతకాలతో పాటు రన్నరప్ ట్రోఫీ, వీడియో గ్రఫిలో వెండి పతకాలతో పాటు రన్నరప్ ట్రోఫీ గెలుపొందింది.

ఉమ్మడి రాష్ట్రంలో 2012లో అప్పటి ఎపి జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించగా ఆ తరువాత 13 ఏళ్ల అనంతరం తెలంగా ణ జట్టు రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొదటిసారి ఈ ఘనత అందుకుంది. కాగా అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసు జట్టు ఛాంపియన్ షిప్ సా ధించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేయడంతో పాటు పోలీసు జట్టులోని క్రీడాకారులను అభినందించారు. డిజిపి రవి గుప్తా కూడా రాష్ట్ర పోలీసు క్రీడా కారులను అభినందించారు.

# 25 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదలీ

## కీలక స్థానాల్లో పలువురికి పోస్టింగ్‌లు.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలోని 25 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యుటీ కలెక్టర్లను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో కొందరు గత రెండు రోజుల క్రితం బదలీఅయిన వారిలో మార్పులు చేసినవారూ ఉన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కీలక స్థానాలకు పలువురిని నియమించారు. రంగారెడ్డి, హైదరాబాద్ వంటి కీలక స్థానాల్లో పలువురిని నియమించారు.

అదేవిధంగా వనపర్తి అదనపు కలెక్టర్‌గా ఉన్న మహ్మద్ అసదుల్లాను హెచ్‌ఎండీఏ ఎస్టేట్ అధికారిగా, బీమా ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా ఉన్న కె నటరాజ్‌ను నల్గొండ ఇరిగేషన్ స్పెషల్ కలెక్టర్‌గా, జి ముకుందారెడ్డిని బీమా స్పెషల్ కలెక్టర్‌గా, కె ఆదిలక్ష్మిని జీహెచ్‌ఎంసీకి డిప్యుటేషన్‌లో, తిరుపతిరావును జనగాం స్పెషల్ డిప్యుటీ కలెక్టర్‌గా, యాదాల అశోక్‌ను ఓఆర్ఆర్‌కు, టి సుమను పాల్వంచకు, గోపిరాంను రంగారెడ్డి యూఎల్సీ కి, రాజేశ్‌కుమార్‌ను యూఎల్సీ హైదరాబాద్‌కు, పూర్యప్రకాశ్‌ను హైదరాబాద్ యూఎల్సీ కి, మహిపాల్‌ను హైదరాబాద్ ఆర్డీవోగా, రవిని స్పెషల్ డిప్యుటీ కలెక్టర్‌గా హైదరాబాద్‌కు, దశరత్‌సింగ్‌ను సికింద్రాబాద్ ఆర్డీవోగా, రిషితను సిద్దిపేట్ రిహాబిలిటేషన్‌కు బదలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

| | |
|---|---|
| వనపర్తి అదనపు కలెక్టర్‌గా | ఎం నగేష్ |
| వరంగల్ అదనపు కలెక్టర్ | గట్టు సంధ్యారాణి |
| వరంగల్ డీఆర్వో | కనుగుల శ్రీనివాస్ |
| నల్గొండ డీఆర్వో | డి రాజ్యలక్ష్మి |
| సంగారెడ్డి డీఆర్వో | డి పద్మజారాణి |
| భద్రాద్రి రామాలయ ఈవో | ఎల్ రమాదేవి కొనసాగింపు |
| కీసర ఆర్డీవోగా | కె వెంకట ఉపేందర్‌రెడ్డి |
| రాజేంద్రనగర్ ఆర్డీవో | కొప్పుల వెంకట్‌రెడ్డి |
| జహీరాబాద్ ఆర్డీవో | ఎస్ రాజు |
| హుజూరాబాద్ ఆర్డీవో | కె మహిపాల్ |
| సికింద్రాబాద్ ఆర్డీవో | ఆర్ దశరథ్ సింగ్ |

# మేడారం జాతరకు ఐదుగురు ఐఎఎస్‌లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని ములుగు జిల్లా ప్రారంభం కానున్న సమక్క, సారక్క జాతర నిర్వహణ నిమిత్తం 5 గురు ఐఏఎస్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాడ్వాయి మండలంలో ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకూ నిర్వ హించే మేడారం సమక్క, సారలక్క మహా జాతర సందర్భంగా ఎటువంటి సమస్యలూ లేకుండా పగడ్బందీ నిర్వహణ కోసం నోడల్ ఆఫీసర్లుగా ఐఏఎస్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఐఎఎస్‌ల్లో గతంలో ములుగు జిల్లా కలెక్టరుగా పనిచేసిన ఆర్‌వి కర్ణన్, ఎస్ కృష్ణ ఆదిత్య, ములుగు అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసి ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆదర్శ్ సురభితో పాటు, హన్మకొండ, రంగారెడ్డి జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ప్రతిమసింగ్, రాధిక గుప్తాను నియమించారు. వీరంతా ఈ నెల 17 నుండి 24వ తేదీ వరకూ జాతర ఏర్పాట్లు, వాటి నిర్వ హణను పర్యవేక్షించనున్నారు.

# కాళేశ్వరం ఇఎన్‌సిగా సుధాకర్‌రెడ్డి నియామకం

**హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్ ఇన్ చీఫ్ కొట్టె సుధాకర్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. రామగుండం కేంద్రంగా ఆ బాధ్యతలను నిర్వహించ నున్నా రు. ఇంతకాలం ఆ బాధ్యతల్లో నల్ల వెంకటేశ్వర్లు కొనసాగారు.

తెలంగాణ ప్రభుత్వం గత వారం ఆయనను సర్వీసు నుంచి టెర్మినేట్ చేసింది. ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఇప్పుడు సుధాకర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ప్రస్తుతం సుధాకర్‌రెడ్డి జగిత్యాల సర్కిల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

నల్ల వెంకటేశ్వర్లకు సంబంధించి ఆయన అనదపు బాధ్యతలతో నినిమిచింది. మేడిగడ్డ బ్యారేజి వెళ్ళినపుడు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సుధాకర్‌రెడ్డి ఇచ్చారు. విజిలెన్స్ ఎంక్వైయిర్ రాజీవ్‌రతన్ మేడిగడ్డ వివరించారు.

# రైతు సమస్యలపై పిఎం చొరవ చూపాలి

## రైతు ఐక్యవేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ చూపాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్సారెడ్డి ఒక ప్రకట నలో పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించడంతో పాటు, ఇతర డిమా ండ్లను నెరవేర్చాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దులో రైతులు ఆందోళన చేస్తున్నారన్నారు. రైతులను అణచివేసేందుకు భద్రతా దళాలను మొహరించడానికి ఖండిస్తున్నామన్నారు.

# రైతులను మోసగించిన బిఆర్‌ఎస్, బిజెపి

## జాతీయ కాంగ్రెస్ కిసాన్‌సెల్ కార్యదర్శి కోదండరెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** బిజెపి బిఆర్‌ఎస్ రెండు రైతులను మోసం చేసిన పార్టీలే జాతీయ కాంగ్రెస్ కిసాన్‌సెల్ కార్యదర్శి కోదండరెడ్డి ఆరోపించారు.గాంధీభవన్‌లో విలేఖరుతో మాట్లాడుతూ దర్నాచౌక్‌లో రైతుకు అన్యాయం చేసిన బిఆర్‌ఎస్ జెండాలు పట్టుకొని డ్రామాలు చేయడంతో బైకాట్ చేసి వచ్చామని తెలిపారు. రైతులపై మోడీ దౌర్జన్యం ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

# కులగణనపై తీర్మానం కాదు.. చట్టం చేయండి

## మాజీమంత్రి గంగుల

### అసెంబ్లీ మీడియా పాయింట్

**హైదరాబాద్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం



తీర్మాణం చేయడం కాదని ఈఅంశంపై వెంటనే చట్టం చేయాలని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే చింతా మోహన్‌తో కలిసి మాట్లాడారు. గతంలో కులగణన చేస్తామని ..స్థానిక సంస్థల ద్వారా బిసిలకు ఉద్యోగాలు కల్పిస్తామని..బిసిలకు రాజ్యాధికారం కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారని ఇవన్నీ ఎప్పుడు ఆచరణలోకి తీసుకువస్తారో చెప్పాలన్నారు. ఇప్పటికే బిహార్ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్ణయం ప్రకటించినప్పటికీ అక్కడ కాలయాపన జరుగుతుందన్నారు. కావున చట్టం చేస్తే అలాంటి అవకాశం ఉండదన్నారు.

అసెంబ్లీ తీర్మానం చేస్తే బిల్లుపెట్టినట్లు కాదని తీర్మాణం చేయడం వల్ల ఎలాంటి లాభం ఉండన్నారు. చట్టం రూపంలో తెస్తేనే ఏదైనా అమలుకు అవకాశం ఉంటుంద న్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేయకుండా కులగణన చేసి రాష్ట్రంలో బిసిల వాటాను తేల్చాలని డిమాండ్ చేశారు.

**కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు : కౌశిక్‌రెడ్డి**

ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై నోటికి వచ్చినట్లు మాట్లాడటం దురదృష్టకరమని బి



ఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలు తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. వీళ్ల నోటిఫికేషన్ ఎప్పుడిచ్చారఉ ..? భర్తీ ఎప్పుడు జరిగిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లు పనిచేయాలని బిఆర్‌ఎస్ కోరుకుం టుందని కానీ కాంగ్రెస్ పార్టీలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డికి రివర్స్ అయ్యే అవకాశం ఉంద న్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏక్‌నాథ్ షిండే అయ్యేదే రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసు ట్రయల్ పూర్తి అయ్యాయని మరో ఆరునెలల్లో రేవంత్‌కు శిక్ష పడటం ఖాయమన్నారు. రేవంత్‌రెడ్డికి అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని ..హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు.

# కులగణనపై అభ్యంతరాలు.. అనుమానాలు

## విపక్షాల నుంచి డిమాండ్లు.. ఇది చరిత్రాత్మకమని ప్రభుత్వ అభివర్ణన

## దేశానికే ఈ సర్వే ఆదర్శమన్న సర్కారు

## చట్టబద్ధత కల్పించాలని విపక్షాల డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** బిసి కులగణన తీర్మానంపై అసెంబ్లీ అట్టుడికింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ కుల సర్వే తీర్మానంపై విపక్షాలు మద్దతు తెలుపుతూనే పలు అభ్యంతరాలను, అనుమానాలను వ్యక్తం చేశాయి. తీర్మానానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశాయి. ఒక బీసీలనే సర్వే చేస్తే బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని, సకల జనుల సర్వే చేయాలని పట్టుపట్టాయి. కులగణనకు కుల సర్వేకు తేడా ఏమిటో చెప్పాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. బీహార్‌లో జీఏడీ చేసిందని, తెలంగాణలో ఎవరు చేస్తామరని ప్రశ్నించారు. 50శాతం దాటితే రిజర్వేషన్లు ఏంచేస్తారని ప్రశ్నలు సంధించారు. ఈ సర్వేకు గడువు ఏమిటని అనుమానాలు వ్యక్తం చేశారు. దశలవారీగా చేస్తారా...ఏక కాలంలో చేస్తారా చెప్పాలని ప్రతిపక్షం పేర్కొంది. బడ్జెట్‌లో ఈ సర్వేకు వీలుగా నిధులు కేటాయించలేదని, నిధుల వ్యయం ఎలా సమకూరుస్తారని ప్రశ్నించారు. బీహార్, ఏపీ, కర్ణాటకలలో లీగల్ చిక్కులు ఎదురయ్యాయని, సర్వే చేసి సమాచారం బైటికి ఇవ్వడంలేదని గంగుల కమలాకర్ ఆరోపించారు. అందుకే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ తీర్మానంపై చర్చలో బాగంగా గంగుల కమలాకర్ బీసీల బడ్జెట్‌ను ప్రస్తావించడంతో మంత్రి శ్రీదర్‌బాబు అభ్యంతరం తెలిపారు. ఇది చరిత్రలో ప్రధాన ఘట్టమని, దేశానికి ఇదో ఉదాహరణగా నిలవాలని పేర్కొన్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని స్వాగతించాలని, కేసీఆర్ వచ్చి తన అనుభవంతో సలహాలు ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తీర్మానంలో స్పష్టత లోపించిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కులగణన చేస్తున్నారా...సమగ్ర కుటుంబ సర్వేనా వెల్లడించాలని కోరారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కల్పించుకొని మీ లెక్క మేం చేయం.

దుబాయి..బొంబాయిలో ఉన్నోళ్లను రమ్మని చెప్పి ఇబ్బందులకు గురిచేయం. 10ఏళ్లు అధికారంలో ఉండి బీసీలకు వాయిస్ రాలేదని, ఇప్పుడు అవకాశం వచ్చిందని బీసీ సభ్యులు మాట్లాడుతున్నారని, అయినా స్వాగతిస్తున్నామని చెప్పారు. నియంతృత్వ ప్రభుత్వంలో నోరువిప్పే అవకాశంలేని వీరు ఇప్పుడు చెబుతున్నారని ఆరోపించారు. సర్వేకు మేం వ్యతిరేకం కాదని, మూడు పదాలు వాడారు..స్పష్టత నివ్వాలని కడియం కోరారు. ఇదో పొలిటికల్ స్లోగన్‌గా మిగలొద్దని, చట్టబద్ధత కల్పించాలని కడియం డిమాండ్ చేశారు.

**తీర్మానం ఇదీ..**

వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల, మిగతా బలహీనవర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక విద్యాపరమైన ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలు పరిచేలా తెలంగాణ మంత్రివర్గం ఫిబ్రవరి 4న సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ కుల సర్వే(కుల గణన) ఒక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది అని పేర్కొంటూ శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ బీసీ కులగణన సర్వే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇది అపూర్వ ఘట్టం. బీసీలనుంచి వచ్చిన వ్యక్తిగా అందరి సంక్షేమాన్ని ముందుకు తీసుకుపోయేలా మంత్రివర్గ తీర్మానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేంద్ర పరిధిలోని అంశమయినా మేం తీసుకున్నామన్నారు. సర్వేద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ మాట్లాడుతూ తాము ఈ తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నామన్నారు. బీసీలుగా ఎదురు చూస్తున్నామన్నారు. ఎన్నికల ముందు తీర్మానం చేసి తర్వాత ఏం చేస్తారోననే అనుమానాలున్నాయని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. నివృత్తి చేయాలని కోరారు.

# రూ. 3లక్షల లంచం డిమాండ్

## ఎసిబికి చిక్కిన ఆసుపత్రి సూపరింటెండెంట్

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో తాజాగా మరో అవినీతి అధికారి ఏసిబి వలకు చిక్కాడు. పక్కాగా సమాచారం అందుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు సదరు అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. రూ. 3 లక్షలుస్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ లచ్చు నాయక్ నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరిం టెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. ఔషధాల సరఫరా టెండర్ కోసం రాపోలు వెం కన్న అనే వ్యాపారి నుంచి రూ.3 లక్షలను లంచం డి మాండ్ చేశాడు. ఔషధాల బి ల్లులు చెల్లించేందుకు కచ్చి తంగా లంచం ఇవ్వాల్సిం దేన ని లచ్చునాయక్ ఇబ్బంది పె ట్టడంతో ముందుగానే ఎసిబి అధికారులక ఫిర్యాదు చేశారు.

# రైతుల సమ్మె న్యాయసమ్మతమే

## ప్రభుత్వ సంపూర్ణ మద్దతు.. మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఢిల్లీలో రైతులు చేస్తున్న ధర్నా న్యాయసమ్మతమైందని, ఈ ఆందోళనకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో కార్మికులు, కర్షకుల శ్రమ దోపిడీ జరుగుతోందన్నారు. కార్మికుల చెమట చుక్క ఫలితమే దేశ అభివృద్ధి అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో రైతాంగం శ్రమ దాగుదని, కార్మికుల కర్షకుల శ్రమశక్తి దోపిడీకి గురవుతోందన్నారు. వారి జీవన ప్రమాణాలు పెంచడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. కేంద్ర చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. గతంలో రైతుల సంఘటిత శక్తికి కేంద్రం దిగొచ్చిందని, ఈ సమ్మెకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు.

# రాష్ట్ర నీటిపారుదల రంగం-శ్వేతపత్రం

## నేడు శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** శాసనసభ శనివారం ఉదయం 10గంటలకు సమావేశం కానుంది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల రంగం -శ్వేతపత్రంపై లఘు చర్చ జరగనుంది. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల రంగంపై శ్వేతపత్రం విడుదల చేయనుంది. ఇరిగేషన్ రంగంపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. ఇందుకు సభలో రెండు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.

శ్వేతపత్రంతోపాటు లఘు చర్చ కూడా శుక్రవారంమే జరగాల్సి ఉండగా నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైన నేప థ్యంలో సహజంగానే రాష్ట్రమంతటా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అయితే శనివారం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు కావడం, బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఢిల్లీలో ఉండటంతో విపక్షాల హాజరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వార్త

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఇప్పటికే ఎందరో అమాయకులు బలైపోయారు. మరికొందరు విద్యాభ్యాసానికిస్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్నిమాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలోవారు కుమిలిపోతున్నారు. ఇన్నేళ్లుగా చాపకింద నీరులా విస్తరిస్తున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలాస్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం నిందితులకు శిక్షవేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది. అందుకే పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ ర్యాగింగ్ ఆగడం లేదు. తాజాగా మొన్న సోమవారం పెద్దపల్లిజిల్లా గోదావరి ఖని సింగరేణి ఇన్స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో కొందరు సీనియర్లు చేసిన వికృత చేష్టలు జూనియర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. తలవెంట్రుకలు కత్తిరించడం లాంటి చర్యలతో భయాందోళనకు గురైన జూనియర్లు కాలేజీ వదిలి ఇళ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం కాలేజీ దృష్టికి రావడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లలో కొందరిని తప్పించి, మరికొందరిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో యాజమాన్యం మిగిలిన వారిపై చర్యలకు ఒడిగట్టింది. ఇక్కడేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ ర్యాగింగ్ కొనసాగుతూనే ఉన్నది. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం నుంచి పారద్రోలడానికి 1997లో చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కాలేజీలో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెబుతారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమై ఉండేది. కానీ ఆ తర్వాత శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని కాలేజీల్లో పరాకాష్టకు చేరింది. గతంలో మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి ఎందరో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం అసలు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. చర్చలు తర్జన భర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విష సంస్కృతిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం ర్యాగింగ్ వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. ర్యాగింగ్ పేరుతో దౌర్జన్యం చేస్తే యేడాదిపాటు జైలు, లేదా రెండువేల రూపాయల జరిమానా, లేక ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. అలాగే గాయపరిస్తే ఐదువేల రూపాయల జరిమానా, లేదా రెండేళ్లు జైలుశిక్ష, లేక రెండు శిక్షలు అమలు చేయవచ్చు. కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం, లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికి మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని చట్టంలో పేర్కొన్నారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లోపించింది. అందుకే ఈ రాక్షసక్రీడ విస్తరిస్తూనే ఉన్నది. సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులు, నేతలు, హడావుడిచేయడం, సస్పెన్షన్ లాంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టి ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అందుకే రాష్ట్రంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతో న్యాయం స్థానం ముందు ఉంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి? ప్రాణప్రదంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలం. రాజ కీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ర్యాగింగ్ పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ఈ ర్యాగింగ్ భూతాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలగలుగుతాం. ఈ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్నీ నిష్ప్రయోజనమే.

నీ శత్రువుకన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### సిరిధాన్యాలకు మద్దతేది?

దేశంలో జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25 శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలకు తగినంత పెంచడం. గతసంవత్సరం 2023చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ ప్రజలలో వీటి వినియోగంపై ఆశించినగుణాత్మక మార్పురాలేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడానికి తగిన ప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ఉచితాలు ఇవ్వడం మానుకోండి

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దు చేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి. అలా చేస్తే పేదవాళ్లకి ఆసరా కల్పించినవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

### సామాజిక మాధ్యమాలతో ముప్పు

ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో అంతకురెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికివెళ్లి సంప్రదించకుండాసొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి.

-ఎన్.రామారావు, కర్నూలుజిల్లా

### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంటసాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరనునిర్ణయించాలని 'స్వామినాథన్'కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకుల సమస్యలను పరిష్కరించాలి.

-జి. నారాయణ, నల్గొండజిల్లా

### ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు గమనిస్తూనేఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు. అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతోప్రమాదాలు చేస్తూ ఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతి వేగంగా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-కె.సుబ్బరాయుడు, సాయిపేట, కడప

### నీటిఎద్దడిని అరికట్టలేమా?

గత సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్రవ్యాప్తంగా, రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయరంగంలో నష్టపోవడం తోపాటు, ఇటు ఈ రాష్ట్ర నప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగు నీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనేమాట అక్షర సత్యం. ఇది ఇలావుంటే అతి త్వరలో రానున్న మండువేసవి కాలంలోతాగునీటికి ప్రజలఇంకెంత ఇబ్బందుల పాలుకావాలో, ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలు నీటికోసం ఎన్నికిలోమీటర్లు ప్రయాణించాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి వారిది. కనుక వెంటనే సమస్యకు పరిష్కారం కనుగొనాలి.

-బి.మధుసూదన్, బేతంచెర్ల, నంద్యాల జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

**ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపుపిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రాను రాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీఇదీ అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపు పిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్‌వచ్చే ప్రమాదంఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయన పొడిని కలుపుతున్నారు. 2008లో చైనాలో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలుతాగి మూడులక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థలకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. అది ప్రపంచ వ్యాప్తంగా కలకలంరేపింది. ఆ దేశపు ప్రభుత్వం పటిష్టమైన, కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో పాలల్లో మైలమన్ పొడిని కలిపినట్లు పరీక్షల్లో బయటపడింది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు, అనారోగ్యానికి గురైన కొన్ని మందులు వాడినపుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. యేడాది యేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆస్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వేసవి కాలంలో ఇది మరింత పెరుగుతుంది. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీ చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎఫ్ఎస్ఐ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఏనీళ్లను అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్, తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతుందో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో ఎనభైశాతంమంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. పాలరైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా అయ్యే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుపుతున్న డయిరీలు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తికి అది ఒకమార్గం. కానీ స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో దేశంలో ఆనాడు సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారుచేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించవచ్చుననే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మనదేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులు పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని ఆవు పాలు తప్ప గేదెపాలతో కండెన్సీ పాలను తయారు చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ ప్రోత్సాహంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదెపాలతో పాశ్చాత్య దేశాలకు దీటుగా కండెన్సీపాలను తయారు చేశారు. నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీరవిప్లవానికి నాందిపలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువు పూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామానికి ఒక చిన్న పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ సహచరుడు కేశవ్‌భాయ్ పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే గ్రామాల్లో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన అందుకు ముందుగా నిరాకరించినా ఆ తర్వాత అంగీకరించి భాగస్వామ్యం కావడంతో ఆ పాలసంఘాల ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. దశలవారీగా పాల ఉత్పత్తి ఉద్యమం గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సహించారు. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలుసుకొని అందులో నిజానిజాలను క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని ఆ గ్రామంలోని ఒక రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తన ఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబం మొత్తానికి కావలసిన రొట్టెలు తానే స్వయంగా చేసి ఇచ్చారు. అలా వారిని మాటల్లోకి దింపి పాలఉత్పత్తిలోని సాధక బాధకాలను, ఎలా వారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు. మరుసటి రోజు ఉదయం అధికారులు వచ్చిశాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకు కానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని ఎంత నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను ఢిల్లీ రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని అక్కడ అధికారులు తప్ప పాల రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పాడు. అందులోని వాస్తవాన్ని గ్రహించిన లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం, బాధ్యత ఆయనకి అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చేసిచూపించారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు కేవలం రెండు వందల నలభైఏడు లీటర్లు మాత్రమే. ఇప్పుడది ఆరేడు వందల కోట్ల లీటర్లకు చేరుకుంది. ప్రపంచంలో భారీగానే పాలఉత్పత్తిని చేసి భారతదేశానికి ఖ్యాతిగడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవంవల్ల దేశంలో కోట్లాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. ఒకనాడు ఉండటానికి చిన్న ఇల్లు ఇవ్వడానికి ఇష్టపడని ఆ గ్రామప్రజలకు ఆ తరువాత ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోతేపోయారు ఆ బాటలో పయనించే దిశగా పాలకులు అడుగులు వేస్తే పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. •

## ఒక్క మాట

# కోర్టు తీర్పులతోనే భారత ప్రజాస్వామ్య నడక!

ఐ.ప్రసాదరావు

భారతదేశంలో అత్యున్నతంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన అందరికీ అందించాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య సమర యోధులు, మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. దానికి అనుగుణంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారు. కొన్ని దశాబ్దాలపాటు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సేవానిరతితో పనిచేశారు. నైతిక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్ ఆశయాలసాధనకై కృషి చేశారు. మంచి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడారు. ఆత్మసాక్షిగా పనిచేశారు. అందుకే రైలు ప్రమాదంజరిగితే లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యతవహిస్తూ రాజీనామా చేసి తనపై ఉన్న గౌరవాన్ని మరింత ఉన్నంతగా తీర్చిదిద్దుకున్నారు. మరి నేటి మన ప్రజాస్వామ్యదేశంలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఏ ప్రజాస్వామ్య, నైతిక విలువలతో ప్రవర్తిస్తున్నారో అవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ముఖ్యంగా 1958 నుంచే అధికార పార్టీలకు కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జస్టిస్ చాగ్లా తన తీర్పుతో ముకుతాడు వేయడం జరిగింది. కారణం కార్పొరేట్ వ్యక్తులకు ప్రభుత్వం లొంగి, వారికి అనుకూలమైన విధానాలు, చట్టాలుచేసి, సామాన్య ప్రజలను గాలికి వదిలేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని భావించారు. అయితే 1968 నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక వక్రమార్గాలు వెళ్లనుకూంటూ నేడు బడా పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వాలు అటుకేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ కొలువు తీరుతున్నాయి. 1990-91 నుంచి దేశంలో ఆచరణలోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అన్నిరంగాల్లో అమలు చేయడంతో మొత్తం రాజకీయ పార్టీలు, నాయకులు పెద్దఎత్తున కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. వాస్తవానికి నేడు మనదేశంలో శాసనసభల్లో, పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు, ధనికులున్నారు అంటే అతిశయోక్తి కాదు. అందుచేతనే భవిష్యత్తులో తమ అడుగుజాడల్లో నడిచే ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారికి అనుకూలమైన చట్టాలు తయారు చేయించుకుంటున్నారు. వీరికి ఉపయోగపడే రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో ఎన్నికలవేళ భారీ విరాళాలు వివిధరూపాల్లో అందిస్తున్నారు. దీనిలో భాగంగా గతంలో కేంద్రప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు, నూతన పెన్షన్ స్కీమ్, లేబర్ కోడ్ సవరణ చట్టాలు తదితరమైనవి. అందుచేతనే ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు, రైతులకు వివిధ వర్గాల వారికి నష్టం వాటిల్లే చట్టాలపై తరచూ ఆయా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న రైతులు నిరసనలు, దేశవ్యాప్తంగా బంద్‌లు, 'హిట్ అండ్ రన్' చట్టానికి వ్యతిరేకంగా లారీ, ట్రక్కుల వారి ఆందోళన, సి.పి.యస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం ఆందోళనలు, నూతన లేబర్ కోడ్ వ్యతిరేకంగా శ్రామికులు ధర్నాలు, కొన్ని వర్గాల వారిని అణచివేసే ధోరణులకు వ్యతిరేకంగా మణిపూర్‌లో ఆందోళనలు, ఇంకా నిరుద్యోగం, అధిక ధరలు వంటి వాటిపై అనేక పోరాటాలు రోజురోజుకు ఉధృతం అవుతూ, దేశం అంతా అలజడులతో నిండిపోతుంది. కానీ మనదేశం అభివృద్ధి చెందుతున్నది అని నేటిపాలకులు ఊదరగొడుతూ ఉపన్యాసాలుఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ 'న్యాయస్థానాలే' కీలకపాత్రపోషిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తమ తీర్పులతో నియంత్రణ చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇస్తున్నారు. తాజాగా 'ఎలక్ట్రల్ బాండ్లు రద్దు తీర్పుప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల సామాజిక ఆర్థిక స్థాయినిపెంచి, అందరూ సమాన అభివృద్ధి, ఐక్యరాజ్యసమితి కోరుకుంటున్నట్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు పనిచేయాలి. కానీ నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలు కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, సామాన్య ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. అందుచేతనే వివిధ ఆందోళనల ద్వారా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు తమ బాధలు, ఇబ్బందులు 'పిల్' వివిధ న్యాయ పద్ధతుల ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించి ఏకపక్షంగా చేస్తున్న చట్టాలను రద్దుచేయించుకోవడం సర్వసాధారణం అయిపోతున్నది. కొన్ని సందర్భాల్లో సుమోటోగా కొన్ని కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు. ప్రజాప్రతినిధులు తమకు సహకరించే కార్పొరేట్ వ్యక్తులకు, కొన్ని ఇతరసంస్థలకు అనుకూలంగా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు. అందుచేతనే భారత రాజ్యాంగ నియమాలు, ఆశయాలు, ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ విధానాలు సక్రమంగా అమలు చేయడానికి సాక్షాత్తు న్యాయవ్యవస్థలే నేడు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తికాదు. •

# ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన

జాజుల దినేష్

రెండువేల ఇరవైలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో మూడు కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కుపైగా రైతుసంఘాలు 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి. 2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంటు ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకుసిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వివిధరాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగామార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈక్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీవరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చున్న ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల



సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు. రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని, 2023ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఎమ్ఎస్‌పిపై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలని, దేశవ్యాప్తంగా రైతులు, రైతుకూలీల రుణాలను మాఫీ చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు. పంజాబ్ ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియ చేస్తున్నారు. రైతులను అరెస్టు రూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులుతీశారు. అయినా వెనక్కి తగ్గని అన్నదాతలు గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది. మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. •

# అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

## నేడు చర్చ.. ఓటింగ్

### ఇడి అరెస్టు వార్తల నేపథ్యంలో తాజా వ్యూహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** మద్యం పాలసీ కుంభకోణంలో తన ప్రమేయం ఉందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు పంపించిన ఆరు సమన్లను వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ను ఏనిమిషంలో నయినా ఈడీ అధికారులు అరెస్టులు చేయవచ్చన్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో హటాత్తుగా విశ్వాసపరీక్షకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై శనివారం చర్చ జరగనున్నది. అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించిన తర్వాత కేజ్రీవాల్ ఆకస్మికంగా విశ్వాసపరీక్షకు ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోందని, ఒక్కొక్కరికీ రూ.25కోట్ల చొప్పున ఇస్తోందని, త్వరలోనే మీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టులు చేస్తారని ఇద్దరు బిజెపి నేతలు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలను సంప్రదించిన బిజెపి నేతలు వారికి భారీ ఆఫర్లు ఇచ్చినా వారంతా తిరస్కరించారని ముందు 21 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారని, ఆ తర్వాత ఏడుగురితో చర్చలు జరిపామని చెపుతున్నారని ఇదంతా బిజెపి మైండ్‌గేమ్ అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసినట్లుగానే ఢిల్లీలో కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు ఇలాంటి నీచమైన కొనుగోళ్ల ప్యాకేజిలను బిజెపి అమలుచేస్తోందని, ఒకసారి విఫలం అయిన బిజెపి మరోసారి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే తమ ఎమ్మెల్యేలంతా సంఘటితంగా ఆప్‌తోనే కొనసాగుతున్నారని ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే తాము విశ్వాసపరీక్ష పెడుతున్నట్లుచెప్పారు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీపార్టీకి 62 మంది ఎమ్మెల్యేలుంటే, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. శనివారం చర్చల అనంతరం నిర్వహించే విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో కేజ్రీవాల్ నిస్సందేహంగా నెగ్గుతారు. అయితే ఈడీ అధికారులు ఇప్పటికే మంత్రి అతిషి, కేజ్రీవాల్‌లకు నోటీసులు జారీచేసింది.

బిజెపి తమ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేస్తోందని వీరు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీచేసారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బిజెపికి ఇది రెండోసారి అని వీరు ఆరోపించిన సంగతి తెలిసిందే. 2022లో కూడా ఆప్‌ప్రభుత్వం ఇదే విధంగా విశ్వాసపరీక్షను ప్రవేశపెట్టి ఓటింగ్‌లో విజయం సాధించిందని అన్నారు.

## గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆప్ నేతలకు గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యా ర్హతపై చేసిన వ్యాఖ్యలపై ఓ విశ్వ విద్యాలయం దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఆ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌లకు ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ అభ్యర్థనలపై జస్టిస్ హస్ముఖ్ సుతార్ స్పందిస్తూ, ట్రయల్ కోర్టులోనే వారి వాదనలు వినిపించాలని సూచిస్తూ పిటిషన్లు కొట్టేశారు. తమ వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్శిటీ సెషన్స్ కోర్టును ఆశ్రయించకుండా, మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేరని ఆప్ నేతలు వాదించారు. పిఎం మోడీ డిగ్రీ విషయంలో ఆప్ నేతల వ్యా ఖ్యలు వెకిలిగా, అవమానకరంగా ఉన్నాయంటూ గుజరాత్ యూనివర్శిటీ గతేడాది ఏప్రిల్‌లో మెట్రో పాలిటిన్ కోర్టును ఆశ్రయించింది. అదే నెలలో 15వ తేదీన న్యాయస్థానం ఇద్దరు నేతలకూ సమన్లు జారీచేసింది. దీంతో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌పై కోర్టులో ఈ సమన్లను సమీక్షించాలని కోరారు. అక్కడ దిగువ న్యాయ స్థానం చర్యలను సెషన్స్ కోర్టు సమర్థించింది. దీంతో ఇద్దరు నేతలు తాత్కాలిక స్టే కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఊరటలభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకువెళ్లగా విచారణకు నిరాకరించారు. ఆతర్వాత సెషన్స్‌కోర్టు కొత్తబెంచ్‌కు ఈ విషయాన్ని అప్పజెప్పిన తర్వాత 10రోజుల్లో విచారణ పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది.

# రష్యా ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్నీ జైలులో మృతి



**మాస్కో, ఫిబ్రవరి 16:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్ని ఆర్కిటిక్ జైలు కాలనీలో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా ఫెడరల్ విచారణాధికారుల కేసుల్లోనే నవాల్నికి 19 ఏళ్ల జైలుశిక్షను విధించారు. జైలులో ఉదయం లేచిన తర్వాత కొంతదూరం నడిచేందుకు వెళ్లిన నవాల్ని స్పృహ కోల్పోయారని జైలులోని వైద్యులు ఆయనకు సపర్యలుచేసినా ఫలితం కనిపించలేదని మరణించినట్లు ధృవీకరించారని జైలు అధికారులు తెలిపారు. తిరిగి స్పృహలోకి వచ్చేవిధంగా అన్ని చర్యలు చేపట్టారని, అయితే సానుకూల ఫలితాలు రాలేదని, పారామెడికల్‌సిబ్బంది ఈ ఖైదీ చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మరణానికి గల కారణాలను గుర్తించాల్సి ఉందని రష్యా అధికారులు చెప్పారు. రష్యా విచారణకమిటీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దర్యాప్తునకు ఆదేశించామన్నారు. నవాల్ని ప్రెస్ కార్యదర్శి కీరా యార్మిస్ మాట్లాడుతూ నవాల్ని మరణం సమాచారాన్ని తమకు ఇప్పటివరకూ అందించలేదని ఆరోపించారు. అలెక్సీ న్యాయవాది ఇపుడు ఖార్ప్ ప్రాంతానికి వెళుతున్నారని, జైలు అధికారులను కలిసి మొత్తం వివరాలు రాబడతారని చెప్పారు. నవాల్ని మృతి సమాచారాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు కూడా చేరవేసారు. 47ఏళ్ల నవాల్ని రష్యాలో పేరుపొందిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. వ్లాదిమిర్‌పుతిన్ అవినీతి పాలనపై ఆయన గళమెత్తారు. ఆయనకున్న యూట్యూబ్ ఛానల్‌లో పుతిన్ అవినీతిని ఎండగట్టారు. వేలాదిగా రష్యన్లు ఆయన విడియోలుచూసి వీధుల్లోకి వచ్చి నిరసనప్రదర్శనలు చేసారు. రష్యాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కఠిన చట్టాలున్నప్పటికీ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. జర్మనీనుంచి రష్యాకు వచ్చిన వెంటనే రష్యా దర్యాప్తు అధికారులు 2021 తొలినాళ్లలోనే అరెస్టుచేసారు. జర్మనీలోనే నవాల్నిపై నోవిచోక్ అనే ప్రమాదకర రసాయనంతో ఆయనపై దాడిచేసారు. ఆయనపై నమోదయిన కేసులను విచారించిన రష్యా కోర్టులు ఆయనకు 19 ఏళ్ల జైలుశిక్షను వేసాయి. గత ఏడాది చివరిలోనే నవాల్నిని రష్యాకు ఉత్తర ప్రాంత సైబీరియాలోని ఆర్కిటిక్‌ప్రిజన్‌కాలనీకి అంటే కఠినమైన జైలుకు తరలించారు. నవాల్ని టెలిగ్రామ్ ఛానల్‌లో నవాల్ని మృతికి ఘననివాళులు అర్పించారు. ప్రేమికులరోజునే నవాల్ని తన భార్యకు నివాళులర్పిస్తూ పోస్టుచేసినట్లు ఆయన బృందం వెల్లడించింది. ప్రతిపక్షనేతగా ప్రజల్లో విస్తృత ప్రాచుర్యం పొందిన నవాల్నిని 74వ ఏటవరకూ జైలులోనే ఉంచేవిధంగా పుతిన్ ప్రభుత్వం కేసులునమోదుచేసి ఆయన్ను జైలుకు పంపించింది. 19 ఏళ్ల జైలుశిక్షకు అదనంగా మరో ఐదు తీర్పులతో మొత్తం 12 ఏళ్ల జైలు శిక్షను జోడించారు. నవాల్నిపై పుతిన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిపై పాశ్చాత్యదేశాలు ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నాయి. 2021నుంచి నవాల్ని జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆయనకు జర్మనీనుంచి మాస్కోకు వస్తుండగా విమానంలోనే విషప్రయోగం జరిగిందన్న ఆరోపణలున్నాయి. రష్యా ఆసుపత్రినుంచి బెర్లిన్‌కు చికిత్సకోసం ఆయన్ను తరలించారు. ఐదునెలల తర్వాత రష్యాకువచ్చిన వెంటనే నవాల్నిని మళ్లీ అరెస్టుచేసారు. రెండున్నరేళ్లపాటు జైలులో ఉంచారు. ఇలా జైలుశిక్షను పొడిగిస్తూనే ఉన్న తరుణంలో గత ఏడాది డిసెంబరునుంచి ఆయన జైలులో కనిపించడంలేదన్న వార్తలు కూడా భగ్గుమన్నాయి. ఆ తర్వాత కొన్నిరోజులకు పోలార్ తోడేలు అన్న పేరున్న ఆర్కిటిక్ జైలుకు నవాల్నిని తరలించారు. జైలులో ఉండగానే నవాల్ని కన్నుమూసారు.




## నేవీ నిఘా విమానాల కొనుగోలు!

### రూ.29 వేల కోట్ల డీల్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత నావికా దళానికి తొమ్మిది సముద్ర నిఘా విమానాలు, కోస్ట్‌గార్డ్‌కు ఆరు గస్తీ విమానాలను కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మేడ్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కింద దేశంలో 15 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారు చేయనున్నారు. వీటితో పాటు సి295 రవాణా విమానాలను సైతం తయారు చేయనున్నారు. ఈ డీల్ విలువ మొత్తం రూ.29 వేల కోట్లు. రక్షణ మంత్రిత్వ శాఖ కాన్పూర్‌కు చెందిన కంపెనీతో రూ.1752. 13 కోట్లతో ఒప్పందం చేసుకున్నది. ఈ డీల్ కింద 12.7 ఎంఎం రిమోట్ కంట్రోల్డ్ గన్స్ 463 కొనుగోలు చేయనున్నది. ఈ గన్స్‌ను నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సిబ్బందికి అందించనున్నారు. ఈ ఒప్పందాలు భారతదేశ సముద్రశక్తిని పెంచడంతో పాటు స్వావలంబన భారత్‌కు ప్రోత్సాహం అందిస్తాయని రక్షణశాఖ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ సంయుక్తంగా విమానాలను తయారు చేయనున్నారు. వీటిలో అత్యాధునిక రాడార్, సెన్సార్లు అమరుస్తారు. హిందు మహాసముద్రంలో పట్టు సాధించేందుకు చైనా ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత నావికాదళం సామర్థ్యం నిరంతరం పెంచుకుంటున్నది. భారత వైమానిక దళం ప్రకారం, 16 విమానాలను స్పెయిన్‌లో తయారు చేస్తారు. మిగతా 40విమానాలను గుజరాత్‌లోని వడోదరలో టాటా కంపెనీ తయారు చేయనున్నది.

# భారత్ సైన్యానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

## చైనా దూకుడుకు చెక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంలలో భారత్ సైన్యం కూడా ఒకటి. దేశాన్ని రక్షించడం కోసం ఎలాంటి సమయాల్లోనైనా ఎలాంటి యుద్ధానికైనా ముందుంటారు. ఇక సైన్యం అలా సిద్ధంగా ఉండటానికి వారికి కఠోర శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలోనే 2020లో చైనాతో గల్వాన్ లోయ లో జరిగిన ఘర్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం.. భారత సైనికుల శిక్షణలో కీలక మార్పులు చేసింది. ఆ ఘటన తర్వాత సైన్యానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించి.. వారిని రాటుదేలుస్తోంది. ఆయుధాలు వాడనిసమయంలో కూడా ప్రత్యర్థిని మట్టికరిపించి..దేశాన్ని రక్షించేందుకు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఇండియన్ ఆర్మీలోని ఆయా రెజిమెంట్ల సైనికులకు రోజువారీ ఫిట్‌నెస్ శిక్షణతోపాటు.. వివిధ మార్షల్ ఆర్ట్స్‌ను కూడా నేర్పిస్తున్నట్లు సైనిక వర్గాలు చెప్పినట్లు నేషనల్ మీడియాలో ఒక కథనాన్ని ప్రచురించింది. పంజాబ్ రెజిమెంట్‌లోని సైనికులకు ఘాతక్.. గూర్ఖా రెజిమెంట్‌కు కుక్రీ డ్యాన్స్.. మద్రాస్ రెజిమెం ట్‌కు కలిరిపయట్టు వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పంజాబ్ రెజిమెంట్ సైనికులను అరుణాచల్‌ప్రదేశ్‌లోని కిబితు ప్రాంతంలో ఉన్నతాధికారులు మోహరించారు. ఆ రెజిమెం ట్‌కు చెందిన సైనికులు ఇటీవలే జర్నలిస్టుల ముందు మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శించడంతో బయటపడింది. ఇక పంజాబ్ రెజిమెంట్ యూనిట్‌కు చెందిన మేజర్ కార్తికేయ జైస్వాల్ ఈ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ గురించి మీడియాతో మాట్లాడారు. స్థానికంగా విధులు నిర్వర్తించే భూభాగం, ఆ ప్రాంతాలతోపాటు సైనికులు సరిహద్దుల్లో గస్తీ కాసే సమయంలో ఎదురయ్యే సవాళ్లు భిన్నంగా ఉంటాయని పేర్కొన్నారు. వేగంగా ప్రవహించే నదులు, ముళ్లు,వర్షాలు, ఎప్పటికప్పుడు త్వరంగా మారిపోయే వాతావరణం, ఎత్తయిన శిఖరాలు సరిహద్దుల్లో ఉంటాయని తెలిపారు. అందుకోసం సైనికులకు రోజువారీ శిక్షణ అవసరమని వెల్లడించారు. అందులో మార్షల్స్ ఆర్ట్స్ కూడా భాగమని వివరించారు. ఇక మేజర్ కార్తికేయ జైస్వాల్ చెప్పిన విషయాన్నే పంజాబ్ రెజిమెంట్ యూనిట్ కమాండింగ్ అధికారి కర్నల్ ప్రిన్స్ రోహిత్ కూడా వెల్లడించారు.

చైనా సైనికులతో భారత్ సైనికులు 2020జూన్‌లో గల్వాన్ లోయ ల్ ఘర్షణ పడిన తర్వాత ఇండియన్ ఆర్మీ ఈ మార్షల్‌ఆర్ట్స్‌ను మిలటరీ ట్రైనింగ్‌లో ప్రవేశపె ట్టింది. ఉధంపూర్‌లోని నార్తన్ కమాండ్.. ఇజ్రాయెల్‌కు చెందిన క్రావ్ మాగా అనే మార్షల్ ఆర్ట్స్‌ను ట్రైనింగ్‌లో భాగం చేశారు. ఈ మేరకు ఆయా యూనిట్లకు నార్తర్న్ కమాండ్ లేఖలు రాసింది. ఈ నేపథ్యంలోనే ఆయా యూనిట్లు తమకు అవసరమైన మార్షల్ ఆర్ట్స్‌ను ఎంచుకున్నాయని సైనిక అధికారి ఒకరు వెల్లడించారు. భారత సైనికులకు ప్రస్తుతం నేర్పించిన మార్షల్స్ ఆర్ట్స్ కారణంగా ఇప్పుడు సరిహద్దుల వెంట ఘర్షణలు జరిగినా ఎం ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్నారు.

# ఏడుగురు కేంద్ర మంత్రుల్ని తిరిగి రాజ్యసభకు పంపని బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలోని 15 రాష్ట్రాల్లో ఉన్న 56 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెలలో జరగనున్నాయి. ఈ నెల 27న జరిగే ఈ ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యసభ ఎన్నికల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు కేంద్రమంత్రుల్ని మరోసారి బిజెపి నామినేట్ చేయకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, జూనియర్ ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, మత్స్య మంత్రి పురుషోత్తమ్ రూపాల, మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే, జూనియర్ విదేశాంగ మంత్రి వి.మురళీధరన్‌లకు ఈసారి బిజెపి రాజ్యసభ టికెట్లు నిరాకరించింది. అయితే మరికొన్ని రోజుల్లో లోక్‌సభ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్రమంత్రులుగా ఉన్న వీరిని కాదని ఇతరులను బిజెపి రాజ్యసభకు పంపుతోంది. అదే సమయంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపబోతోంది. ఈసారి అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తికావడంతో దేశవ్యాప్తంగా బిజెపి గాలి బలంగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపితే సునాయాసంగా గెలిచి వస్తారని బిజెపి లెక్కలేస్తోంది. దీంతో వీరికి బదులుగా ఇతరుల్ని రాజ్యసభకు పంపుతోంది.

# కార్టోశాట్-2 ఉపగ్రహం తీసి పంపించిన భూమి చిత్రాలు



కార్టోశాట్-2 తీసి పంపించిన భారత భూభాగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ప్రయోగించిన కార్టోశాట్-2 ఉపగ్రహం హై రిజల్యూషన్ ఇమేజింగ్‌తో భూమి చిత్రాలను తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. అత్యంత శక్తివంతమైన ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఈ నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలకు విలువైన సమాచారం అందించినట్లు శుక్రవారం ప్రకటించారు. భూమికి 635 కిలోమీటర్లు-380 కిలోమీటర్ల మధ్య దూరంలో పరిభ్రమిస్తున్న కార్టోశాట్-2 ఉపగ్రహం అక్కడి నుంచే మన దేశంలోని భూభాగాన్ని నిశితంగా పరిశీలించి ఫొటోల ద్వారా సమాచారం అందించింది. ఈ ఫొటోలను ఇస్రో తన ఎక్స్ ఖాతాలో ప్రచురించింది.

# ఎయిర్‌పోర్టులో వీల్‌చైర్ లేక.. నడుచుకుంటూ వెళ్లి వృద్ధుడి మృతి

**ముంబై, ఫిబ్రవరి 16:** మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్టులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చక్రాల కుర్చీ అందుబాటులో లేకపోవడంతో 80యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. విమానం నుంచి ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. ఫిబ్రవరి 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని భారత సంతతికి చెందిన వృద్ధుడు గత సోమవారం తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయర్క్ నుంచి ముంబై చేరుకున్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలోనే వీరిద్దరూ వీల్‌ఛైర్ ప్రయాణికులుగా బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సరిపడా చక్రాల కుర్చీలు అందుబాటులో లేకపోవడంతో వీరికి ఒకటే ఇచ్చారు. అందులో తన భార్యను కూర్చోబెట్టిన అతడు, ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లాడు. విమానం దిగిన ప్రాంతం నుంచి దాదాపు 1.5 కిలోమీటర్లు నడిచిన అతడు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. ఘటనపై ఎయిరిండియా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఇది దురదృష్టకర ఘటన. ఆ రోజు వీల్‌ఛైర్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. చక్రాల కుర్చీని ఏర్పాటు చేసే వరకు ఎదురుచూడాలని మేం ఆ ప్రయాణికుడికి చెప్పాం. కానీ ఆయన తన భార్య వెంటే నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. మృతుడి కుటుంబంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి అవసరమైన సాయం అందిస్తాం' అని ఎయిరిండియా తన ప్రకటనలో వెల్లడించింది.

ఘటనపై ముంబై ఎయిర్‌పోర్టు ప్రతినిధులు స్పందించలేదు. న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్న ఆ విమానంలో 32 మంది వీల్‌ఛైర్ కోసం బుక్ చేసుకున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. గ్రౌండ్ సిబ్బంది వద్ద కేవలం 15 మాత్రమే అందుబాటులో ఉన్నా యని పేర్కొన్నాయి.

## అయోధ్య రామాలయం ప్రతిరోజు గంటసేపు మూసివేత!



**అయోధ్య, ఫిబ్రవరి 16:** అయోధ్యలో రామాలయాన్ని ఈ శుక్రవారం నుంచి ప్రతిరోజు ఒక గంట సేపు మూసి ఉంచనున్నారు. మధ్యాహ్నం వేళ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆ ఆలయ ప్రధాన పూజారి ఈ విషయాన్ని తెలిపారు. జనవరి 22వ తేదీన ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. అయితే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేయలేదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. తెల్లవారుఝామున 4 గంటలకే బాలరాముడికి పూజలు చేస్తారు. కానీ రెండు గంటలు విరామం తీసుకుని ఆరు గంటల నుంచి దర్శనానికి అవకాశం కల్పిస్తారు. రామ్‌లల్లా అయిదేళ్ల బాలుడు అని అన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకోకుండా ఆ చిన్నారి ఉండలేరని, రామ్‌లల్లాకు విశ్రాంతి అవసరమని, మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 1.30 వరకు ఆలయాన్ని మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించినట్లు ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. రామాలయాన్ని తెరవడానికి ముందు టెంటులో ఉన్న సమయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శనం ఉండేది. దాంట్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు బ్రేక్ తీసుకునేవారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీవాద్రా ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరానని, అందువల్ల శుక్రవారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేనంటూ ట్వీట్ చేశారు. కాగా, ప్రియాంక గాంధీ సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర శుక్రవారం సాయంత్రం బీహార్ రాష్ట్రం నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించనుంది. న్యాయ్ యాత్ర యుపిలోకి ప్రవేశించిన తర్వాత చందౌలీలో తన సోదరుడితో ప్రియాంకగాంధీ చేరాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంవల్ల ఇవాళ యాత్రలో పాల్గొనలేనంటూ వెల్లడించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదశ్‌కు చేరుకోవడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యం కారణంగా ఈరోజే నేను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. ఆరోగ్యం కుదు టపడగానే యాత్రలో చేరతాను' అంటూ ట్వీట్ చేశారు. యాత్ర యుపిలో ప్రవేశిస్తున్న సందర్భంగా తన సోదరుడు రాహుల్‌గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభన! ఐటి ట్రిబ్యునల్‌లో అప్పీలుతో మళ్లీ పునరుద్ధరణ

## ఇదంతా ఎన్డీయే కుటక్రోణమేనన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. తమ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభించాయని శుక్రవారం ప్రకటించింది. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమ ఖాతాలను స్తంభింపచేసారని ప్రకటించిన వెనువెంటనే కొద్దిసేపటికే మళ్లీ ఖాతాలను పునరుద్ధరించారు. 'ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ' అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాలను ఆదాయపన్ను శాఖ స్తంభింపచేసిందని చెప్పారు. 'ఖాతాల స్తంభనపై ఆదాయపు పన్నుశాఖ ఢిల్లీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలుచేయడంతో ఖాతాలపై స్తంభనను తొలగించారని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ చెప్పారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీచేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందించింది.కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్‌అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది' అని మాకెన్ తెలిపారు.



## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..11 మంది సజీవ దహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ప్రాంతంలో ఘోరం జరిగింది. అలీపూర్ పెయింట్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన మంటలు చెలరేగగా పదకొండు మంది మృతిచెందారు.మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ మరికొందరి ఆచూకీ లేకపోవడంతో మృతులసంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.అలీపూర్ దయాల్‌పూర్ మార్కెట్‌లో ఓపెయింట్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా అవి చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలకు సైతం వేగంగా వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు.సమాచారం 5గం.లకు సమాచోరాం చేరగా అక్కడికి చేరుకుని 9గం.లలోపు మంటలు అదుపులోకి వచ్చాయి.22 ఫైరింజన్లలో అతికష్టం మీదే అదుపులోకి వచ్చాయని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస: ఇద్దరు మృతి

**ఇంఫాల్, ఫిబ్రవరి 16:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. కుకీ, జో తెగలు అధికంగా ఉండే చురచంద్‌పూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి వందలాది మంది పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు మృతి చెందగా, 25 మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న సాయుధ వ్యక్తులతో సెల్ఫీ దిగిన విడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జిల్లా ఎస్పీ శివానంద్ ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్‌ను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌తో సుమారు 400 మందితో కూడిన సాయుధ గుంపు ఎస్పీ కార్యాలయంపై దాడికి పాల్పడింది. ఆఫీస్‌లోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భద్రతా బలగాలు ఆందోళన కారులపైకి టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలోనే ఇద్దరు మరణించగా, 25 మందికిపైగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. కాగా చురచంద్‌పూర్ కుకీ-జో తెగల ఆధిపత్యం ఉన్న జిల్లా. గతేడాది ప్రారంభమైన జాతి ఘర్షణల వల్ల ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతం ఇదే కావడం విశేషం.

# బంగారు తెలంగాణలో అంతా బాగుందనుకున్నా.. ఇన్ని సమస్యలా?

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రశ్నలపై మంత్రి కోమటిరెడ్డి అపహాస్యం

### జీరో అవర్‌లో పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ నిర్మించారని ఇక మేం ఏదో సాఫీగా చిన్నాచితక పనులు చేసుకుంటే సరిఅనుకున్నాం కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే అనేక సమస్యలు ఉటంకిస్తూ గత పాలన డొల్లతనం వెల్లడిస్తున్నారని జీరో అవర్ సందర్భంగా రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభ్యుల సమస్యలకు సమాధానం ఇస్తూ అపహాస్యం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఏడవరోజు శుక్రవారం జీరో అవర్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రారం భించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్చ జరపాలనీ, రాష్ట్రప్రభుత్వం సిబిఐ విచారణకు కేంద్రానికి లేఖరాయాలని బిజెపి వాయిదా తీర్మానం ఇచ్చింది. సభలో బిసి కుల గణన పై ప్రభుత్వం తీర్మానం పెట్టడంతో పాటు నీటిపారుదలశాఖపై శ్వేత పత్రం విడుదల చేసే అంశం ఉండటంతో ఒంటి గంట వరకు జీరో అవర్‌ను కొనసాగించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ తొలుత మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి రిజార్వయర్‌ను పూర్తి చేస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలో సాగునీరు తాగు నీరు సమస్య తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనిర్మించారు వాటిని పంపిణీ చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళనిర్మాణం కోసం ఎస్సీ అసైన్డ్‌భూములు లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే మానేరు గంగుల కమలాకర్ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు కేటాయింపులు నిలిపివేయవద్దని కోరగా దీనికి రోడ్డుట్రాన్స్‌పోర్టు సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి వెంకటరెడ్డి వారించి ఆయన సమాధానం ఇస్తూ మానేరు రివర్‌ఫ్రంట్ నిర్మాణం సందర్భంగా జరిపిన ప్రేళ్ళులలో సదాశివపల్లె, హౌజింగ్ బోర్డులో పలు ఇళ్ళు ధ్వంసమైనాయని, ఇతర రకాల ఫిర్యాదులు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపి దానిని కొనసాగించే విషయంలో నిర్ణయం తీసుకొంటారని వివరించారు. గడ్డం వివేక్ మాట్లాడుతూ పత్తి సేకరణకు సిసిఐ వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని దీనితో ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్ యార్డుల ముందు ట్రాఫిక్‌జామ్ కూడా ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు నీళ్ళు రావడంలేదని విశాఖ చారిటేబుల్ ట్రస్టు ద్వారానైనా బోర్లు వేయిద్దామని గతంలో భావించామని అయితే బోర్లు బావులు తవ్వకూడదని గత ప్రభుత్వం కఠినచట్టాలు చేసిందని వాటిని సవరించి వేసవి దాహార్తి తీర్చడానికి బోర్ వెల్ వేసే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. చెన్నూరు నియోజకవర్గంలో మిషన్ భగీరథ పూర్తిగాఫెయిల్ అయిందని మురికి, వాసనపట్టిన నీరు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్ కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ ఫ్లైవోవర్ నిర్మాణం పనులు వేగం పెంచాలని అదేవిధంగా వరంగల్‌వైపు రోడ్డును త్వరగా పునరుద్దణ చేయాలని కోరారు.


మంత్రి కోమటిరెడ్డి

చొప్పదండి ఎమ్మెల్యే మెతుకు సత్యం లెదర్‌పార్క్ ఏర్పాటు చేయాలని నారాయణపూర్ రిజర్వాయర్ కుడి ఎడుమ కాలువ పనులు లైనింగ్ చేయాలని, కొండగట్టు నల్లగొండ గ్రామాల్లోని దేవాలయాను అభివృద్ధి చేయాలని కోరారు. గంగాధరకు డిగ్రీ కళాశాల ఇవ్వాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పేరులోనే ఉంది కానీ నాగర్‌కర్నూల్ దాటి నీరు కల్వకుర్తికి చేరడంలేదని 178 కోట్లు అప్పుతెచ్చి కట్టినారు కానీ ఒక వ్యక్తికి టేకుచెట్లు తొలగించేందుకు ఆశించిన ఐదలక్షల నష్టపరిహారం ఇవ్వడానికి విముఖత చూపుతూ ప్రాజెక్టును నిలిపివేయడంతో కల్వకుర్తికి నీరు చేరడంలేదని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎలకుర్తికు 2016లో కేంద్ర మంత్రి మనోహర్ పారేకర్ చేత మంజూరైన సైనిక పాఠశాలను సికిందరాబాద్‌కు తరలించవద్దని దేశంలో 100 కొత్త సైనిక పాఠశాలు కేంద్రం మంజూరు చేసిందని వాటిలో కొత్తగా మరో నాలుగు తెచ్చుకోవాలని స్థలమార్పు వద్దని సూచించారు. కాకతీయుల తోరణం, చార్మినార్‌ను రాష్ట్ర అధికార చిహ్నాంను తొలగించడం సరికాదని అన్నారు. మంత్రి వెంకటరెడ్డి కడియం శ్రీహరికి సమాధానం ఇస్తూ ఇన్ని రోజులు అధికారంలో ఉండి మీ స్నేహపార్టీ నుంచి ఎందుకు ఆ పాఠశాలను ప్రారంభించు కోలేపోయారని ఎదురు ప్రస్నవేశారు. రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనతం సింగరేణిలో ఇవ్వాలని కోరారు. సిరిసిల్ల జోన్ నుంచి మెదక్‌ను తొలగించాలని సునీతా లక్ష్మారెడ్డి సూచించారు.

# మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**మంథని - ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ జడ్పీచైర్‌పర్సన్ పుట్ట మధు సతీమణి పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసంపైన శుక్రవారం ఆర్డీవో హనుమనాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి అను కూలంగా 9 మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తటంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ఆర్డీవో హనుమనాయక్ ప్రకటిం చారు. దీనితో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పుట్ట శైలజ, వైస్ చైర్మన్‌గా ఆరెపల్లి కుమార్‌లు తమ పదవులను కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో మంథని మున్సిపాలిటిలోని ఏడుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఈనెల 1న కలెక్టర్‌కు మంథని మున్సిపల్‌కు చెందిన 9మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపైన నోటీసు ఇవ్వగా దీనిపైన ఈనెల 16న అవిశ్వాసంపైన ప్రత్యే సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.


అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చేతులెత్తిన కౌన్సిలర్లు

# సమగ్ర కుల గణనకు అసెంబ్లీ ఆమోదం

## చరిత్రాత్మకం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** సమగ్ర కుల గణన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కుల గణన తీర్మానానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనీ, జిత్నా హిస్సేదారి ఉత్నా భాగీదారి అని రాహుల్ గాంధీ పిలుపును అనుగుణంగా రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం, ఆ తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో తన జన్మ ధన్యమైందన్నారు. ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం డోర్ టూ డోర్ సమగ్ర కుల గణన చేపట్టిందనీ, దీంతో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. మనిషి జబ్బును తెలుసుకోవడానికి ఏ రకంగా ఐతే ఎక్స్‌రే ఉపయోగపడుతుందో సమగ్ర కుల గణన సైతం కులాల స్థితి గతులను తెలియజెప్పుతుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన తరగతుల సామాజిక విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో వెనుకబాటుకు గురవుతుండటంతో పాటు సరైన న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా డోర్ టూ డోర్ సమగ్ర కుల గణనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనిఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఉన్నతవిద్యతో ఉజ్వల భవిష్యత్తు

## కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి సీతక్క


శుక్రవారం కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఏ రంగంలోనైనా రాణించాలంటే ఉన్నతమైన విద్య, పరిజ్ఞానంతోనే సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. భౌరం పేటలోని కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల గావించారు. ఈ సందర్భంగా హైదరాబాద్, విజయవాడ క్యాంపస్‌లలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో మొదటి విడతగా నిర్వహించిన కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలను మంత్రి విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవడం ద్వారా మంచి స్థానాలను అందుకో గలరన్నారు. మెరుగైన విద్య ద్వారనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేను విద్యార్థినే అని, అదివాసి బిడ్డను అయిన నేను ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కోన్నప్పటికి చదువు మాత్రమే నిలబట్టేగలదు అనే సంకల్పంతో ఎల్ఎల్‌బి పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటిలో ఎల్ఎల్ఎం చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, ఉద్యోగాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి భద్రత, స్వయం శక్తి వంటి అంశాలపై ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటిలో మౌళికవసతులు, పరిశోధన కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంతృప్తిని వ్యక్తం చేసి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే తుది విడత ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. కెఎల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ కార్యదర్శ కోనేరు కాంచనలత మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేసే విధంగా తమ విద్యా విధానం ఉంటుందని, విద్యార్థులు ఆశించిన విధంగా వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటి వైస్‌చాన్సిలర్ డా.ఎస్.వెంకట్రామ్, అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాగ్ నివేదికపై కెసిఆర్, మాజీ మంత్రులు సమాధానం చెప్పాలి

## మంత్రి జూపల్లి డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వేలాది కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగం జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ఇందుకు కాగ్ నివేదిక నిదర్శ నమని పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు వాస్తవమని తేలాయన్నారు. కాగ్ రిపోర్టుపై మాజీ సీఎం కేసీఆర్ అప్పటి మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ, ఇసుక తవ్వకాలు, నిధుల దుర్వినియోగం, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు ఇలా అన్నింటిపై విచారణ జరిపిస్తామని తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలబోమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో అవకతవకలను కాగ్ ఎత్తి చూపిందనీ, ప్రాజెక్టు లక్ష్యాన్ని చేరుకోకపోగా ఖజానాపై పెనుభారం మోపిందని విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకంలో ఇప్పటికే ఏసీబీ విచారణ కొనసాగుతోందనీ, ఈ పథకంలో వందల కోట్ల రూపాలయ అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదిక బహిర్గతం చేసిందన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలు విస్తుపోయేలా ఉన్నాయన్నారు. బైక్‌లు, కార్లు, అంబులెన్స్‌లు, ఆటోల్లో గొర్రెలను తరలించినట్లు కాగన నివేదికలో పేర్కొందనీ, ఒకే ట్రిప్‌లో 126 గొర్రెలను బైక్‌పై తరలించినట్లు, ఒకే ట్రిప్పులో 84 గొర్రెల రవాణాకు అంబులెన్స్‌లను వినియోగించినట్లు ఇలా ఎన్నో విషయాలను కాగ్ గుర్తించిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు మాట్లాడుతుందని ప్రజలు విశ్వసించారనీ, దీంతో ప్రజల్లో విశ్వసనీయత పెరిగిందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు బుద్ధి తెచ్చుకోవాలనీ, లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి హెచ్చరించారు.

# వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

## అగ్రికల్చరల్ వర్సిటీలో అగ్రిటెక్-24 ప్రదర్శనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్శిటిలో శు క్రవారం కాన్ఫడ రేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ సహకారంతో నాలుగవసారి ఏర్పాటు చేసిన అగ్రిటెక్ సౌత్ 2024 ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులకు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే విధంగా శాస్త్ర వేత్తలు, అధికారులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో కారె న్ల్ యూనివర్శిటి ప్రొఫెసర్ రోని కొఫ్మన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్శిటి ఇంఛార్జి విసి రఘు నందన్‌రావు, సిఐఐ చైర్మన్ సి.శేఖర్ రెడ్డి, కోరమాండల్ ఫెర్టిలైజర్ తెలంగాణ జిఎం సుబ్బారెడ్డి, డా.బి.గోపి డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఉద్యావన శాఖ డా.ప్రవీణ్ రావు, చైర్మన్ స్టింగ్ కమిటి అనిల్ కుమార్, మాజీ చైర్మన్ సిఐఐ సౌత్ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కులగణనపై అసెంబ్లీ ఆమోదం.. సిఎంకు ధన్యవాదాలు

## బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక, ఆర్థిక, కులసర్వే (గణన) నిమిత్తం ప్రవేశపెట్టిన ప్రభుత్వ తీర్మానంను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని బలహీనవర్గాలు తమ జీవితాలలో సమున్నతంగా ఎదిగే లక్ష్యసాధనకు ఇదొక శుభారంభంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బిసిలు దశాబ్దాలుగా ఇంటింటికెళ్లి తమ లెక్కలుతీసి జనాభా ప్రాతిపదిక తమకు వాటా కల్పించాలని చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరబోతున్నదని, ఇది చారిత్రిక ఘట్టానికి శ్రీకారమని వకుళాభరణం అన్నారు. కులసర్వే త్వరితగతిన పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బిసిల చిరకాల డిమాండ్లన్నీ క్రమంగా నెరవేరాలని డా. కృష్ణమోహన్‌రావు ఆకాంక్షించారు. బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ తీర్మానంను ప్రవేశపెట్టడం, అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షదాయకమన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రధాకర్‌కు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి కృతజ్ఞతాభినం దనలు తెలిపిన వారిలో డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి తదితరులు ఉన్నారు.


అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న పొన్నం ప్రభాకర్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బుర్రా వెంకటేశం తదితర ప్రముఖులు

# కార్మిక, రైతువ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర కార్మికులు, రైతులు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జరిగిన భారీ బహిరంగసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, 4 కోడ్‌లను రద్దు చేయాలని ఇప్పటికే దేశంలో 26 సార్లు పెద్ద ఎత్తున నిరసన సభలు, సమావేశాలు, ధర్నాలు, ప్రదర్శనలు చేయటం జరిగిందని, అయినా ప్రభుత్వం తన విధానాలను కొనసాగిస్తూనే ఉందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై వారి జీవితాలపై తీవ్రమైన దెబ్బ తీసేందుకు రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి రైతులపై బలవంతంగా రుద్దటంతో రైతులు రోడ్డునపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ ఆర్.డి.చంనరదశేఖర్, ఏఐటియుసి నాయకులు ఎం.నర్సింహ, సిఐటియు ఎం వెంకటేష్, సీపీఎం నాయకులు ఎస్.వీరయ్య, న్యూడెమోక్రసీ నేత కే.గోవర్ధన్, టీడీపీ మాజీ శాసన సభ్యులు కాట్రగడ్డ ప్రసూన, ఐఎఫ్‌టియు నాయకురాలు ఎస్.ఎల్.పద్మ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.


ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# జాతీయ గ్రామీణ బ్యాంకును తక్షణమే ఏర్పాటు చేయాలి

## ఎపి, టిఎస్ రాష్ట్రాల రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న గ్రామీణ బ్యాంకు లన్నీ కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటుచేయాలన్న పార్లమెంట్ కమిటీల సిఫారసును వెంటనే అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్స్ రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రవికాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 43 గ్రామీణ బ్యాంకులు 22000కు పైగా శాఖలతో 40 కోట్ల మంది ఖాతాదార్లకు బ్యాంకింగ్ సదుపాయాలు కల్పిస్తూ అందరి మన్ననలూ పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ బ్యాంకుల్లో 30వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయకుండా 15వేలకు పైగా ఉన్న తాత్కాలిక ఉద్యోగుల్ని క్రమబద్దీకరించకుండా పని భారాన్ని పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిం చారు. గ్రామీణ బ్యాంకులపై నియంతృత్వ పెత్తనాన్ని సాగిస్తున్న వాణిజ్యబ్యాంకుల యాజ మాన్యం నుండి వీటిని విముక్తం చేయాలని కోరారు. సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ కోర్టుల తీర్పులను అనుసరించి గ్రామీన బ్యాంకు ఉద్యోగులకు వాణిజ్య బ్యాంకు ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలు, సర్వీస్ రూల్స్, ప్రమోషన్స్ వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షనమే పరిష్కరించాలని, లేనిపక్షం ఈనెల 23వ తేదీ దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మె చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల సిబ్బంది సమస్యలపై ఇదే నిర్లక్ష్యం కొనసాగిస్తే మార్చి 27, 28 తేదీలలో లక్షమంది సిబ్బందితో సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే.భిక్షమయ్య, జయరాములు, సత్యపాల్ రెడ్డి మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న అసోసియేషన్ నాయకులు

# ధరణి, ఇళ్ల సమస్యలే ఎక్కువ

## ప్రజావాణికి 1,364 దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజల్లో సానుకూల స్పందన వస్తుంది. హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రతిమంగళ, శుక్రవారాల్లో జరుగుతున్న ప్రజావాణికి అనూహ్యమైన ఆదరణ లభిస్తుంది. తమ సమస్యలు చెప్పుకోవడానికి అన్ని జిల్లాల నుంచి జనాలు వస్తుందడగా అధికారులు కూడా అదేస్థాయిలో స్పందిస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. గ్రీవెన్స్‌ను అడ్రస్ చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ స్పందనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఓచిన్నారి గుండెసమస్య రాగా, ప్రజావాణికి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న దివ్యా దేవరాజన్ వెంటనే ఓకార్పొరేట్ ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి సర్జరీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారం జరిగిన ప్రజావాణిలో 1,364 అప్లికేషనున్ల వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ధరిణి సమస్యలతోపాటు పేదలకు ఇళ్లు అందలేదనే అంశాలే ఎక్కువగా వచ్చాయని తెలిపారు. జీవో 46 సమస్యను పరిష్కరించాలని కొంతమంది నిరుద్యోగులు కోరారు.

# యాసంగి పంట క్వింటాల్‌కు ఐదు వందలు ఇవ్వాలి

## డిసెంబర్ నాటికి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** అధికారం కోసమే కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, ఐదు సంవత్సరాల కాలంలో ఏం ఒరుగబెట్టాడని పాదయాత్ర నిర్వహించారని రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు వందల కోట్ల ఆస్తి తనకు ఎక్కడ ఉందో బండి సంజయ్ పత్రాలు తెస్తే సంతకం పెడుతానని, ఇంకెన్నీ రోజులు ప్రజల మనోభావాలతో ఆడుకుంటావని మండిపడ్డారు. కెసిఆర్, కెటిఆర్‌లపై కరీంనగర్ ఎంపి బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు చేయడం, సోయి లేని మాటలు మాట్లా డడం పద్ధతి కాదన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను తాను ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బండి సంజయ్ ఎంపి అయ్యాక ఐఐఐటి కోసం నోరు కూడ మెదపడం లేదని విమర్శించారు. తనకు బోయినపల్లి మండలం నర్సింగపూర్‌లో 20 ఎకరాల భూమి ఉందని బండి సంజయ్ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశాడని ఆ భూమి నా సతీమణి మాధవి పేరుపై ఉందన్నారు. సిఎం హోదాలో రేవంత్ రెడ్డి మాటలు సరికాదని యాసంగి పంటకు ఐదు వందల బోనస్ ఇస్తున్నారో లేదో అసెంబ్లీలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ హయంలో కానిస్టేబుల్, స్టాఫ్‌నర్స్, గురుకుల ఉపాధ్యాయుల పరీక్షలు నిర్వహించి కోర్టు కేసుల ద్వారా నియామకాలు నిలిచిపోతే 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. డిసెంబర్ చివరి నాటికి ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, అక్కరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

# దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



ఆధ్యాత్మిక గ్రంథాలను ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై, చిత్రంలో పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ, బండి పార్థసారథిరెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ జానకి తదితరులు

హైదరాబాద్ (సరూర్‌నగర్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనీ అందుకు దైవ ఆశీర్వాదం కూడా ఉండాలని గవర్నర్ తమిళిసై ఆకాంక్షించారు. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన శ్రీ దత్తసిద్ధాంత ఆదికర్త, పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలు శ్రీ ఆదిత్య హృదయం, రహస్య తత్త్వార్థ బోధల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబా పీఠాన్ని సందర్శించిన గవర్నర్ ఆధ్యాత్మిక గ్రంథాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమనీ అయితే అందుకు తన బోధనల ద్వారా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆధ్యాత్మిక సేవలు అందించడమే కాకుండా మూగ జీవాల సేవ చేస్తున్న స్వామీజీ స్ఫూర్తిప్రదాత అని ఆమె అన్నారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఆధ్యాత్మిక గ్రంథాలను రచించడం హర్షణీయమన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక సేవలను కొనసాగించాలని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు, టిటిడి బోర్డు మాజీ ధర్మకర్త డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ కోర్‌కమిటీ సభ్యుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ, ఐఎఎస్ జానకీ ఆర్ కొండపిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ మాసపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా కోడూరు శ్రీనివాసరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ మాసపత్రిక కార్యనిర్వాహక సంపాదకులుగా సీనియర్ జర్నలిస్టు కోడూరి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం హనుమంత రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నియామకం తక్షణం అమలులోకి వస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

తెలంగాణ మాసపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా నియమితులైన శ్రీనివాస్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారు.

గడచిన 20 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో ఉన్నారు. తనను ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా నియమించిన సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని కలిసి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. సిఎం నమ్మకం మేరకు తెలంగాణ మాస పత్రికలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రచారం కల్పిస్తామని తెలిపారు.




# మార్కెట్లోకి ఎల్ఐసి కొత్త పథకం అమృతబాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఎల్ఐసి పిల్లల కోసం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. శుక్రవారం దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అమృతబాల్ పేరుతో మార్కెట్‌లో విడుదల చేసిన ఈ కొత్త పథకం ద్వారా పిల్లలకు వ్యక్తిగత, పొదుపు, జీవిత బీమా ఉంటుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో ఎల్ఐసి వీటి వివరాలను వెల్లడించింది.

ముఖ్యంగా పిల్లఉన్నత విద్య, ఇతర అవసరాలను తీర్చడానికి తగిన కార్పస్‌ని కలిగి ఉండేలా ప్రణాళిక ప్రత్యేకంగా రూపొందించబడింది. ఇది ప్రారంభమైనప్పటి నుండి పాలసీ టర్మ్ ముగిసే వరకూ పాలసీ అమలులో ఉన్న ప్రతీ పాలసి సంవత్సరం చివరిలో 80 రూపాయల చొప్పున గ్యారెంటెడ్ జోడింపు ద్వారా కొర్పస్‌ను చేరేందుకు సులభతరం చేస్తుంది.

ఈ పథకం ప్రవేశానికి కనీస వయస్సు అంటూ ఏమీ లేదు. పుట్టినప్పటి నుండి చేయవచ్చు. అలాగే ప్రవేశానికి గరిష్ట వయస్సు 13 సంవత్సరాలుగా ఉంది. మెచ్యూరిటీలో కనీస వయసు 18 సంవత్సరాలు, గరిష్ట వయస్సు 25 సంవత్సరాలుగా పేర్కొంది. 5, 6 లేక 7 సంవత్సరాల స్వల్ప ప్రీమియం చెల్లింపు వ్యవధి అందుబాటులో ఉంది.

పరిమిత ప్రీమియం చెల్లింపు కోసం కనీస పాలసీ వ్యవధి 10 సంవత్సరాలు మరియు సింగిల్ ప్రీమియం చెల్లింపు 5 సంవత్సరాలుగా ఉంది. కనీస హామీ మొత్తం 2 లక్షల రూపాయలు, గరిష్ట బేసిక్ సమ్ అష్యూర్డ్ కోసం ఎటువంటి పరిమితి లేదు.

# జ్యుయెలరీ దుకాణంలో దోపిడీ కేసు.. నిందితుల అరెస్టు

హైదరాబాద్ (సైదాబాద్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఛాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్బర్‌బాగ్‌లోని కిస్వత్ జ్యువెల్లరీస్‌లో ఈ నెల 14వ తేదిన మధ్యాహ్నం జరిగిన రాబరి కేసును పోలీసులు చేధించారు. రాబరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.24లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి జానకి ధరావత్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొంపల్లికి చెందిన నజీమ్ కటాడియా(36) కొద్ది రోజుల క్రితం అక్బర్‌బాగ్‌లో ఒక కస్టమర్‌ను దించి వెళ్లే క్రమంలో కిస్వత్ జ్యూవెలరీ దుకాణాన్ని, దుకాణంలో లోపల కౌంటర్ వద్ద ఒకే వ్యక్తి ఉండడాన్ని గమనించాడు. అనంతరం కిస్వత్ జ్యూవెల్లరీలో దొంగతనం చేద్దామని జీడిమెట్లకు చెందిన ర్యాపిడో డ్రైవర్లు షౌకత్ రైనీ(19), వారిస్(18)లకు చెప్పడంతో వారు కూడా అంగీకరించారు. అనంతరం ముగ్గురు కలిసి దుకాణం వద్దకు వచ్చి పరిసరాలను గమనించారు. వారిస్ కస్టమర్ వలె నటించాలని, షౌకత్‌ను బైక్‌ను నడపాలని నజీమ్ కటాడియా సూచించాడు. దుకాణంలో చోరీ చేయడానికి ఈ నెల 13వ తేదీన నజీమ్ కటాడియా ఒక కత్తిని తీసుకుని రైని, వారిస్‌లతో కలసి దుకాణం వద్దకు వచ్చాడు.



వివరాలు వెల్లడిస్తున్న సౌత్‌ఈస్ట్ జోన్ డిసిపి జానకి ధరావత్

అయితే అ సమయంలో దుకాణంలో ముగ్గురు వ్యక్తులు ఉండడంతో చోరీ చేయడానికి వీలుకాక చాలా సేపు అక్కడే వేచి ఉండి వెళ్లిపోయారు. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 1.20 గంటల సమయంలో దుకాణం వద్దకు తిరిగి వచ్చి దోపిడికి పాల్పడ్డారు. రాబరీ సంఘటన అనంతరం సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను పట్టుకునే పనిలో పడ్డారు. దుకాణం వద్ద సిసి పుటేజిలను పరిశీలించారు. నిందితులు ముగ్గురు ఒక ద్విచక్రవాహనం, ఒక కిరాయి అటోలో దుకాణం వద్దకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దుకాణంలో దోపిడి చేసిన తర్వాత ద్విచక్రవాహనాన్ని మలక్‌పేటలోనే పార్క్ చేసి ముగ్గురు మూడు ఆటోలను కిరాయికి తీసుకుని అక్కడ నుంచి నేరుగా కటాడియా ఇంటికి చేరుకున్నారు. అబిడ్స్‌లో పార్క్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలను, మలక్‌పేటలో పార్క్ చేసిన ఒక ద్విచక్రవాహనాన్ని దోపిడికి పాల్పడిన రోజు సాయంత్రమే రాపిడో కారులో వచ్చి తిరిగి తీసుకుని కటాడియా ఇంటికి వెళ్లారు. ఈ నెల 15వ తేదీన సిసి పుటేజిల అధారంగా నిందితుల వాహనాలను పోలీసులు గుర్తించారు. లోతుగా దర్యాప్తు జరిపి నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి 330.84 గ్రాముల బంగారు అభరణాలు, 124.19 గ్రాముల సిల్వర్ అభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు, రెండు సెల్‌ఫోన్లు, రెండు మాస్కులను స్వాధీనం చేసుకున్నారు.

# డబుల్ బెడ్ ఇళ్ల లక్ష్యంలో విఫలం

## 50శాతం చేరలేదు.. రూ. 3983కోట్లు వృధా

## గొర్రెల పథకంలో అవినీతి.. ఇపిఎఫ్ చెల్లింపుల్లో జాప్యం

## తూర్పారబట్టిన 'కాగ్'

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: పేదలకు సామాజిక హోదా కల్పనలో నిర్లక్ష్యం చూపారని పలు వైఫల్యాలను కాగ్ ఎత్తిచూపింది. రాష్ట్ర ప్రభుత్వపు తొమ్మిది శాఖల్లో నియమాల పాటింపుపై నిర్లక్షాన్ని కాగ్ ఎండగట్టింది. రెండు పడక గదుల ఇండ్ల పథకంలో లోపాలను వెలికితీసింది. ఈ పథకం ఆర్థిక నిర్వహనలో లోటుపాట్లు ఉన్నాయని పేర్కొంది. తీసుకున్న రుణాలను వృధాగా ఉంచడంతో నిధులను ఇతర పథకాలకు మళ్లించినట్లు తెలిపింది. ఆరేళ్లయినా రాష్ట్రంలో అనుకున్న లక్ష్యంలో 50శాతం చేరలేదని, లబ్దిదారులను గుర్తించడంలో వైఫల్యంతో పూర్తయిన ఇండ్లలో 96శాతం 36నెలలుగా స్వాధీనం చేయకుండా నిరర్థకంగా ఉన్నాయని పేర్కొంది. దీంతో రూ. 3983 కోట్లు వృధా అయినట్లు కాగ్ వెల్లడించింది. నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల అందజేత లక్ష్యం నెరవేరలేదని పేర్కొంది.

గొర్రెల పెంపకం అభివృద్ధి పథకంలో 7 జిల్లాల్లో శాంపిల్ సేర్వ చేయగా, రూ. 253కోట్ల అనుమానిత మోసాలు గుర్తించినట్లు కాగ్ తెలిపింది. నకిలీ ఇన్వాయిసులతో రూ. 68కోట్లు, నకిలీ రవాణా వాహనాలతో రూ. 27కోట్లు, ట్రాక్టర్లలో రెండు కంటే ఎక్కువ గొర్రెల యూనిట్లు రవాణా చేసినట్లుగా చూపి రూ. 17కోట్లు, భారీ గూడ్స్ వాహనాలలో ఆరు కంటే ఎక్కువ యూనిట్లను రవాణా చేసినట్లుగా చూపినవాటిలో రూ. 46కోట్లు, నకిలీ ట్యాగులతో రూ. 92కోట్లు కొట్టేశారని గుర్తించింది.

రైతుల సామూహిక జీవిత బీమా పథకం కింద బీమా సంస్థకు చెల్లించే బీమా ప్రీమియంపై వస్తు సేవల పన్ను మినహాయింపులో వైఫల్యంతో రూ. 445కోట్లు అదనపు వ్యయం జరిగిందని తెలిపింది. వక్ఫ్ బోర్డు అసంబద్ధ ప్రణాళికతో ప్రభుత్వ ఆదేశాల రాహిత్యంతో కలిపి రూ. 10.30కోట్లతో నిర్మించిన భవనం పూర్తయి ఏడేళ్లయినా వినియోగించుకోలేదని పేర్కొంది. మురుగునీటి శుద్ధి కేంద్రాలను పూరినత చేయడంలో విపరీతమైన జాప్యం చేస్తున్నారని కాగ్ మండిపడింది. భూబదలాయింపు, సేకరణలో జాప్యం, జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ నుంచి అనుమతి రాకపోవడంతో 12సంవత్సరాలు గడిచినప్పటికీ సూర్యాపేట మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి కేంద్రాలు పూర్తి కాలేదని పేర్కొంది. దీంతో రూ. 52.33కోట్లు వృధా అయ్యాయని వెల్లడించింది. ఉద్యోగుల ఇపిఎఫ్ చందాలను ఆలస్యంగా జమ చేయడంతో నష్టపరిహారాలు, వడ్డీ మీద రూ. 5.81కోట్ల అనివార్య వ్యయం జరిగిందని తెలిపింది. చేసిన పనులకు రెండు విభిన్న పుస్కతాలతో రెండుసార్లు బిల్లుల చెల్లింపులతో రూ. 32లక్షల మోసం జరిగిందని పేర్కొంది. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజర్ వ్యవస్థను అమలు చేసిన ఫలితంగా రూ. 28కోట్లు నిరర్ధక వ్యయమైందని కాగ్ తెలిపింది. ప్రభుత్వ ప్రకటనల్లో ఆయా శాఖల విపలంతో రూ. 1.84కోట్ల మోసం జరిగిందని గుర్తించారు. బాసరవద్ద సివిల్ పనులు చేయడంలో వైఫల్యంతో ర. 0.73కోట్ల పరికరాలు నిరుపయోగమయ్యాయి.

# 'మల్లన్నసాగర్'పై వేలాడుతున్న భూకంప జలఖడ్గం

## భూపొరల్లో నిటారుగా పగుళ్లు ఉన్నట్లు ఎన్‌జిఆర్ఐ ప్రాథమిక అధ్యయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పేకమేడలా కుంగిపోయి తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే ఐరావతంగా మారింది. ఇక మల్లన్నసాగర్ కఠంపై భూకంప జలఖడ్గం వేలాడుతోందని ఎన్‌జిఆర్ఐ అధ్యయనంను కాగ్ వెల్లడించింది. కొమరవెల్లి మన్నసాగర్ 50టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిని అతి పెద్ద రిజర్వాయరు. రూ.6126.80 కోట్లతో మల్లన్నసాగర్ నిర్మించారు. ఇంత పెద్ద భారీ నీటి సామర్థ్యం కలిగిన జలాశయం ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం కనీసం అక్కడ భూమిభౌతిక స్థితి గురించి అధ్యయనం చేయకుండా దున్నపోతు ఈనిందంటే దొడ్లో కట్టేయ్ అనే చందంగా వ్యవహరించింది. రిజర్వాయర్ నిర్మించిన ప్రదేశంలో డీప్‌సీటెడ్ వెర్టికలల్ ఫాల్ట్ ఉందని నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ) ప్రాథమిక అధ్యయనం లో వెల్లడించింది. మల్లన్నసాగర్ జలాశయం 17,600 ఎకరాలలో రూ7400 కోట్లతో నిర్మించారు. 10.5 కిలోమీటర్ల పొడవైన గుట్టలను ఇరువైపుల కలుపుతూ 22.6 కి.మి నిడివితో కట్టతో ఈ జలాశయం నిర్మించారు. కట్టనిర్మాణం ప్లస్ 557 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పది టిఎంసిలకు ఒక టైర్ (అంతస్తు)చొప్పున ఐదు అంచెలుగా దీనిని నిర్మించారు. బండ్‌లెవల్ 562 మి ఉంది. జలాశయం పరివాహక ప్రాంతం 75చదరపు కిలోమీటర్లు వుంటుంది. ఈ జలాశయంలో ఎనిమిది గ్రామాలు ముంపుకు గురైనాయి. ఇందులో మూడు పాక్షికంగా మరో ఐదు పూర్తిగా రెవెన్యూ గ్రామాలు ముంపుకు గురైనాయి. జలాశయం ప్రోటోకాల్ పరీక్షలు నిర్మాణనాణ్యత, ఇనుపఫిల్లర్లు, మెటల్‌ఫ్లిల్లరున రాతికట్టడాలు మొదలైన అంశాలను ఐఐటి హైదరాబాద్, ఓయుప్రొఫెసర్ల ఎక్స్‌పర్ట్ కమిటీ విశ్రాంత ఇంజనీర్అధికారులతో అధ్యయనం చేసి ధృవీకరించారు. జలాశయంలో ఒకే సారి నీటి నింపకుండా విడుతల వారిగా క్రమపద్ధతిలో ఎత్తయిన మట్టికట్టలు ఏమేరకు పనిచేస్తున్నడఓ తెలుసుకోవడం కోసం పరీక్షలు నిర్వహించబడ్డాయి. కానీ ప్రాజెక్టు భూకంపం వస్తే తట్టుకుంటుందా అనే విషయంలో ఎన్‌జిఆర్ఐ ప్రాథమిక అధ్యయనం పరిగణతీసుకొని లోతైన అధ్యయనం చేయలేదు. ఎత్తైన ప్రాంతంలో ఈ జలాశయం ఉండటంతో ఏదైనా భూకంప వంటిది వస్తే దాని చుట్టు వున్న సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి రాజన్న సిరిసిల్ల, జనగాం, నల్లగొండ జిల్లాల ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుంది.కాగ్ నివేదికలో ఎన్‌జిఆర్ఐ ప్రాథమిక అధ్యయనంలో జలాశయం కింద భూమి లోతుల్లో నిటారుగా పగుళ్ళు ఉన్నట్లు తెలడంతో దినదినగండం నూరేళ్ళ ఆయుశ్శులా మల్లన్నసాగర్ పరివాహక ప్రాంతం మారిందని అభద్రత ఏర్పడుతోన్నది.

# యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేయండి

## డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16: యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి నిర్దేశించుకున్న గడువు నాటికి 1600 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని డిప్యూటీ సిఎం కార్యాలయంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనుల పురోగతిపై పూర్తి స్థాయిలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం స్టేజీ-1లోని రెండు యూనిట్లు, స్టేజీ-2లో నిర్మాణం అవుతున్న మూడు యూనిట్ల పురోగతి పనుల గురించి ఆరా తీశారు.

స్టేజీ-1లో నిర్మాణం అవుతున్న రెండు యూనిట్లకు సంబంధించి ఏలాంటి అవాంతరాలు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బొగ్గు రవాణాకు సంబంధించి రైల్వే పనులను కూడా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు 75శాతం రైల్వేపనులు పూర్తయ్యాయని మిగతా 25శాతం పనులు పూర్తి కావడానికి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు జెన్‌కో అధికారులు డిప్యూటీ సిఎంకు వివరించారు. గత మూడు సంవత్సరాలుగా జరిగిన పనుల పురోగతి గురించి జెన్‌కో అధికారులు సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పర్యావరణ అనుమతులు వచ్చిన తర్వాత చేపట్టబోయే పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్ణీత కాలంలో పూర్తి చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని జెన్‌కో అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇందన ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, టిఎస్‌పిడిసిఎల్‌సి ఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, డిప్యూటీ సిఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, జెన్‌కో డైరెక్టర్లు సచ్చిదానందం, అజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టులో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు భారీ ఊరట

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16: మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు నాంపల్లి కోర్టులో భారీ ఊరట లభించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌ను శ్రీనివాస్‌గౌడ్ టాంపరింగ్ చేసినట్లు దాఖలైన పిటీషన్‌ను శుక్రవారం నాంపల్లి కోర్టు కొట్టేసింది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌ను శ్రీనివాస్‌గౌడ్ టాంపరింగ్ చేశారని రాఘవేందర్ రాజు అనే వ్యక్తి నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై చాలాకాలంగా వాదనలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. శుక్రవారం ఈ పిటిషన్‌ను నాంపల్లి హైకోర్టు డిస్మిస్ చేసింది.

## లోక్‌సభ ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని దీని కోసం బూత్‌లెవల్ ఏజెంట్లతో సమన్వయం తో ఉండాలని ఏఐసిసి కార్యదర్శి టిపిసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో డిసిసి, సిసిసి అధ్యక్షలతో ఆమె సమావేశం అయినారు.

ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణలో లౌకికశక్తులు కాంగ్రెస్ గెలుపుకు ఒక్కటిగా ముందుకు వస్తున్నారని 17కు 16 లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలని ఆమె దిశానిర్దేశనం చేశారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు




హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఎస్‌బిఐ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టింది. దీనికి సంబంధించి శుక్రవారం వివిధ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలను అమలు చేసింది. ఎండి వినయ్ ఎం టోన్సే తన పర్యటనలో భాగంగా శుక్రవారం వివిధ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా గూడవెల్లి గ్రామంలో అనాథల కోసం క్రుషి హోంకు జిమ్ సామాగ్రి, వింగర్ స్కూల్‌కు బస్, మేడ్చల్ అసోసియేషన్ సైకోరియన్‌కు దీనికి సంబంధించి వాటి నిర్వహకులకు అందచేశారు. అనాథ శరణాలయానికి ఎస్‌బిఐ చెక్‌ను ఇచ్చారు. ఈ సందర్బంగా వినయ్ మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాల విద్యార్థులకు అవగాహన కల్పించడంలోను, వృత్తి పరమైన సలహాలను అందించడంలో సహాయ పడతాయన్నారు. బ్యాంకుల ద్వారా సామాజిక బాధ్యత కింద ఎస్‌బిఐ తన పాత్రను నిర్వర్తిస్తోందని చెప్పారు. ఆర్థిక, పర్యావరణ, సామాజిక అంశాలను ఏకీకృతం చేయడం లక్ష్యంగా కలిగి ఉన్నట్లు తెలిపారు.

# సైబర్‌క్రైం బాధితులకు రూ.1.61 కోట్ల నగదు అందజేత

## సిటీ సైబర్‌క్రైం పోలీసుల మరో ఘనత

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్ల బారినపడ్డ బాధితులు తాము పోగొట్టుకున్న నగదు గురించి మరచిపోవాల్సిందేనని అందరు అనుకుంటారు. కా నీ దానిని సిటీ సైబర్ క్రైం పోలీసులు తిరగరాయడం మొదలు పెట్టారు. సైబర్ క్రైం కేసుల్లో బాధితులు పోగొట్టుకున్న నగదులో మెజారిటీ శాతం సొమ్మును నేరగాళ్ల నుంచి రాబట్టి బాధితులకు అందజేస్తున్న ఉదంతాలు ఇటీవల కాలంలో పెరిగాయి. తాజాగా శుక్రవారం నాడు బషీర్‌బాగ్‌లోని సిటీ సైబర్ క్రైం విభాగంలో ఇద్దరు బాధితు లకు సిసిఎస్ జాయింట్ సిపి ఎ.వి రంగనాథ్ కోటీ 61 లక్షల 24 వేల 226 రూపాయలను అందజేసి వారి ముఖాల్లో ఆనందం నింపారు. వివరాలు ఇలావున్నాయి. నగరానికి చెందిన ఓ మహిళను కొన్ని నెలల క్రితం ఉత్తరాదికి చెందిన సైబర్ నేరగాళ్లు చాలా తెలివిగా మోసం చేసి మీ పేరిట తైవాన్ నుంచి ఒక పార్శిల్ వచ్చింది. అ ందులో అనుమానిత వస్తువులు వున్నాయి, మీరు ఉగ్రవాదిగా అనుమానిస్తున్నాం, ఈ కేసు నుంచి బయటపడాలంటే వెంటనే కోటి రూపాయలు చెల్లించాలి, మేము పో లీసులం అని బెదరకొట్టి ఆమె నుంచి 98 లక్షల 79 వేల రూపాయలను నిమిషాల వ్యవధిలో కాజేశారు. దీనిపై ఆమె తేరుకుని సైబర్ క్రైం పోలీసులకు వెంటనే ఫిర్యా దు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి నగదు బదిలీ జరిగిన బ్యాంకులను గుర్తించి, బ్యాంకుల అధికారులకు ఫోన్ చేసి అందులోని నగదును జప్తు చేయించారు. మ రో ఘటనలో నగరానికి చెందిన ఓ వ్యక్తిని స్టాక్ ఎక్స్ఛేంజిలో పెట్టుబడుల పేరిట కోటీ నాలుగు లక్షల ఎనిమిది వేల రూపాయల ను కాజేశారు. ఈ నేరానికి పాల్పడిన నేరగాళ్లు కూడా ఉత్తరాది వ్యక్తులుగా తేలింది. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన పోలీసులు నగదు బదిలీ జరిగిన బ్యాంకులను గుర్తించి వాటిలోని నగ దును జప్తు చేయించారు. రెండు ఘటనల్లో గుజరాత్, జమ్మూ కాశ్మీర్‌లోని బ్యాంకులకు నగదు బదిలీ అయినట్లు గుర్తించగా అప్పటికే కొంత నగదును నేరగాళ్లు తీసుకోగా మిగతా నగదు కోటీ 61 లక్షల 24 వేల 226 రూపాయలు వుండడంతో వాటిని నిబంధనల ప్రకారం వెనక్కు రప్పించారు. ఇందులో మొదటి బాధితురాలికి 80 లక్షల 76 వేల 198 రూపాయలు, రెండవ బాధితుడికి 80 లక్షల 48 వేల 28 రూపాయలను డిడిల రూపంలో అందించారు. ఈ నగదును డిడిల రూపంలో సిసిఎస్ జా యింట్ సిపి రంగనాథ్ ఇద్దరు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం డిసిపి డి.కవిత, ఎసిపి శివమారుతి తదితరులు పాల్గొన్నారు. కాగా పోగొట్టుకు న్న సొమ్ము తిరిగి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు పోలీసులను అభినందించారు. కాగా సైబర్ నేరగాళ్ల బాధితులకు ఇంత పెద్ద మొత్తంలో న గదు తిరిగి లభించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## దేశాభివృద్ధికి పివి అహర్నిశలు కృషి

### పివిఘాట్‌కు వెళ్లిన దిగ్విజయ్‌సింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో పివినర్సింహారావు దేశప్రధానిగా పగ్గాలు చేతపట్టి అహర్నిలు కృషిచేశారని ఆయన సరళీకృత ఆర్థిక వ్యవస్థనే ఈనాడు అంతర్జాతీయంగా సవాళ్ళను ఎదుర్కొనేలా భారతదేశంను శక్తివంతం చేసిందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సిడబ్ల్యుసి మెంబర్ దిగ్విజయ్‌సింగ్ అన్నారు. శక్రవారం నక్లెస్‌రోడ్‌లోని పివిఘాట్‌ను దిగ్విజయ్‌సింగ్ సందర్శించి నివాళులు అర్పించారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా అజ్మత్ ఉల్లా హుస్సేన్

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: తెలంగాణ వక్ఫ్ బోర్డు కమిటీ చైర్మన్ గా అజ్మత్ ఉల్లా హుస్సేన్‌ను నియమించారు. అజ్మత్ నియామక ఉత్తర్వులు గవర్నర్ తమిళసై సంతకంతో శుక్రవారం విడుదలైంది. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, విద్యార్థి దశ నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. టిపిసిసి ప్రచారకమిటి కన్వీనర్‌గా పనిచేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ కోసం 60వేల దరఖాస్తులు పెండింగ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 16: వివిధ రకాల అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్) కింద ప్రభుత్వ ఆర్థిక సహాయం కోరుతూ ప్రజల నుంచి వచ్చిన 60వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ కోసం వచ్చిన 60వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ పరిశీలించేందఉకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యదర్శిని నియమించిందని, త్వరలోనే అన్నింటినీ క్లియర్ చేయనున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన నియోజకవర్గానికి చెందిన 1200 సిఎంఆర్ ఫైల్స్ క్లియర్ చేయాలని కోరారు.

# నాగచైతన్యచే 'ఆరంభం' టీజర్ రిలీజ్

మోహన్ భరత్‌న, సుప్రిత సత్యనారాయణ్ , భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ విటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్.వి దర్శకత్వం వహిస్తున్నారు. ఒక డిఫరెంట్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా టీజర్‌ను స్టార్ హీరో నాగచైతన్య రిలీజ్ చేశారు. టీజర్ ఇంట్రెస్టింగ్‌గా



ఉందన్న నాగచైతన్య మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం నాగచైతన్య మాట్లాడారు.. థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఆరంభం టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గాఅన్పించిందనానరు. కొన్నిక్యారెక్టర్స్‌లో గ్రే షేడ్స్ ఉన్నాయన్నారు. త్వరలో ఈసినిమాను థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందు మూవీ టీం ప్లాన్ చేస్తున్నారు.

# 'ఇద్దరికీ కొత్తేగా' ప్రారంభం

కె.హేమచంద్రారెడ్డిని హీరోగా పరిచయం చేస్తూ కృష్ణ క్రియేషన్స్ పతాకంపై కుల్లపరెడ్డి సురేష్‌బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నచిత్రం ఇద్దరికీ కొత్తేగా.. వసంత పంచమి, ప్రేమికుల రోజును పురస్కరించుకుని తాజాగా ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలోఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ప్రముఖ నిర్మాత శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. కెఎల్ దామోదర ప్రసాద్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. హైకోర్టు న్యాయమూర్తి శ్వేత,



ప్రసన్నకుమార్, తమ్మారెడ్డి భరద్వాజ , రిటైర్డ్ జడ్జి మాల్యాద్రి, మేక మేనక స్క్రిప్టును దర్శకుడు సురేష్‌బాబుకు అందించారు. ఈసందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, వకాలత్ సినిమాతో హీరోగా మారిన సురేష్‌బాబు ఇపుడు దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో కె.హేమ చంద్రారెడ్డి హీరోగా లాంచ్ చేస్తున్నారన్నారు.. మా అందరి సపోర్‌న ఆయనకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సి.కళ్యాణ్, కెఎల్ దామోదర ప్రసాద్, తమ్మారెడ్డి భరధ్వాజ, హైకోర్టు న్యాయవాది శేత్వారెడ్డి,కాజా సూర్యనారాయణ, దర్శక, నిర్మాత సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు.

# పొట్టేల్... నుంచి పవర్‌ఫుల్ సాంగ్


గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమాల్లో ఫ్రెష్‌నెస్, హానెస్టీ ఉంటుంది.. పల్లెటూరి వాతావరణంలో జరిగేసినిమాల్లో ఎమోషన్స్ పండితే అద్భుతాలు సృష్టిస్తాయి.. సాహిత్, మెత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ గ్రామీణ నేపథనయంలో కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది... మొదటి సింగిల్ నాగిరో



చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈపాట సినిమాలోని రొమాంటిక్ లేయర్‌ను ఆవిష్కరించింది. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండో సింగిల్ నవ్వరేతో ముందు వచ్చారు మేకర్స్... శేఖర్ చంద్ర సంగీతం అందించారు.. నిషా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్‌రెడ్డి కుడితి , ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ సడిగే నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటించింది.. మోనిష్ మారుతీ రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'మైరా' లాంటి సినిమా అవసరం: జీయర్‌స్వామి

పద్మశ్రీ ఫీచర్స్‌పతాకంపై కన్నడలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్న స్మైల్ శ్రీను దర్శకత్వంలో తెలుగులో డైరెక్టుగా వస్తున్న పాన్ ఇండియా చిత్రం మైరా.. ఈచిత్ర దర్శకుడు స్మైల్‌ఎను పరమహంస పరివ్రాజకాచర్య, ఉభయ వేదాంత నరపవర్తకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి వేనాధరామానుజ జీయర్‌స్వామి వారిని కలిసి ఈచిత్రం స్క్రిప్టు పూజ చేయించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి మాట్లాడారు.. మైరా లాంటి చిత్రాలు ఇప్పటి



సమాజానికి చాలా అవసరం అని అన్నారు. ప్రకృతికి విరుద్ధంగా జీవిస్తూ, పర్యావరణాన్నిన నాశ నం చేస్తున్న ప్రస్తుత సమాజానికి ఈచిత్రం ఎంతగానో ఉపయోగ పడేసినిమా మైరా అవుతుందని అన్పిస్తోందన్నారు. ఈచిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో మాత్రమేకాకుండా అన్ని భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా తియ్యండని, ఇలాంటి మంచి చిత్రానికి నా ఆశీస్సులు, సపోర్ట్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు స్మైల్ శ్రీను మాట్లాడుతూ మేం చేస్తున్న ఈచిత్రానికి తెలుగులో ఒక స్టార్ హీరోయిన్‌తోచేయటానికి ప్లాన్ చేస్తున్నామన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియ జేస్తామన్నారు.



న్యూ ఫోటో లుక్: రకుల్ ప్రీత్‌సింగ్

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సంగతులు

అల్లరి ఈజ్ బ్యాక్.అల్లరి నరేష్ తన గత కొనినన సినిమాల్లో కొన్ని సీరియస్ సబ్జెక్టులను ప్రయత్నించి తన బిగ్గెస్ట్ ఫోర్ట్ కామెడీకి తిరిగి వచ్చారు.. తన 61వ సినిమా కోసం డెబ్యూ డైరెక్టర్ మల్లి అంకంతో చేతులుకలిపారు.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. శుక్రవారం మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు.. అల్లరి నరేష్ తండ్రి ఈవివి



సత్యనారాయణ కెరీర్‌లో ఎపిక్ హిట్‌గా నిలిచిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఈ పేరుని ఈ చిత్రానికి టైటిల్‌గా పెట్టారు.. అల్లరి నరేష్ పాత్రను పరిచయం చేయటంతోపాటు సినిమా ప్రమైజ్‌ను గ్లింప్స్ ఆసక్తికరంగా పరిచయం చేసింది.. అల్లరి నరేష్ పాత్ర పేరు గణ, అతని పెళ్లి గురించి కుటుంబసభ్యులు ఇరుగుపొరుగు వారు అడుగుతారు.. టైటిల్‌ను రివీల్ చేస్తూ ఆ ఒక్కటీ అడక్కు.. అని వారికి సమాధానమిచ్చారు.. పెళ్లి అనేది పాన్‌ఇండియా సమస్య అని చెప్తాడు.. అయితే సినిమా తెలుగులో మాత్రమే విడుదల కానుంది.. టైటిల్ లాగే, గ్లింప్స్ హిలేరియస్‌గా నవ్వులు పూయించింద.. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. మార్చి 22న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

# ఇమ్రాన్‌హష్మీ తెరవెనుక షోటైమ్ సిరీస్

ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌనిరాయ్ , రాజీవ్ ఖం డేల్‌వాల్ , శ్రియాశరణ్, విశాల్ వశిష్ట కీలకపాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ షోటైమ్..ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై సుమిత్ రాయ్, పోరన్నర్ మిహిర్ దేశాయ్ రూపొందించి, రచించారు.. దీనికి మిహిర్ దేశాయ్ , అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్‌రాయ్, మిధున్ గంగోపాధ్యా , లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు.... జెహాన్ హండా, కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. ఎంతో ఆసక్తిగా



ఎదురుచూస్తున్న సిరీస్ షోటైమ్‌ట్రైలర్‌ను విడుదల చేశారు.. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను షోటైమ్ మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా విడుదలకానుంది. కార్యక్రమంలో ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, ఎండి కరణ్‌జోహార్ మాట్లాడుతూ, షోటైమ్ అనేది పరిశ్రమలోని అనేక విభిన్నఛాయలను ప్రదర్శించే కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో క్రియేటర్ సుమిత్ రాయ్ తదితరులు మాట్లాడారు.,

# దసరా కానుకగా ఎన్టీఆర్ 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తాజా భారీ చిత్రం దేవర.. ఈసినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటటానికి సిద్ధమవుతున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ ఆలీఖాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈచిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది.. అందులో తొలిభాగం దేవర పార్ట్ 1 ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కానుంది.. దసరా సందర్భంగా దేవర పార్ట్1 అక్టోబర్ 10న తెలుగు, హిందీ,తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో



విడుదల చేయనున్నారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట్లో అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ పోస్టర్‌ను చూసి పానయన్స్ సంబరపడుతున్నారు.. ఈ పోస్టర్ చూస్తుంటే యాక్షన్ సీక్వెన్స్ హైలెవల్‌లో ఉండబోతోందని తెలుస్తోంది. ఎన్టీఆర్‌ను మరింత మాస్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారని తెలుస్తోంది. ఇదివరకే రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ఏరేంజ్‌లో ట్రెండ్ అయ్యిందో సోషల్‌మీడియాలో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసిందో తెలిసిందే. ఎన్టీఆర్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న దేవర చిత్రంలో ఇంకా ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్నారు .నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె. ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు..

# మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీన్స్...

ఫైటర్ చిత్రం విడుదలైన నెలలోనే స్టార్ హీరో హృతిక్ రోషన్ తన తదుపరి చిత్రం కోసం కసరత్తు స్టార్ట్‌చేశారు.. జనవరి 25న విడుదలైన ఫైటర్ చిత్రం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతున్న సంగతి తెలిసిందే.. హృతిక్ నటించబోయే తదుపరి చిత్రం ఏదో కాదు. ఫ్యాన్స్ ఆసక్తికరంత ఎదురుచూస్తున్న వార్ 2.. రీసెంట్ ఇంటర్వ్యూలో సైతం హృతిక్ ఈచిత్రం షూటింగ్ గురించి మాట్లాడారు. అతి త్వరలో వార్ 2 మొదలుకాబోతోంది.. బహుశా నాకు ఊపరి తీసుకునే టైంకూడ ఉండదేమో అని తెలిపారు.. 2019లో విడుదలైన వార్ చిత్రంలో హృతిక్ ఏజెంట్ కబీర్ పాత్రలో అదరగొట్టారు. ఆ మూవీ గురించి ఆడియెన్స్ ఇప్పటికే మాట్లాడుకుంటున్నారు.. హృతిక్, టైగర్ ష్రాఫ్ కలిసి నటించిన ఆ చిత్రం అంతలా ప్రభావం చూపింది.. దీంతో వార్2పై ఆసక్తి పెరిగిపోయింది.. వచ్చే వారమే వార్ 2 షూటింగ్ ప్రారంభం కాబోతున్నట్టు తాజాగా యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వార్2లో ఈసారి హృతిక్‌తోపాటు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడ



నటిస్తున్నారు అని చెప్పగానే అంచనాలు తారస్థాయికి చేరారు. ఈ స్పై యూనివర్స్‌లో తారక్ భాగం కాబోతుండటం ఆసక్తిగా మారింది.. యష్ రాజ్ ఫిలిమ్స్ స్పైయూనివర్స్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకఉడు ఆయాన్ ముఖర్జీ రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో హృతిక్ రోషన్‌ను మరింత కొతనగా చూపించబోతున్నట్టు తెలిసింది. హృతిక్ ఫిబ్రవరి 23న ఉంచి వార్ 2 షూటింగ్‌లో జాయిన్ అవుతారు.. ఈ ఫస్ట్‌షెడ్యూల్‌లో దర్శకుడు ఆయాన్ ముఖర్జీ, హృతిక్‌రోషన్ ఇంట్రడక్షన్ సీన్‌ను రెండువారాల పాటు చిత్రీకరించబోతున్నారు. ఆడియెన్స్ కి గూస్ బంప్స్ తెప్పించే విధంగా మైండ్ బ్లోయింగ్ యాక్షన్‌తో హృతిక్ ఇంట్రడక్షన్ ఉండబోతోందని తెలిసింది.. గత రెండు వారాల నుంచి హృతిక్ వార్ 2 చిత్రం కోసం పర్ఫెక్ట్ బాడీ షేప్ పొందేందుకు జిమ్‌లో కష్టపడుతున్నారు. ఆ సమయంలోనే హృతిక్ గాయపడ్డారు. ప్రస్తుతం హృతిక్ కోలుకుంటున్నారు. వచ్చేవారం షూటింగ్ కోసం రంగంలోకి దిగబోతున్నట్టు యూనిట్ తెలిసింది.. ఈచిత్రం డార్క్ థీమ్‌లో ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ యాక్షన్ ఫీస్ట్ అందించబోతునన్నట్టు తెలుస్తోంది.

# 'డర్టీఫెలో' సాంగ్ రిలీజ్

శ్రీమతి గూడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2023 సిమ్రితి, హీరోహీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జిఎస్‌బాబు నిర్మించిన చిత్రం డర్టీఫెలో.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని, రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసినిమాలోని సందేవేల పాటను ప్రముఖ దర్శకుడు సాయిరాజేష్ రిలీజ్ చేశారు.. ఈకార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, చిత్రం హీరోశాంతి చంద్ర, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా మిత్రుడు శాంతి చంద్ర



నటించిన డర్టీఫెలో సినిమాలో సందెవేళ సాంగ్ బాగుందన్నారు.. సినిమా రిలీజ్ అయ్యి మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

# బ్యాగ్ కొనాలా?



ఒకప్పుడు హ్యాండ్‌బ్యాగ్ అలంకారమే కావొచ్చు. కానీ, ఇప్పుడు మహిళల అవసరం, సౌకర్యం, స్టైల్.. ఇలా చాలానే చెప్పొచ్చు. మరి అంతటి ముఖ్యమైన వస్తువుని ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే ఎలా? అందుకోసమే మీకీ చిట్కాలు.

✪ మీరెందచుకునే బ్యాగు ఏ అవసరాలకు తగ్గట్లు తీసుకుంటున్నారో స్పష్టత ఉండాలి. సర్దుకోవాల్సిన వస్తువులను బట్టి పరిమాణాన్ని ఎంచుకోవాలి. అది మన శరీరాకృతికి నప్పేలానూ ఉండాలి. అంటే ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి పెద్ద బ్యాగులు అంతగా నప్పవు. సన్నగా, పొడవుగా ఉండి ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి మాత్రం కాస్త పొట్టిబ్యాగులు నప్పుతాయి. ఇలా ఎవరికి ఏం బాగుంటాయో సరి చూసుకుని కొనుక్కోవాలి.

✪ బ్యాగు కంటికింపుగానే కనిపించడమే కాదు నాణ్యంగా ఉండాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా ఉంచాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా నిత్యం వాడేవి బరువునీ, ఒత్తిడినీ తట్టుకుంటాయో లేదో ఒకటికి రెండు సార్లు గమనించుకోవాలి. ఇందుకోసం జిప్‌లూ, హ్యాండిల్ ఒకటికి రెండు సార్లు పరీక్షించుకోవాలి. లోపలి లైనింగ్ వాటర్‌ప్రూఫ్ అయి ఉంటే మరీ మంచిది.

✪. టీనేజర్స్ బోల్డ్ కలర్స్ ఎంచుకోవచ్చు. బ్యాక్‌ప్యాక్‌లు, స్లింగ్ బ్యాగుల ట్రెండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. కాలేజీ యువత పేస్టల్ కలర్స్‌లో ఫ్లోరల్, ఆబ్‌స్ట్రాక్ట్ ప్రింట్లలో వీటిని తీసుకోవచ్చు. బ్లాక్ , బ్రౌన్ నేవీ, గ్రే వంటి రంగులు విమెన్ ప్రొఫెషనల్స్‌కి సూటవుతాయి. పార్టీవేర్‌గా అయితే, మీరు వేసుకున్న దుస్తులు, వెళ్లే వేడుక థీమ్ ఆధారంగా ఎంచుకుంటే బాగుంటుంది. □

# రాజకీయాల్లో నిజాయితీ అవసరం..



నాన్నా.. నేను పెద్దయ్యాక రాజకీయాల్లోకి వెళ్తా ఐదో తరగతి చదువుతున్న ఆ చిన్నారి మాటలకి అమ్మానాన్నలు సంతోషించలేదు సరికదా, మౌనంగా ఉండిపోయారు. అలా ఎందుకు ఉండిపోయారో తర్వాతి కాలంలో ఆ అమ్మాయికి తేలిగ్గానే అర్థమైంది. కానీ యువత, ముఖ్యంగా అమ్మాయిలు రాజకీయాల్లోకి రావాలంటే మార్పు రావాలన్న ఉద్దేశంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ'ని స్థాపించి దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులకు పాఠాలు నేర్పుతున్నారు హేమాక్షి మేఘాని.. మీ రోల్ మోడల్ ఎవరు? .. అని ఓ అమ్మాయినో, అబ్బాయినో అడిగి చూడండి. వెంటనే నచ్చిన హీరో పేరో, క్రికెటర్ పేరో.. ఇంకా అడిగితే ఓ వ్యాపారవేత్త పేరోన చెబుతారు. రాజకీయ నాయకుల పేర్లు ఎందుకు చెప్పరు? కారణం వాళ్లకి నాయకులు రోల్ మోడల్‌గా ఉండటం లేదు. కాబట్టి. 2016లో ఓ సర్వే చేస్తే.. 18శాతం మంది యువత మాత్రమే కాస్త పాలిటిక్స్ అంటే ఆసక్తి ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలనే ఐఎస్‌డి (ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ)ని స్థాపించా అంటారు హేమాక్షి. ఆమె స్వస్థలం గుజరాత్. పేదపిల్లలకు నాణ్యమైన చదువుని అందించాలన్న లక్ష్యంతో టీచ్‌ఫర్ ఇండియా కార్యకర్తగా ముంబయిలో రెండేళ్లపాటు పనిచేశారు. అయినా చిన్నప్పుడు తను ఇష్టపడ్డ రాజకీయాలని మానరతం మరచిపోలేక పోయారు. దాంతో కొందరు రాజకీయ వ్యూహకర్తలతోనూ కలిసి పనిచేశారు. బంగ్లాదేశ్, ఒడిశాలో.. విద్యాభివృద్ధికోసం పనిచేశారు. వరల్డ్ బ్యాంక్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌ని అందుకుని.. హార్వర్డ్ కెనడీ స్కూల్ నుంచి పబ్లిక్ పాలసీలో పిజి చేశారు. అక్కడి పాఠాలు ఆమె జీవితాన్ని మలుపు తిప్పాయి.

**అందుకే ఆ బడి..** హార్వర్డ్ కెనడీ స్కూల్లో చదువుకున్న అనుభవం ఎన్నో విలువైన పాఠాలు నేర్పింది. ముఖ్యంగా 'ఓవల్ ఆఫీస్' అనే ప్రోగ్రామ్‌లో భాగంగా.. ఎంపిక చేసిన విద్యార్థినులకు నాయకత్వ శిక్షణ ఇస్తారక్కడ. అలా శిక్షణ అందుకున్న వారిలో నేనూ ఉన్నా. అనేక దేశాల మాజీ దేశాధ్యక్షులు.. తమ అనుభవాలు పంచుకుంటారక్కడ. అవన్నీ విన్నాక నాలో అనేక ప్రశ్నలు రేకెత్తాయి. మన దేశ రాజకీయాల్లో ఎంతమంది మహిళలు, యువత ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని ఆలోచిస్తే.. చాలా తక్కువమంది కనిపించారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురాలనే స్నేహితుడు ప్రఖార్‌భర్తియాతో కలిసి 2018లో ఢిల్లీలో ఐఎస్‌డి స్థాపించా. గ్రామీణ యువత, మహిళలు, చదువుకున్నవారు. నిజాయతీపరులను రాజకీయాల్లో భాగం చేయాలనుకున్నాం. న్యాయవాదులని తయారుచేయడానికి 'లా'స్కూళ్లు.. వ్యాపారవేత్తలని ప్రోత్సహించేందుకు ఇంక్యుబేటర్లు ఉన్నట్టుగా.. దీన్ని పొలిటికల్ ఇంక్యుబేటర్ అనుకోవచ్చు. కొత్తవారే కాదు ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నవారూ ఈ శిక్షణ అందుకోవచ్చు అంటారు హేమాక్షి. ఈ స్కూల్ నుంచి డెమోక్రసీ ఎక్స్‌ప్రెస్, షీ రిప్రజెంట్స్, ది గుడ్ పొలిటీషియన్ వంటి కోర్సులని అందిస్తున్నారు. ఇప్పటి వరకూ 200 మందికిపైగా శిక్షణ తీసుకున్నారు.



**అన్ని మతాలు.. అన్ని ప్రాంతాలూ...**

దేశంలోని పదిహేను పార్టీలకు చెందిన వ్యక్తులు ఇక్కడ పాఠాలు నేర్చుకుంటున్నారు. వాళ్లంతా విభిన్న మతాలు, ప్రాంతాలకు చెందిన వాళ్లు, ఆనందీబెన్, కనిమొళి, మేధాపాట్కర్, ప్రవీణ్‌కుమార్ వంటివారు ఇక్కడ పాఠాలు చెప్పినవాళ్లలో ఉన్నారు. మా పూర్వ విద్యార్థుల్లో కొందరు స్థానిక ఎన్నికల్లో పాల్గొంటున్నారు. వాళ్లు ఓటు కోసం ఏదో ఇస్తామని మభ్యపెట్టరు. ప్రజల్లో ఆలోచనని రేకెత్తిస్తారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా రైతులు, గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యమిస్తున్నాం. వారంతా రేపటి ప్రజాస్వామ్య విలువల్ని బతికించాలన్నదే మా కల. మా పాఠాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లోనూ సాగుతాయి అనే హేమాక్షి ఈ బడి నిర్వహణకు కావాల్సిన నిధులను క్రౌడ్‌ఫండింగ్ ద్వారా సేకరిస్తున్నారు. □

# అజరక్ కొత్త ట్రెండ్

అజరక్ ప్రింట్ .. ఫ్యాషన్ ర్యాంపుల నుంచి సెలెబ్రిటీ వార్డ్‌రోబ్స్ వరకూ ప్రస్తుతం అందరి స్టైల్ ఛార్ట్‌ల్లోనూ దీనిదే హంగామా! ఇది బ్లాక్ ప్రింట్లలో ఒక రకం. అరబిక్ భాష నుంచి పుట్టుకొచ్చిన అజరక్ అనే పదానికి బ్లూ లేదా ఇండిగో అని అర్థం. అందుకేనేమో మొదట్లో ఎక్కువగా ఈ రంగుతో చేసిన ప్రింట్లే కనిపించేవట. కానీ, ఇప్పుడేమో అని వర్ణాల్లోనూ ముద్రిస్తున్నారు. చేత్తో చెక్కిన వివిధ రకాల డిజైనర్ ఉడెన్ బ్లాకులను కలర్స్‌లో ముంచి వస్త్రాలపై అద్ది ఈ ప్రింట్‌ని రూపొందిస్తారు. ఈ అజరక్ ప్రింట్ సిల్క్, కాటన్ ఫ్యాబ్రిక్‌లు రెండింటి మీదా చక్కగా ఒదిగిపోతుంది. పురాతన చేతి కళల్లో ఒకటైన ఇది ఈ మధ్య కొత్త సొగసులద్దుకుని సందడి చేస్తోంది. ఈ ప్రింట్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. కాలేజీ అమ్మాయిల కలెక్షన్లలోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. అందుకే, సింపుల్‌గా, స్టైల్‌గానూ కనిపించే ఈ ప్రింట్లను సంప్రదాయ వస్త్రాలకే ఎందుకు పరిమితం చేయాలనుకున్నారేమో చీరలతో పాటు కఫ్తాన్‌లూ, పలాజోల వంటి ఆధునిక ఫ్యూజన్ డ్రెస్సులకూ అద్దేస్తున్నారు డిజైనర్లు. దీన్ని సింగిల్ పీస్‌గానైనా లేదా వేరే వాటితో జత చేసినా.. కట్టుకున్న వారికి అందాన్నీ, హుందాతనాన్నీ తెచ్చి పెడుతుంది.


వాటికోసం మనమూ చూసేద్దామా!







# ప్రయాణంలో సమస్యలా?



కొందరు ప్రయాణాలు చేయడం అంటేనే హడలెత్తిపోతుంటారు. దీనికి కారణం మోషన్ సిక్‌నెస్, బస్సు, కారు, రైలు ఇలా దేనిలో ప్రయాణిస్తున్నా వాంతులు, వికారం, తల తిప్పటం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. దీన్నుంచి బయట పడాలంటే ఈ చిట్కాలు చూసేయండి.

○ **అల్లంతో :** ఇది వికారం, వాంతులు వంటి లక్షణాలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు అల్లం క్యాండీలను తీసుకొని నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉండండి. సమస్య తగ్గుతుంది.

○ ఇందులో ఉండే ఆమ్లాలు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు పుదీనా ఆకుల వాసన చూడడం లేదా టీ తాగటం వంటివి చేయండి. ఇవి అజీర్తి, ఉబ్బరం వంటి సమస్యలకు చెక్ పెట్టి వికారాన్ని తగ్గిస్తాయి.

యాలకులు : వీటిలో అజీర్తి, ఉబ్బరం, వికారం వంటివాటి నుంచి ఉపశమనం ఇచ్చే లక్షణాలు ఉంటాయి. వీటిని వాసన చూడటం, నమలడం వల్ల ఉపశమనం కలుగుతుంది. అలానే త్రిఫలాలు అంటే ఉసిరి, తానికాయ, కరక్కాయలను చూర్ణంగా చేసి తీసుకున్నా లేదా చప్పరించినా చాలు. ఈ లక్షణాలు తగ్గుతాయి. అలానే ప్రయాణానికి ముందు కడుపు నిండా తినొద్దు. వేపుళ్లు, మసాలా, నూనె, పుల్లా పదార్థాల జోలికి అసలు వెళ్లొద్దు. వీటి ద్వారా ఇంకాస్త వికారం పుడుతుంది. దాంతోపాటు ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటమూ తప్పనిసరి. □

**చెలి చిట్కా**

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విటమిన్లు పెరుగుతాయి. □

# పిల్లల్లో రుమాటిక్ ఫీవర్

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది దేహ రక్షణ వ్యవస్థకు సంక్రమించే అనారోగ్యాలలో అతి ముఖ్యమైనదీ. దీన్నే కీళ్లవాత జ్వరం, ఆటోఇమ్యూన్‌డిసీజ్ అని అంటారు. ఇది శరీరంలో కనెక్టివ్ కణజాలం వున్న కీళ్ళు, చర్మం, గుండె, రక్తనాళాలు, నర్వస్ సిస్టమ్, మరియు మెదడును ఎఫెక్ట్ చేసే కాంప్లెక్స్ డిసీజ్. దీన్ని 5వ శతాబ్దంలో హిపోక్రాటిస్ గుర్తించడమైనది.

ఇది 5-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే కీళ్ళవాత జ్వరం. ప్రతి సంవత్సరం 325,000 మంది పిల్లల్లో సంభవిస్తుంది. ప్రస్తుతం 33.4 మిలియన్ మందికి రుమాటిక్ గుండె జబ్బులున్నాయి. స్ట్రెప్టోకాకస్ గ్రూప్‌కి చెందిన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ (జిఎఎస్) వల్ల పిల్లల్లో స్ట్రెప్ త్రోట్ (గొంతు నొప్పి), స్కార్లెట్ ఫీవర్, ఇంపైటెగో, సెల్యులైటిస్ వంటి చర్మవ్యాధులు వస్తాయి. దీన్నే స్ట్రెప్ బాక్టీరియా అంటారు. గొంతులో చర్మంలో వచ్చే స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సరిగా చికిత్స చేయకపోవడం వల్ల, అసలు చికిత్స చేయించుకోకపోవడం వల్ల పిల్లలకి దాపురించే ఉపనరదవ వ్యాధే రుమాటిక్ ఫీవర్. ఇది 1% బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే కాంప్లికేషన్. ఇది స్ట్రెప్ బాక్టీరియా ఆటో ఇమ్యూన్ రియాక్షన్ ఇది ఒక వ్యక్తి యొక్క రోగ నిరోధక ప్రతిస్పందన కారణంగా ఉంటుంది. ఇది పెద్దవారిలోరాదు. ఇది అంటూవ్యాధి కాదు.కాని స్కార్లెట్ ఫీవర్ గొంతునొప్పి అంటు వ్యాధులు ఇవి దగ్గడం, తుమ్మడం వల్ల, శ్వాస ద్వారా, రోగికి సన్నిహితంగా ఉన్నప్పుడు వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** ఇన్ఫెక్షన్ సోకిన 1-5 వారాల తర్వాత వ్యాధిలక్షణాలు కన్పిస్తాయి. 100-163 ఎఫ్ వరకు ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. మోకాళ్ళు, మడమలు, మోచేయి, మణికట్టు వంటి పెద్ద కీళ్ళు ఎర్రగా వాచి, ముట్టుకున్న నొప్పిగా, వెచ్చగా ఉంటాయి. ఏ పాటి తాకిడి కూడా భరించలేరు. ఒక కీలు వాచి, దాని వాపు తగ్గిపోయి రెండవ కీలులో బాధ మొదలవుతుంది. దీన్నే ఫ్లిట్టింగ్ ఆర్థ్రయిటిస్ అంటారు. దద్దుర్లు, నిస్సత్తువ, అలసట, ముక్కు నుండి రక్తం కావడం, మోకాలు, మోచేతులు, వెన్నముక ప్రాంతంలోని చర్మం క్రింద చిన్న చిన్న నొప్పి లేనట్టి బుడిపెలుంటాయి. తలనొప్పి, ఎర్రగా ఉబ్బినట్లుండే టాన్సిల్స్ వాపు ఉంటుంది. అషిలిపై ఎర్రటి రాష్ ఉంటుంది. మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, వికారం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, కాళ్ళు, ముఖంలో అసంకల్పిత కదలికలు, జర్క్స్ ఉంటాయి. దీన్నే స్వీడన్‌హోమ్



కొరియా అని అంటారు. కొంత మందిలో ఉన్నట్టుండి నవ్వడం, ఏడ్వడం వంటి బిహేవియర్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. ఈ లక్షణాలు ఎకునకవగా అక్యూట్ రూమాటిక్ ఫీవర్‌లో ఉంటాయి.

ఛీతీలో నొప్పి, పడుకున్న శ్వాస తీసుకోలేకపోవడం, అబ్‌నార్మల్ హార్ట్ బీట్స్, అబ్‌నార్మల్ రిథమ్స్, గుండె దడ, మర్‌మర్స్, గుండె కవాటలోపాలుంటాయి. రుమాటిక్ గుండె జబ్బులు. రుమాటిక్ ఫీవర్ ఒకసారి కాని , కంటిన్యూగాక 5-10 సంవత్సరాలు వచ్చినపుడు గుండె, రక్తనాళాలు దెబ్బతినడం 25-40 సంవత్సరాలునన పెద్ద వారిలో కన్పించడం వల్ల దీన్ని రూమాటిక్ హార్ట్ డిసీజ్ అని అంటారు. □

# మెడను మెరిపిద్దాం !

వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.

మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

✦ చర్మంలో పిహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది. ✦ పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. □

# ఔషధాల వేప వాడేద్దామా !

అందరికీఅందుబాటులో ఉండే వేపకు ఔషద గుణాలెన్నో ఉన్నాయన్న సంగతి మనందరికీ తెలిసిందే. మరి ఆ ప్రయోజనాలు మనకూ అందాలంటే.. దాన్ని ఎలా వాడాలో తెలియాలి.

✦ వేప సహజ కీటక, క్రిమి నివారిణి నల్లులు, చెదపురుగులు వంటి



మంచానికి పడితే కాస్తంత వేపనూనెను దూదితో అద్ది మూలల్లో రాస్తే పోతాయి. అలానే వంటింట్లోనే వచ్చే బొద్దింకలను అడ్డుకునే శక్తి వేపకుంది. నాలుగైదు వెల్లుల్లి రెబ్బలకు ఈ నూనె చేర్చి మెత్తగా చేయండి. ఇప్పుడీ ముద్దను సింకు రంధ్రాలు, గ్యాస్, భోజనాలు బల్లలు చెక్క, కిగితం సామగ్రి ఉన్న చోట పెడితే సరి. వాటి బెడద తప్పుతుంది.

✦. కొందరిని దోమలెక్కువగా కుడుతుంటాయి. ఇలాంటివారు ధరుఇంచే దుస్తుల అంచులకు కాస్త వేపనూనె రాసుకుంటే.. అవి మీ దరికి చేరకుండా ఉంటాయి. లేదంటే కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కలు కలిపి ఒంటికి రాసుకుంటే పన్నెండు గంటల పాటు మీ దరిదాపులకూ రావు.

✦ మొక్కలకు చీడపీడలు పడితే.. లీటరు నీటిలో చెంచా వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. ఇలా కనీసం పదిహేను రోజులకోసారైనా చేస్తుంటే సమస్య దూరమవుతుంది. ✦ వేపాకులను పొడి చేసి ఓ వస్త్రంలో మూటకట్టి దుస్తుల బీరువాలో ఉంచితే సిల్వర్‌ఫిష్, చెదపురుగులు చేరవు.

✦. కొబ్బరినూనెలో చెంచా వేపనూనె కలిపిన మిశ్రమంలో మెతనతని వస్త్రాన్ని ముంచి.. చెక్క ఫర్నిచర్‌కు రాయండి. ఇలా చేస్తే తేమ వల్ల అవి పాడవకుండా రక్షణ లభిస్తుంది. సహజమెరుపూ వస్తుంది.

✦. పిల్లలకు పేలు పట్టినా, పెద్దలకు పాదాలు ఒరుసుకునాన పావు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేప నూనె కలిపి రాస్తే సరి. ఈ ఇబ్బందులు త్వరగా తగ్గుముఖం పడతాయి. □

# అలవేలుమంగ

కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుడుమే ఇక నిను ఆమని 'సొబగులలఅలమేల్మంగ' అంటారు. అన్నమయ్య. అంతేకాక పరమాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగా అమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమొటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొందడానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణోత్సవాలతో తన వద్దకు వచ్చేవారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగా పురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్థాంగి.

**- యం.వి.రమణకుమారి.**

**ఆధ్యాత్మికం**

# క్యారెట్ ఉప్మా



**కావల్సినవి :.**

బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-సరిపడా, నీళ్లు-3 కప్పులు.

**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్లు పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. □

# 238 పరుగులు వెనకబడిన ఇంగ్లండ్

## మూడో టెస్టు రెండోరోజు మెత్తబడిన భారత్



**రాజ్‌కోట్:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టులో అశ్విన్‌చేసిన పని భారత్‌కు ఐదు పరుగులు పెనాల్టీ విధించేందుకు దోహంచేసింది. ఫీల్డ్ అంపైర్ తన నిర్ణయం ప్రకటించడంతో ఇంగ్లండ్ జట్టు మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 5/0తో ప్రారంభించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్ దూకుడు పెంచింది. రెండోరోజు ఆటముగిసేసరికి పర్యాటక జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. క్రీజులో బెన్‌డకెట్ 133.జోరూట్ తొమ్మిది పరుగులతో ఉన్నారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ఓలీపోప్ 39, జాక్‌క్రాలే 15 పరుగులుచేసారు. భారత బౌలర్లలో సిరాజ్, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. క్రాలేను ఔట్‌చేసిన అశ్విన్ టెస్టుల్లో 500వ వికెట్ తీసిన తొమ్మిదో బౌలర్‌గా అవతరించాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఇంగ్లండ్ 238 పరుగులు మాత్రమే వెనకబడింది. భారత్‌కు పెనాల్టీ ఐదు పరుగులు పడటంతో ఇంగ్లండ్‌ఇన్నింగ్స్‌ను 5/0తోప్రారంభించింది. తొలి మూడు ఓవర్లలోనే ఆచితూచి ఆడిన ఇంగ్లండ్ ఓపెనర్లు దూకుడు పెంచారు. బెన్‌డకెట్ అయితే విరుచుకుపడ్డాడు. బజ్‌బాల్‌క్రికెట్‌ను మరోసారిచూపించాడు. కేవలం 39 బంతుల్లోనే అర్ధశతకం, 88 బంతుల్లోనే సెంచరీలు చేసాడు.

మరోవైపు తన సహజ ఆటతీరుకు విరుద్ధంగ ఆజాక్‌క్రాలే నెమ్మదిగా ఆడాడు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 89 పరుగులుజోడించారు. క్రాలే ఔట్ అయినప్పటికీ ఓలీపోప్‌తో కలిసి రెండో వికెట్‌కు డకెట్ 93 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. పోప్‌ను సిరాజ్ ఎల్బీగా వికెట్లముందు దొరకబుచ్చు కున్నాడు. బుమ్రా కుల్దీప్‌యాదవ్, జడేజా పెద్దగానప్రభావంచూపించలేకపోయారు. మూడో రోజు తొలిసెషన్‌లో త్వరగా వికెట్లను తీయగలిగి తేనే మ్యాచ్‌పై భారత్ ఆధిపత్యం దక్కించు కునేందుకు అవకాశం ఉంది.

కాగా టెస్టుల్లో 500 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలోకి అశ్విన్‌చేరాడు. అంతర్జాతీయంగా తొమ్మిదో బౌలర్‌కాగా భారత్‌తరపున రెండో ఆటగాడు. ఓవరాల్‌గా ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ముత్తయ్య 87 టెస్టుల్లో ఈఫీట్‌సాధించగా అశ్విన్ 98 మ్యాచ్‌ల్లో సాధించాడు. టెస్టుల్లో అతి తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు తీసిన రెండో బౌలర్ అశ్వినే. ఆతడు 25,714 బంతులు తీసుకోగా ఆసీస్ మాజీ పేసర్ మెక్‌గ్రాత్ 25,528 బంతుల్లోనే తీసాడు.

ఓవర్‌నైట్ 326/5 స్కోరుతో రెండో రోజు ఆటప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనేషాక్ తగిలింది.రవీంద్రజడేజా 112 పరుగులతో పెవిలియన్‌కు చేరాడు.

జోరూట్ బౌలింగ్‌లో ఆతడికే క్యాచ్ రావడంతో జడేజా ఇన్నింగ్స్‌కు తెరపడింది. కుల్‌దీప్‌ను ఆండర్సన్ ఔట్‌చేసాడు. తొలి సెషన్‌లోనే భారత్ ఆలౌట్ కాకుండా రవిచంద్రన్ అశ్విన్ 37, ధ్రువ్‌జురేల్ 46పరుగుదలతో జోడీ ఇంగ్లండ్ బౌలర్లను అడ్డుకుంది.

ఎనిమిదో వికెట్‌కు వీరు 77 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. చివరిలో బుమ్రా 26 పరుగులుచేసారు. దూకుడుగా ఆడేయడంతో భారత్ 445 పరుగులకు చేరింది. రోహిత్ 131, సర్ఫరాజ్‌ఖాన్ 62 పరుగులతో రాణించారు.



## దక్షిణాఫ్రికాతో టెస్టులో ఆసీస్ మహిళాక్రికెట్ జట్టు రికార్డ్!

**పెర్త్:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా మహిళాక్రికెట్‌జట్టు రికార్డుల దుమ్ము దులిపింది. పెర్త్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయి 575 పరుగులకు డిక్లేర్‌చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోరు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో ఆజట్టు మిడిలార్డర్ బ్యాటర్ పేస్ ఆల్‌రౌండర్ అయిన అన్నాబెల్ సదర్లండ్ టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ సాధించింది. 22 ఏళ్ల అన్నాబెల్ 248 బంతుల్లోనే ఈఘనత అందుకుని పలు రికార్డులుబ్రేక్‌చేసింది. తొలుత సౌతాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో 76 పరుగులకే ఆలౌట్‌చేసింది. సఫారీజట్టుకు ఇదే తొలిటెస్టు కావడం విశేషం. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ 12 పరుగులకే మూడు కీలకవికెట్లు కోల్పోయినా బెత్‌మూనీ 78, కెప్టెన్ ఆలీస్సా హీలీ 99లతో పాటు అన్నాబెల్ 210, ఆష్లే గార్డ్‌నర్ 65పరుగులతో రాణించడంతో భారీ స్కోరు సాధించింది. తొమ్మిది వికెట్లనష్టానికి 575 పరుగులుచేసింది. మహిళల క్రికెట్‌లో అంతకుముందున్న 569 పరుగుల రికార్డునుబ్రేక్‌చేసింది. ఆసీస్ టెస్టుల్లో ఈమ్యాచ్‌కంటే ముందు భారత్‌పై 1984లో 525 పరుగులుచేసింది. ఆసీస్ తొలతి ఇన్నింగ్స్‌లో 499 పరుగుల భారీ ఆధిక్యం రాబట్టింది. మహిళల క్రికెట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ఇదే భారీ లీడ్. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు మరోసారి తడబడుతున్నారు. రెండోరోజు ఆటముగిసే సమయానికి సఫారీలు 28 ఓవర్ల ఆటను ఆడి మూడు వికెట్లు కోల్పోయి 67 పరుగులేచేసారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆజట్టు ఇంకా 432 పరుగులు వెనకబడి ఉంది.

## 500 వికెట్లు తీసిన అశ్విన్!



**రాజ్‌కోట్:** టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లమైలురాయిని అందుకున్న టీమిండియా వెటరన్ స్పిన్నర్ ఈ ఘనతను తన తండ్రికి అంకితమిస్తున్నట్లు తెలిపాడు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో జాక్‌క్రాలీని ఔట్‌చేయడం ద్వారా అశ్విన్ ఈఫీట్‌సాధించాడు. అత్యంత వేగంగా 500 వికెట్లమైలురాయి అందుకున్న తొలి భారతీయుడిగాను, రెండో స్పిన్నర్‌గా అశ్విన్ చరిత్రకెక్కాడు.

అశ్విన్ 98 టెస్టుల్లో ఈఫీట్‌సాధిస్తే కుంబ్లే 105 టెస్టుల్లో ఈమైలురాయిని సాధించాడు. ఓవరాల్‌గా 500 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. టాప్‌లో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ ఉన్నాడు. ఆతడు 87 టెస్టులో ఈఘనత సాధించాడు. జాబితాలో మురళీధరన్ 87, అశ్విన్ 98, అనిల్‌కుంబ్లే 105, షేన్‌వార్న్ 108, మెక్‌గ్రాత్ 110 వరుసగా ఉన్నారు. బంతుల పరంగా వేగంగా 500 వికెట్లుసాధించిన రికార్డులోభారత తరపున అగ్రస్థానంలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఈ ఘనతను తన తండ్రికే అంకితంచేస్తున్నానని, తానిలా ఆడానంటే అందుకు కారణం తన తండ్రిప్రోత్సా హమేనన్నాడు.

## సర్ఫరాజ్ తండ్రి భావోద్వేగం



**రాజ్‌కోట్:** సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోస్థానం సాధించిన భారత యువ బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ అరంగేట్రం తోనే క్రీడారంగంలో చర్చనీయాంశంగా మారాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేవించిన ఈముంబయి ఆటగాడు అర్ధశతకంతో ఆగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. 48 బంతుల్లోనే 50 పరుగుల మార్కు అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ దురదృష్ట వశాత్తూ రనౌట్ అయ్యాడు. సెంచరీకి ఒకపరుగు దూరంగా ఉన్న సమయంలో అల్‌రౌండర్ జడేజా పిలుపుమేరకు క్రీజును వీడి మూల్యం చెల్లించుకున్నాడు. దీనితో 62 పరుగులవద్ద సర్ఫరాజ్‌ఖాన్ ఇన్నింగ్స్‌ముగిసింది. అరంగేట్రంలో సర్ఫరాజ్‌కంటే ఆతడి తండ్రి నౌషాద్‌ఖాన్ అభిమానులను ఆకర్షించాడు. తానే కోచ్‌గా మెంటార్‌గా మారిన నౌషద్ పెద్దకొడుకు సర్ఫరాజ్‌ను చూసి పొంగిపోయాడు. అనిల్‌కుంబ్లేనుంచి టెస్టుక్యాప్ అందుకోగానే కన్నీటి పర్యంతమయ్యాడు. క్యాప్‌ను ముద్దాడుతూ తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు. ఈక్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ నౌషధ్ పట్ల అనుసరించిన తీరు ఫ్యాన్స్ మనసు దోచుకుంది. సర్ఫరాజ్ కోసం మీరెన్ని త్యాగాలుచేసారో, ఎంత కఠిన శ్రమపడ్డారో అందరికీ తెలుసు. మీ ఇద్దరికీ శుభాకాంక్షలు అని రోహిత్ నౌషద్‌ను అభినందించాడు. దీనిపై స్పందించిననౌషద్ దయచేసి మా అబ్బాయిని జాగ్రత్తగాచూసుకోండి సార్ అని అభ్యర్థించాడు. తప్పకుండా మీరేమీ బాధపడకండి అని రోహిత్ హుందాగా భరోసా ఇచ్చాడు. నౌషద్‌ఖాన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నాడు. ఇపుడు ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

## నౌషద్‌కు మహీంద్రా థార్ బహుమతి!




**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఆడుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో సర్ఫరాజ్‌ఖాన్ సాధించిన రికార్డుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర కూడా ఫిదా అయ్యారు. తొలి టెస్టులోనే 62 పరుగులుచేసి రాణించాడు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్ పదేళ్ల తర్వాత టీమిండియాలో చోటుదక్కింది. సర్ఫరాజ్ అర్ధసెంచరీతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఇదే క్రమంలో పారిశ్రామికవేత్త మహీంద్ర సర్ఫరాజ్ తండ్రికి థార్ వాహనాన్ని బహుమతి ఇవ్వనున్నట్లుప్రకటించారు. ఈమేరకు ఎక్స్‌పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్ర ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం పిల్లల్లోస్ఫూర్తినింపేందుకు తండ్రికి అంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయక తండ్రిగా నౌషాద్ థార్ కానుకగా స్వీకరిస్తే అదే నాకు గౌరవం ఆనందం అని మహీంద్ర ట్వీట్‌చేసారు.

## భారత్ ఆర్థికవృద్ధి 6%

### గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ ఆర్థికవృద్ధి ఈ దశాబ్దంలో ఆరుశాతానికిపైగా పెరుగుతుందని చైనా నుంచి ఈ దక్షిణాసియా దేశంలోకి మరిన్ని పెట్టుబడులు అందే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్‌గ్రూప్ ఆర్థికవేత్త ప్రకటించారు. దీర్ఘకాలిక వృద్ధిపరంగా చూస్తే 6.5శాతం వరకూ కూడా పెరురగుతుంది. ఆర్థికవేత్త శంతను సేన్‌గుప్తా అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.3శాతంగా ఉంటుందని, అదే భారతీయ రిజర్వుబ్యాంకు ఏడుశాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆధారిత వ్యయం పెరగడం, మౌలికవసరులపై ఎక్కువ వ్యయం చేయడం, దేశీయంగా ఆరోగ్యకరమైన డిమాండ్ ఉండటంతో పెట్టుబడులు మరింతగా వస్తాయని శంతను సేన్ గుప్తా అంచనా వేసారు. ఎలాంటి అధిక ద్రవ్యోల్బణం వివరాలు లేకుండానే భారత సెంట్రల్‌బ్యాంకు గవర్నర్ గతనెలలో భారత ఆర్థిక వృద్ధిరేటును ఏడుశాతంగా ప్రకటించారు. అయితే ప్రైవేటురంగంలోని భారత్‌కు మరింతగా పెట్టుబడులు వస్తాయని ఎన్నికల అనంతరం మరింతగా పెరుగుతుందని ఈ రేటింగ్ సంస్థ అంచనావేసింది. గడచిన 20ఏళ్లలో లేనివిధంగా వాణిజ్యసంస్థల ఆస్థి అప్పుల పట్టీలు క్లీన్




చేసుకుంటున్నాయని అన్నారు. దీనికితోడు ఆర్బీఐ ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల ప్రకటనపైనా దృష్టిసారించింది. ద్రవ్యపరపతి విధానాల్లో సమీక్షలు, మార్పులు ఉంటాయని అంచనాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలోనే రెండుసార్లు వడ్డీరేట్ల కోతలు ఉండవచ్చని అంచనావేసింది. అంచనాలకంటే తక్కువగా క్షీణించే విధంగా ఉంటే ఆర్బీఐ మరో రేట్‌కట్ ఉంటుందని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా వేసింది.

**ముంబై, ఫిబ్రవరి 16:** భారత దేశానికి ఎంతోకాలంగా ముడి చమురు సరఫరా చేస్తున్న సౌదీ అరామ్‌కో దేశంలో మరింత పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారంలో 20శాతం ఇండియాలో మరింత వ్యాపారానికి ఆస్కా రం ఉన్నట్లు సౌదీ అరామ్‌కోలో స్ట్రాటజీ అండ్ మార్కెట్ అనాలిసిస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫహద్ అల్ ధుబైబ్ తెలిపారు. భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు పారిశ్రామికీకరణ ప్రణాళికలు అధికమవుతున్నాయని ధుబైబ్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలుగా భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. 2050 వరకు దాదాపు 100 కోట్ల మంది ప్రజలు అధికంగా ఇంధనాన్ని వినియోగించనున్నారు.

### చమురు వినియోగంపై ఈవీల ఎఫెక్ట్!

వాటా కోసం 15బిలియన్ డాలర్ల బిట్ వేసి విఫలమైన విషయం విదితమే. తాజాగా చమురుతో పాటు రానున్న రోజుల్లో పెట్రోకెమికల్స్‌లోనూ గణనీయమైన వృద్ధికి అవకాశం ఉంది. భారత్‌లో హైడ్రో కార్బన్లు, అవసరమైన రసాయనాలు, పదార్థాలను శుద్ధి చేయడంలో పెట్టుబడులు పెట్టేందుకు అరామ్‌కో పరిశీలిస్తుంది. భారతదేశానికి అరామ్‌కో ప్రధాన ఎల్‌పిజి సరఫరా దారుగా ఉంది' అని చెప్పారు. 'ఇప్పటికీ చాలా మంది బయోమాస్ లేదా కలపను వినియోగించి వంట చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) డేటా ప్రకారం యేటా ఇంట్లో పొగ వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా దాదాపు




4 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇవి తగ్గాలంటే ప్రతి ఇంట్లో ఎల్‌పిజి వినియోగించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ రెన్యువెబుల్ ఎనర్జీకి అయ్యే ఖర్చులను తగ్గించేందుకు కృషి చేయాలని అరామ్‌కోయోచిస్తోంది' అని ధుబైబ్ తెలిపారు.

పెట్రోకెమికల్స్ బిజినెస్‌లో ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతోంది. విద్యుత్ వాహనాలు పెరుగుతున్నా ప్రపంచంలో చమురు వినియోగం తగ్గదని చెబుతుంది. దాంతో

### నైకీలో 2% ఉద్యోగులు ఇంటికి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** ప్రముఖ స్పోర్ట్స్‌వేర్ తయారీ సంస్థ నైకీ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న వారిలో రెండు శాతం సిబ్బందిని తీసివేయనున్నట్లు ప్రకటించింది. సంస్థలో 83,700 మంది పనిచేస్తున్నట్లు తెలిసింది. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగుల తొలగింపు తప్పట్లేదని నైకీ తెలిపింది. భవిష్యత్ విక్రయాల అంచనాలు నిరాశాజనకంగా ఉన్న నేపథ్యంలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంది. వృద్ధి అవకాశాలను మెరుగుపర్చడానికి కఠిన నిర్ణయాలు తప్పడం లేదని చెప్పింది. దాదాపు రెండు బిలియన్ డాలర్లఖర్చులను ఆదా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డిసెంబర్‌లోనే ప్రకటించడం విశేషం. అప్పటి నుంచి దాని షేర్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఈయేడాది ఇప్పటి వరకు రెండు శాతం నష్టపోయాయి. ఉద్యోగుల తొలగింపులను రెండుదశల్లో చేపట్టనున్నట్లు ఆసంస్థ తెలిపింది. తొలిదశ శుక్రవారం నుంచి ప్రారంభమయింది. రెండో విడత తొలగింపులు నాలుగో త్రైమాసికం చివరినుంచి ఉంటాయని పేర్కొంది.



## గోఫస్ట్ కొనుగోలుకు స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ బిడ్!

## వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 16:** స్పైస్‌జెట్ ఛైర్మన్ అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్‌తో కలిసి గోఫస్ట్ ఎయిర్‌వేస్‌కోసం జాయింట్ బిడ్ దాఖలు చేసారు. స్పైస్‌జెట్ ఈ డీల్‌లో ఆపరేటింగ్ భాగస్వామిగా వ్యవహరిస్తుంది. కొత్త ఎయిర్‌లైన్స్‌కు సిబ్బంది, సేవలు, విమానయానరంగంలో నిపుణులు అవసరం ఉంది. కారుచౌక ధరల క్యారియర్ కొత్తగా సంక్షోభంలోకి కూరుకుని పోవడంతో ఇపుడు స్పైస్‌జెట్ బిజీబీ జాయింట్ బిడ్‌తో కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. షార్జా కేంద్రంగా ఉన్న స్కైవన్ కూడా రెండో బిడ్డర్‌గా గోఫస్ట్ కోసం దాఖలుచేసింది. ప్రస్తుతం బిడ్‌లకు గడువు ముగియడంతో వాటిని వచ్చే వారంలో తెరుస్తారు. బ్యాంకర్లు ఈ బిడ్లను పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హత పొందిన సంస్థలకు కేటాయిసానతరు. గోఫస్ట్ కొనుగోలుచేస్తే విమానయానరంగంలో మంచి మార్కెట్ ఇప్పటికీ ఉందని, స్పైస్‌జెట్, గోఫస్ట్ ఈ రెండు క్యారియర్లకు కూడా ఎంతోమేలుచేస్తుందని సింగ్ అన్నారు. దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో వీటికి ఉన్న స్లాట్స్ ఆధారంగాను, అంతర్జాతీయ ట్రాఫిక్ హక్కులు పరంగాను 100 కొత్త ఎయిర్‌బెస్ నియోప్లేన్ల కోసం బిడ్లు దాఖలుచేసింది. గోఫస్ట్ ఉన్న విమాన సంస్థల్లోకెల్లా మంచి నమ్మకం ఉన్న సంస్థగా కొనసాగిందని అజయ్‌సింగ్ చెప్పారు. గోఫస్ట్ మే 2023సంవత్సరంలో స్వచ్ఛందంగా దివాలాను ప్రకటించింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌ను కాదని అజయ్‌సింగ్ గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌లో పెట్టుబడులుపెట్టడం ఆశ్చర్యంగా ఉంది. మార్చి నెలాఖరు నాటికి స్పైస్‌జెట్ 15శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది.




నిధుల కొరత కారణంగా వ్యయాలు తగ్గించుకునేందుకుగాను లేఆఫ్‌లవైపు వెళుతోంది. కొవిడ్ అనంతరం ఎయిర్‌లైన్స్‌కు అవసరమైన సిబ్బందికంటే ఎక్కువ మంది ఉన్నారు. కంపెనీకి 40 విమానాలున్నాయి. కొవిడ్‌కు ముందున్న 120 విమానాలతో నడిచిన సంస్థ రానురాను విమానాలు తగ్గించేసింది. ఇందుకోసం పూర్తి ప్రక్షాళన చేసేందుకు 900 కోట్ల నిధులను కూడా సిద్ధం చేసుకుంది. జనవరిలోనే కంపెనీకి 744 కోట్లు నిధులు అందాయి. 64 మంది ఇన్వెస్టర్లకు సెక్యూరిటీలు జారీచేయడం ద్వారా 2250 కోట్లు జారీచేసేందుకు నిర్ణయించింది. పునరుద్ధరణ ప్రణాళిక కీలక సమయంలో అమలుకు రావడంతో ఉద్యోగులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఫాస్టాగ్ జారీ నుంచి పేటిఎం తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** పేటిఎంకు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తరఫున టోల్ రుసుము వసూలు చేసే భారతీయ రహదారుల నిర్వహణ కంపెనీ, ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటిఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించడం కోసం తాము పేర్కొన్న బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు కొనుగోలు చేయాలని యూజర్లకు సూచించింది. ఐహెచ్‌ఎంసిఎల్ పేర్కొన్న జాబితాలో ఎయిర్‌టెల్ పేమెంట్స్‌బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐ




సిఐ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్‌బిఐ, ఎస్ బ్యాంక్ సహా మొత్తం 32 బ్యాంకులున్నాయి. దాంట్లో పిపిబిఎల్ మాత్రం లేదు. ఫిబ్రవరి 29 తర్వాత వినియోగదారుల ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు, టాప్-అప్‌లు స్వీకరించొద్దని పిపిబిఎల్‌ను ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. అయితే ఆయా ఖాతాల్లో ఇప్పటి వరకు ఉన్న సొమ్మును మాత్రం అది అయిపోయేంత వరకు ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలోనే ఐహెచ్‌ఎంసిఎల్ తాజా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫాస్టాగ్ యూజర్లంతా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, తమ కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ఐహెచ్‌ఎంసిఎల్ సూచించింది.

**ముంబై, ఫిబ్రవరి 16:** గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను ఇచ్చింది. ఒక్కో షేరుకు టార్గెట్ ధర రూ.2,110గా నిర్ణయించింది. ఇది 50 శాతం పెరుగుదలను సూచిస్తుంది. డిసెంబర్ 31, 2023 వరకు విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంలో సంవత్సరానికి స్థిరమైన ఆరోగ్యకరమైన రెండంకెల వృద్ధిని నమోదు చేసినట్లు బ్యాంకు మేనేజ్‌మెంట్ చెప్పింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించినప్పటి నుంచి హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ 15శాతం క్షీణించింది. ఎందుకంటే పెట్టు బడిదారులు మార్జిన్ స్ట్రెయిన్, డెకాడల్ పర్ షేరు ఆదాయాలు, నిదాన మైన డిపాజిట్లతో

### హెచ్‌డిఎఫ్‌సి టార్గెట్ ప్రైస్ రూ.2,110 : మోర్గాన్ స్టాన్లీ

నిరాశ చెందారు. అయితే ఫిబ్రవరి 15న మేనేజ్‌మెంట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు డిసెంబర్ 2023 నాటికి 3.6శాతం స్వీక్వెన్షియల్ వృద్ధిని నమోదు చేసింది. విలీనంతర్వాత, పొదుపు ఖాతాలు 35శాతం నుంచి 80శాతానికి మారాయని తెలిపింది. 'హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రాథమిక వ్యూహం ఫ్రంట్ ఎండ్‌లో ప్రాసెసింగ్ టర్న్‌రౌండ్ సమయాన్ని మెరుగుపరచడం. విలీనం తర్వాత టర్న్ అరౌండ్ సమయం దాదాపు మూడవ వంతుకు తగ్గించింది' అని మేనేజ్‌మెంట్ తెలిపింది. మోర్గాన్ స్టాన్లీలోని విశ్లేషకులు దాని బుల్లిష్ కాల్‌ను పంచుకున్నారు. వేగవంతమైన మార్కెట్ షేర్ లాభాలు రాబోయే త్రైమాసికాల్లో మెరుగుపరుస్తాయనిచెప్పారు. విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంపై కంపెనీ వివరాలను అందించింది. అధిక మార్కెట్ వాటా లాభాల మధ్య టర్న్‌అరౌండ్ సమయం మెరుగుపడింది' అని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది.

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారంలాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 376.26 పాయింట్లు పెరిగి 72,426.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 129.95 పాయింట్ల లాభంతో 22,040.70 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, టాటా మోటార్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.01గా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.